సంపుటము-I
నెం. 4

17 జనవరి, 1995,
మంగళవారము,
(శక సం. 1916,
పుష్యం - 27)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక

పేజి.నెం.

ప్రకటనలు: .. 83

1. ఉపసభాపతి ఎన్నిక

2. క్యాలెండర్ ఆఫ్ డేట్స్.

3. అధ్యక్షుల పేర్ల పట్టిక.

4. శాసనసభ్యులు శ్రీ సి.కె జయచంద్రా రెడ్డి అరెస్టు, విడుదల.

5. శాసనసభలో మజ్లిస్ బాచావోతెహరీక్ పార్టీ నేతల నియామకము.

ముఖ్యమంత్రిగారి వివరణ: 87

1. 1-1-1995 నుంచి రెండురూపాయల కిలో బియ్యం పథకం ప్రారంభించడం గురించి.

2. ఖైదీల శిక్షా కాలం తగ్గింపును గురించి.

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1995.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉపకార్యదర్శులు | : | శ్రీ ఎన్. స్కైలాస్ |
| | : | శ్రీ టి. సుబ్బారావు |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. శర్మ |
| | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | : | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | : | శ్రీ అహమద్ అతావుల్లా |
| | : | శ్రీమతి టి. అంజనీబాయి |
| | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | : | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | : | శ్రీ ఎస్. సువర్ణరాజు |
| | : | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | : | శ్రీ ఇ. నరసయ్య |
| | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. కాశిరాజు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(మొదటి సమావేశము : నాలుగవ రోజు)

మంగళవారము, 17 జనవరి, 1995.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రకటన

### ఉపసభాపతి ఎన్నిక గురించి

Mr. Speaker:- Under Rule-8 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly I have first to read out to the House the names of the Proposers who have nominated Sri Mohd. Farook, for the office of the Deputy Speaker.

| NAME OF THE CANDIDATE | NAME OF THE PROPOSER |
|---|---|
| Sri Mohd. Farook | 1. Sri N.T. Rama Rao |
| Sri Mohd. Farook | 2. Sri N. Chandrababu Naidu |
| Sri Mohd. Farook | 3. Sri P. Ashok Gajapathi Raju |
| Sri Mohd. Farook | 4. Sri P. Indra Reddy |
| Sri Mohd. Farook | 5. Sri A. Madhava Reddy |
| Sri Mohd. Farook | 6. Sri B.V. Mohan Reddy |
| Sri Mohd. Farook | 7. Smt. K. Prathibha Bharathi |
| Sri Mohd. Farook | 8. Sri K. Yerrannaidu |
| Sri Mohd. Farook | 9. Sri R. Chandrasekhara Reddy |
| Sri Mohd. Farook | 10. Sri Kotha Kota Dayakar Reddy |
| Sri Mohd. Farook | 11. Sri K. Meenakshi Naidu |
| Sri Mohd. Farook | 12. Sri K. Prakash Reddy |
| Sri Mohd. Farook | 13. Sri P. Ramulu |
| Sri Mohd. Farook | 14. Sri N. Venkataiah |
| Sri Mohd. Farook | 15. Sri Ch. Venkata Krishna Reddy |
| Sri Mohd. Farook | 16. Sri Yella Reddy |
| Sri Mohd. Farook | 17. Sri M. Kodanda Reddy |
| Sri Mohd. Farook | 18. Sri D. Nagendar |
| Sri Mohd. Farook | 19. Sri E. Pratap Reddy |
| Sri Mohd. Farook | 20. Sri K.R. Suresh Reddy |
| Sri Mohd. Farook | 21. Sri Ch. Vittal Reddy |
| Sri Mohd. Farook | 22. Sri B. Venkateswara Rao |
| Sri Mohd. Farook | 23. Sri Ch. Vidyasagar Rao |
| Sri Mohd. Farook | 24. Sri Mohd. Amanullah Khan |

*An asterisk before the name indicate confirmation by the Member.

| NAME OF THE CANDIDATE | NAME OF THE PROPOSER |
|---|---|
| Sri Mohd. Farook | 25. Sri Asaduddin Owaisi |
| Sri Mohd. Farook | 26. Sri P. Purushotham Rao |

As Sri Mohd. Farook is the only candidate who has been nominated, I declare Sri Mohd. Farook to have been elected to the office of the Deputy Speaker.

Felicitations will take place after the election. I, therefore, request the Leader of the House to deliver his address.

## ఉపసభాపతి ఎన్నిక గురించి

Sri Ch. Vidyasagara Rao (Metpally):- Sir, I want to know whether he is present in the House or not?

Mr. Speaker:- As per the procedure we will take-up felicitations first, and then go to the other business later.

శ్రీ యన్.టి. రామారావు:- వారు ఎన్నిక కాబడ్డారు. మీరు ఎన్నిక చేసిన తరువాత వారి గూర్చి చెప్పడం మా ధర్మం. ఇదివరలో కూడా సభలోలేని వ్యక్తుల గూర్చి మాట్లాడటం జరిగేది. వారు ఎన్నుకోబడ్డారు. వారిని గూర్చి చెప్పడం నా ధర్మం. తొందర పాటేమీ కాదు. దొంగలు పడ్డ ఆరునెలలకు కుక్కలు మొరిగినట్లుంటే ఎలా?

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాదు):- అధ్యక్షా, వారు సభకు వచ్చిన తరువాత వారిని అభినందించాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, మీ ద్వారా సభానాయకులకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. మనం అందరం కలసి వారిని డెప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నాము. మరి వారిని ఈ హౌస్‌లో ఉన్నప్పుడు ఈ అభినందన చేస్తే అన్ని రకాలుగా బాగుంటుందని మీ ద్వారా సభానాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. క్రొత్త సాంప్రదాయం కాకుండా ఆయన సభలో వున్నప్పుడే మాట్లాడితే బాగుంటుందని నా అభిప్రాయం. I, therefore, request through you the Leader of the House to take-up this subject afterwards.

Sri Ch. Vidyasagar Rao:- Sir, it should not be a mechanical thing. Let the Hon'ble Deputy Speaker come first. Then only we should felicitate him, appreciate him.

శ్రీ పి. నాగేశ్వరరావు:- Sir, it is an unfortunate situation. గతంలో ఎప్పుడూ యిలా జరగలేదు. ఎన్నికైన వ్యక్తి సభలో వున్నప్పుడే మాట్లాడటం జరిగేది. ఎందుకిలా జరిగిందో, వారు బహుశా దారిలో వుండి వుంటారు, కొంచెం సమయం అయిన తరువాత, ఆయన వచ్చిన తరువాత, ఆయన వున్నప్పుడు మేము చెపితే వారు వింటే బాగుంటుందని భావిస్తున్నాము. మీరు సముచితమైన నిర్ణయం తేసుకోండి.

శ్రీ యన్.టి. రామారావు:- ఇది అతి చిన్న విషయం. ఇంత చిన్న విషయానికి వ్యతిరేకించడం, పట్టుదలకు పోవడం చేయము. చేసి వారి గూర్చి చాలా మాట్లాడు తున్నాము. వారు ఎదుమెంచబడ్డారు. గౌరవసభ్యులు సభలోని వారిందరికీ సుపరిచితులు. ఇందులో నేనేమి పట్టుదలకు పోను మీ యిష్టం. Sir, I have o difference of opinion on this. Whatever decision you may take I will follow it.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, డిప్యూటీ స్పీకర్‌గారిని ఏకగ్రీవంగా ఎన్ను కోవాలన్న ప్రభుత్వం కోరిక మేరకు స్వపక్షం, ప్రతిపక్షాలవారిలో మేము కూడా భాగ స్వామ్యం వహించినందువల్ల దయచేసి సాంప్రదాయానికి అనుగుణంగా వారి సమక్షంలోనే వారిని అభినందిస్తే బాగుంటుందని, ఇప్పుడు తొందరేమి లేదు వారు వచ్చిన తరువాతనే కార్యక్రమం కొనసాగిస్తే బాగుంటుందని మీతో చెపుతున్నాను.

Sri P. Ashck Gajapathi Raju:- Sir, the decision left to your discretion. You can proceed as you wish.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- ఇంతవరకూ అసెంబ్లీ సమావేశాలలో డిప్యూటీ స్పీకరుగారిని ఎన్నుకున్నవారు వారు సభలో వున్నప్పుడే, వారి సమక్షంలోనే వారిని అభినందించడం జరిగేది. ఇప్పుడే కొత్త ఒరవడి వద్దు. వారు వచ్చిన తరువాతనే అభినందనలు తెలుపడం చేద్దాం.

Mr. Speaker:- We will take-up felicitations business later. In the meanwhile I have to make few announcements. 9-40 ఉ

## 2 క్యాలెండర్ ఆఫ్ డేట్సు

Mr. Speaker:- I am to announce to the House that the Assembly will transact the following business during this Session:

17-01-1995 ... Discussion on Motion of Thanks on Governor's Address.

| | | |
|---|---|---|
| 18-01-1995 | .. | Discussion on Motion of Thanks on Governor's Address. |
| 19-01-1995 | .. | Discussion on Motion of Thanks on Governnor's Address.<br>&<br>Reply by the Chief Minister. |
| 20-01-1995 | .. | Bills replacing Ordinances. |
| 21-01-1995 | .. | No sitting. |
| 22-01-1995 | .. | Holiday. |
| 23-01-1995 | .. | Short Discussion on Blow-out in the Oil Well near Amalapuram.<br>&<br>Bills replacing Ordinances. |
| 24-01-1995 | .. | Bills replacing Ordinances. |

### (3) అధ్యక్షుల పేర్ల పట్టిక

Mr. Speaker:- I am to announce that I have nominated the following Members to be on the Panel of Chairmen for this Session.

1. Sri B. Gopala Krishna Reddy
2. Sri M. Rajaiah
3. Smt. Y. Sita Devi
4. Sri G. Appalasuryanarayana
5. Sri D.S. Redyanaik
6. Sri D. Raja Gopal

### (4) శ్రీ సి.కె. జయచంద్రారెడ్డి అరెస్టు, విడుదల

Mr. Speaker:- I am to announce to the House that Sri C.K. Jayachandra Reddy, MLA, was arrested under Section 332, IPC, at 6.50 PM, on 24-12-1994, by Yadamari Police of Chittoor Rural West and he was released on bail on the same day.

### (5) మజ్లిస్ బచావో తెహరీక్ పార్టీ నేతల నియామకము

I am to announce to the House that I have received a letter from Sri Mohd. Amanullah Khan, MLA, informing that Sri Mohd. Amanullah Khan and Sri Mumtaz Ahmed Khan were elected respectively as Leader and Deputy Leader of Majlis Bachao Tahreek Legislature Party.

## ముఖ్యమంత్రిగారి వివరణ:

### (1) 1-1-1995 నుంచి రెండు రూపాయల కిలో బియ్యం పథకం ప్రారంభించడం గురించి

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, ప్రజాస్వామ్య విధానంలో ప్రభుత్వం, ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని శీఘ్రంగా తీర్చవలసి వుంది. బాధ్యతాయుతమైన ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పాటుపడటం తన కర్తవ్యంగా భావిస్తుంది. సమాజంలోని నిరుపేదలు అనుభవిస్తున్న ఆకలి మంటలను అరికట్టి, కనీస జీవితావసరాలు ప్రజలందరికీ లభ్యపడేటట్లు, చూడాలని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. ప్రభుత్వం 1.1.1995 తేదీ నుండి రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించింది. పేదరికాన్ని నిర్మూలించి, పేద ప్రజలు, అట్టడుగు వర్గాల వారు రోజు రెండు పూటలా కడుపు నిండా తినేటట్లు చూడాలన్నదే ఈ పథకం ఉద్దేశం అని తెలియచేస్తున్నాను.

ఈ మహత్తర కార్యక్రమం వల్ల ప్రభుత్వ ఖజానాపై అధిక భారం పడుతుంది. ప్రజలకు కనీస సహాయాన్ని అందించడానికి ఉద్దేశించిన ఈ పథకాన్ని అమలుపరచడంలో ఆర్థికపరమైన ఖర్చులకు వెనుకాడరాదని ప్రభుత్వం భావిస్తున్నది. లాభనష్టాలను బేరీజు వేసుకోవడానికి ప్రభుత్వం ఒక వ్యాపార సంస్థ కాదని ప్రజా ప్రతినిధిగా నేను విశ్వసిస్తున్నాను.

### (2) ఖైదీల శిక్షాకాలం తగ్గింపును గురించి

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, కష్టించి పనిచేయడం, సత్ప్రవర్తన కలిగి వుండడం మున్నగునటువంటి సద్గుణాలు కలిగివున్న ఖైదీల శిక్షలను తగ్గించేందుకు జైళ్ల నియమావళి వీలుకల్పిస్తున్నది.

యావజ్జీవ కారాగార శిక్షను అనుభవిస్తున్న నేరస్తులను ముందుగా విడుదలచేసే అంశాన్ని పరిశీలించడం కోసం వారు వాస్తవంగా పది సంవత్సరాల జైలు శిక్షను అనుభవించి ఉంటే సరిపోతుందని ప్రముఖ సామ్యవాదులు, నేరశాస్త్ర కోవిదులు, సమాజోద్ధారకులు అభిప్రాయపడ్డారు. అఖిల భారత జైళ్ల సంస్కరణల సంఘం కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తపరచింది.

సత్ప్రవర్తన కలిగివుండడమే కాకుండా కనీస కాలపరిమితి పాటు జైలు శిక్షను కూడా అనుభవించి ఉన్నట్టి ఖైదీల విషయంలో శిక్షలను తగ్గించ వలసిందిగా హైదరాబాదు లోని ఆంధ్రప్రదేశ్ జైళ్ల ఇన్స్పెక్టరు జనరల్, నేర సంస్కరణల శాఖ డైరెక్టరు ప్రభుత్వానికి సిఫారసు చేశారు. ప్రభుత్వం ఈ సిఫారుసును ఆమోదించి శిక్షను అనుభవిస్తున్న కొంతమంది ఖైదీలకు ప్రత్యేక తగ్గింపును మంజూరు చేయాలని నిశ్చయించింది.

సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ మాఫీని మంజూరు చేయడమైందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- There will not be any discussion on the Statements made by the Chief Minister.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీ ద్వారా ఈ ప్రభుత్వం ఈ నిర్ణయం చేసినందుకు అభినందనలు తెలుపుతూ రెండు మాటలు చెప్పాలి. ఎందుకంటే గత ప్రభుత్వ హయాంలో కూడా ఈ విషయం పైన చర్చించాము. క్రొత్త ప్రభుత్వం వచ్చిన సందర్భం లోను, గాంధీమహాత్ముని శతజయంతి సందర్భంగా కొంతమందిని విడుదల చేయడం జరిగింది. అట్లాగే శతజయంతి సందర్భంగా విడుదల చేయడం జరిగింది. అట్లాగే అంబేద్కర్ శతజయంతి సందర్భంగా విడుదల చేయమని అడిగాము. అదృష్టవశాత్తు 1995 సంవత్సరంలో శ్రీ రామారావుగారి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత ఈ విషయాన్ని వారికి రిప్రజెంటు కూడా చేశాను స్పందన ద్వారా ఒక మంచి చర్య ....

Sri P. Ashok Gajapathi Raju:- Sir, according to our Rules, after a statement is made, no comments are allowed, Sir, it is going to be a bad precedent ....

Mr. Speaker:- He wants to congratulate the Government for having taken that decision.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, if that is the case, let him congratulate. My request to him is to finish it early, so that we will go on to the next business.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మానవతా దృక్పథంతోను సమాజంలో ఒక మంచిని కోరుతూ దీర్ఘకాలికంగా జైలు శిక్షలు అనుభవిస్తున్నటువంటి వాళ్ళను గతంలో విడుదల చేయమని మీరు కూడా ఇక్కడ ఉన్నప్పుడు, మనమందరము కలిసి గత ప్రభుత్వాన్ని కూడా అడిగాము. శ్రీ రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత ఈ విషయాన్ని పరిశీలనచేసి యావజ్జీవ శిక్ష అనుభవించే వాళ్ళకందరికి కూడా రెమిషన్ వర్తించే విధంగా, వాళ్ళలో మార్పు వచ్చే విధంగా చేసేటటువంటి చర్య హర్షించతగినది. మా పార్టీ తరుఫున ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. దయచేసి దీనిని యాక్సెప్టు చేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం 4,208 ఖైదీలను విడుదల చేయడం కోసం తీసుకొన్న నిర్ణయానికి నా హృదయపూర్వక అభినందనలు ముఖ్యమంత్రిగారికి తెలియచేస్తున్నాను. ఇందులో లైక్లీ టు బి రిలీజ్డు అన్నారు. రిలాగ్జేషన్ ఇచ్చినారు.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I request you to ....

Mr. Speaker:- Vidyasagar Rao Garu, you have to express your congratulations on the statements made by the Chief Minister. That is more than enough. Let us not go into detail...

Sri P. Ashok Gajapathi Raju:- Sir, my humble submission to you is that it should not become a precedent.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారు పదే పదే స్పీకరుగారిని డైరక్టు చేయడం మంచి పద్ధతి కాదు.

Mr. Speaker:- He has expressed his opinion as the Legislative Affairs Minister. He has got every right to express his opinion.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేను ఎంతవరకు మాట్లాడాలి. మీరు ఎంతవరకు ఆపాలో మీరు నిర్ణయం తీసుకోవాలి. మీ నిర్ణయానికి కట్టుబడి కూర్చుంటాము. మంత్రిగారు అభ్యంతరం చెప్పడం మంచిది కాదు. అధ్యక్షా, ఇంత గొప్ప నిర్ణయం తీసుకొన్నప్పుడు నేను మీ ద్వారా ఒకటి మనవిచేస్తున్నాను. సిఆర్‌పిసిలో ఎమెండుమెంటు ఉంది రెస్ట్ అంటే లైఫ్ అనేటటువంటి ఆలోచన ఎమెండుమెంటు ద్వారా వస్తున్నది. లైఫ్ అంటే 10 సంవత్సరాలు అనే విషయాన్ని ఎమెండుమెంటు వస్తున్న ఈ సమయంలో ఎంతవరకు ఆలోచిస్తారు. దానిని ఒకసారి మళ్లీ ముఖ్యమంత్రిగారు ఆలోచించి ఎన్నివేల మందిని విడుదల చేయడానికి నిర్ణయించినారు. They are likely to be released in course of time. ఏది ఏమైనా సిఆర్‌పిసిలో ఉన్నటువంటి ఎమెండుమెంటును కూడా తీసివేసి లైఫ్ అంటే స్లైఫ్ అని 10 సంవత్సరాలు అంత లోపు ఉన్నా కూడా ఖైదీలకు మీరు సహాయం చేయడం కోసం ప్రయత్నం చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. వారు తీసుకొన్న నిర్ణయానికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ లైఫ్‌ని తీసివేసి వెంటనే విడుదల చేయడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I want to make one humble submission. If we do not abide by our own rules, it will become increasingly difficult to run the House. Sir, my submission through you to the Hon'ble Members and Floor Leaders is that we do not want to dictate anything to the Hon'ble Speaker. We have utmost respect to the Institution of Speaker, and it is not our job to go against the respect and the honour that the Chair needs and is entitled Sir. Our Government will not interfere with the Speaker's functions.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో గాని లేకపోతే రామారావుగారు గతంలో ప్రభుత్వ పరిపాలన చేసిన సందర్భంలో గాని స్టేటుమెంట్సు ఇచ్చిన సందర్భంగా తరువాత అభినందించినటువంటి ఘట్టాలు ఈ సభాసాంప్రదాయాల్లో ఉన్నాయి. అన్ని పక్షాల వాళ్ళము ఒక అంగీకారమైనటువంటి అంశం మీద అభినందన చెప్పడం తప్పు
3·50 కాదు. Sir, I want to straighten the records. We are not discussing the points raised by the Hon'ble Leader of the House. We are only congratulating him for the decision he has taken. Sir, there are precedents. ప్రిసిడెంట్స్ ప్రకారం పొమ్మని కోరుతున్నాను. మంచివి చెబుతున్నాను. అభినందనలు చెప్పినా తీసుకోమని అంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- అభినందనలవరకే రికార్డులోకి వెళతాయి. మిగతావి వెళ్ళవు.

(ఇంటరప్షన్స్)

I have already expressed my opinion. Only congratulations will go on record. The rest will not go on record.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మీ ద్వారా ప్రభుత్వము తీసుకొన్న నిర్ణయానికి మా పార్టీ తరఫున అభినందిస్తూ, ఒక మాట మనవిచేస్తున్నాను. ఇక్కడ చివరిలో ...

మిస్టర్ స్పీకర్:- కోదండరెడ్డిగారు, You are not allowed to go into the details.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నా రిక్వెస్టు. ఇక్కడ "కారాగారాలలో ఖైదీల రద్దీని తగ్గించడానికి" అనే మాటను గమనిస్తే, రద్దీని తగ్గించడానికి మాత్రమే మీరు తీసుకున్న

నిర్ణయం దోహదపడినట్లు కనిపిస్తున్నది· అది మంచి పదం కాదు· మీరు తీసుకున్న నిర్ణయానికి నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను· ఆ పదాన్ని ···

Mr. Speaker:- If at all you want to discuss any thing, give another notice in any other form.

శ్రీ జక్కా వెంకయ్య (ఆలూరు):- అధ్యక్షా, ఖైదీలను వదలిపెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను· ఒక చిన్న విషయం· 'యావజ్జీవ శిక్ష' అంటే మొత్తం లైఫ్ అంతా అని అర్థము· అందువల్ల 16 సంవత్సరాలు నిండిన వారిని వదలి పెట్టడం అనేది మంచి సూచన అని తెలియజేస్తున్నాను· కేవలం జైళ్ళ నుండి వదలిపెట్టినందువల్ల నేరాలను ఆపలేము· వాటికి వేరే మార్గముంది· వదలిపెట్టి, వాళ్ళను సత్ప్రవర్తనకు ప్రోత్సహించవలసిందిగా కోరుతున్నాను· ఈ సలహాను మీ ద్వారా ప్రభుత్వము స్వీకరించి, విశాల హృదయముతో వదలిపెట్టమని కోరుతున్నాను···

(ఇంటరప్షన్స్)

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):- అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్, పాయింటాఫ్ ఆర్డర్·

Mr. Speaker:- No question of Point of Order. There is no provision at all. First you quote the rule.

శ్రీ పి· పురుషోత్తమరావు (సిర్పూర్):- అధ్యక్షా, ఈ నిర్ణయం మంచి సంప్రదాయము· ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మాట్లాడటానికి అవకాశమిస్తే, రేపు కాంట్రవర్సీ స్టేట్‌మెంట్ మీద రివర్స్ మీద మాట్లాడటానికి అవకాశమివ్వండని అడుగుతారు· కాబట్టి, ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని కోరుతున్నాను·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- వెంకటరెడ్డిగారూ ఈ స్టేజిలో పాయింటాఫ్ ఆర్డర్ వుండదు· No question of submission or no question of Point of Order. Please take your seat.

(ఇంటరప్షన్స్)

At this stage, there is no question of Point of Order. I am not allowing.

(Interruptions)

There are issues where the Members have to congratulate the Government. There is no question of debate.

(Interruptions)

There is no question of debate on the Statement made by the Hon'ble Chief Minister. Members are allowed only to congratulate the Government. I know that there are precedents of congratulating the Government for having taken decision. So I am giving ruling that there is no question of going into the discussion. Now, the Deputy Speaker is present here and we wi.l take up the felicitation. I welcome the Deputy Speaker to come and occupy the Chair.

**ఉపసభాపతి ఎన్నిక**

(The Hon'ble Deputy Speaker occupied the Chair)

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, మనము మెలుగుతున్నాము. ఒకరిని చూస్తే ఫలానా వారని, మరొకరిని చూస్తే ఫలానా వారని మనము చెప్పగలుగుతాము. ఫలానా వర్గానికి చెందిన వారని ఈ విధంగా వారి భాష వుంది. ఈ విధంగా వారి భావన వుంది. ఈ విధంగా వారి దుస్తులున్నాయి. కాబట్టి వీరు ఫలానా వర్గానికి చెందిన వారని మనము తెలుసుకోగలుగుతాము. కానీ మిమ్మల్ని చూస్తూ వుంటే మీరు ఎవరో మాకే తెలియడం లేదు. మీతో 1982వ సంవత్సరం నుండి నాకు పరిచయం వుంది. అప్పటి నుండి చూస్తున్నారు మీరు. ఏ వర్గానికి చెందిన వారని. మీ నడవడికవల్ల గాని, మీ ఆచరణవల్ల గానీ, రాజకీయవిధానంవల్ల గానీ, మీరు సమాజానికి చెందిన వారిగానే కనబడుతున్నారు గానీ ఫలానా వర్గానికి చెందిన వారని నేను ఎప్పుడూ అనుకోలేదు మిమ్మల్ని చూస్తే. ఆ ఉద్దేశముతోనే మీరు ఈ రోజు నిర్వహించబోయే పాత్రకు తగిన వారని, ఈ అసెంబ్లీకి గౌరవము తెచ్చిపెట్టగలరనే ఉద్దేశముతో మిమ్మల్ని ప్రత్యేకంగా సరియైన వ్యక్తిగా నిర్ణయించబడ్డారని నేను అభినందిస్తున్నాను. పైగా ఈనాడు మైనారిటీ వర్గానికి డిప్యూటీ స్పీకర్ పదవిని కల్పించడం ఇంతవరకు ఎప్పుడూ లేదని నేను అనుకొంటున్నాను. ఆ గౌరవము ఈనాడు తెలుగుదేశానికి దక్కిందని ఈ యొక్క అభినందనలు తెలియజేస్తున్నాను.

(సభ్యులందరూ సంతోషముతో బల్లలు చరిచిరి)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఇదివరకుంది. రహమత్ అలీగారు వున్నారు.

శ్రీ ఎన్.టి. రామారావు:- వీటన్నిటి దృష్ట్యా మీరు ఈ పదవికి అర్హులని తెలుగు దేశం నిర్ణయించడానికి కారణభూతాలని అందరికి సవినయంగా మనవిచేస్తున్నాను.

అందరికి సంబంధించిన వ్యక్తిగా వర్గభేదం లేకుండా పార్టీ విధానము లేకుండా, న్యాయమని ఎంచి, ఈ అసెంబ్లీకి సరియైన వ్యక్తిగా ఈ వ్యవస్థకు వచ్చారని నా యొక్క ఆహ్లాదాన్ని వ్యక్తము చేస్తున్నాను. ఈనాడు మీ యొక్క వునికివల్ల ఈ అధికారాన్ని స్వీకరించడంవల్ల ఈ హౌస్‌కు, ఈ సంస్థకు గౌరవము కలుగుతుందని సరియైన న్యాయము కలుగుతుందని న్యాయ విధానము వర్తించడం జరుగుతుందని నేను అనుకొంటూ అభిలషిస్తూ మీకు అభినందనలు తెలియజేస్తున్నాను.

9.00 శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి (సనత్‌నగర్):– మీరు ఏకగ్రీవంగా డెప్యూటీ స్పీకర్‌గా ఎన్నిక కావడం వల్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన, మా అందరి పక్షాన మీకు హృదయపూర్వకంగా ఉ అభినందనలు తెలుపుతున్నాను. మీ ఎన్నిక వలన సభలో మంచి సాంప్రదాయాలు కొన సాగిస్తారని మేము ఆశిస్తున్నాము. మీకు అన్ని విధాల సహకారాన్ని అందించడానికి కూడా మేము తయారుగా ఉన్నామని చెప్పి మీకు మనవిచేసుకుంటున్నాను. మీకు అభినందనలు తెలిపే సమయములో ప్రస్తావన చేయడం సమంజసమా, కాదా అనే మాట – ఇప్పుడే ముఖ్య మంత్రిగారు చేసినటువంటి స్టేట్‌మెంట్‌కు ఛెయిర్ నుంచి వచ్చినటువంటి రూలింగ్ ఏదయితే ఉందో అది కేవలం అభినందనలు, వాటినే రికార్డులోకి పోతాయనే మాట చెప్పడం జరిగింది. ఈ విధంగా కాకుండా ఒకవేళ స్టేట్‌మెంట్ ఇవ్వడానికి అవకాశం ఇచ్చినప్పుడు అన్ని విషయాలు కూడా రికార్డులోకి పోవలసిన అవసరం ఉంటుందనే మాట మీకు మనవి చేసుకుంటూ, మీకు మరొకసారి మా హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్ష మహాశయా, మీరు డెప్యూటీ స్పీకర్‌గా ఏక గ్రీవంగా ఎన్నికైనందుకు సి.పి.ఐ. తరఫున మిమ్మల్ని అభినందిస్తున్నాను. అలాగే మీ పేరును డెప్యూటీ స్పీకర్‌గా ప్రతిపాదించినటువంటి సభా నాయకుడిని కూడా ఈ సందర్భములో అభినందిస్తున్నాను. ముఖ్యంగా మీరు మైనారిటీస్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ సందర్భములో తమకు గతములో మంత్రిగా లెజిస్లేటివ్ ఏక్టివిటీస్‌లో చాలా అనుభవం ఉంది. ఆ అనుభవందృష్ట్యా తమరు మన హౌస్‌ను కండక్ట్ చేసేటప్పుడు, ముఖ్యంగా ఈనాడు అధికారపక్షానికి అత్యధిక మెజారిటీ ఉన్న సందర్భములో డెప్యూటీ స్పీకర్‌గా మీ కర్తవ్యం మీకు బాగా తెలుసు. అది ఏమిటంటే ముఖ్యంగా ప్రతిపక్షములో ఉన్నటువంటి కాంగ్రెస్ కాని, లేకపోతే నిర్మాణాత్మకమైన ప్రతిపక్షాలయిన సి.పి.ఐ., సి.పి.ఎమ్.లకు కాని మీరు ఎక్కువ టైమ్ కేటాయించడం ద్వారా సభకు, అలాగే ప్రభుత్వానికి కూడా చాలా న్యాయం జరుగుతుందనే మాట మనవిచేస్తున్నాను. విమర్శలు సక్రమంగా మీ ద్వారా ప్రభుత్వం తీసుకోవడం వల్ల ప్రజాస్వామ్యానికి మేలు జరుగుతుంది. అలాగే ప్రజాస్వామిక వ్యవహారాలలో మన ఆంధ్రప్రజలు మీకు ఇచ్చినటువంటి మేండెట్‌కు అనుగుణంగా మన అసెంబ్లీ కార్యక్రమాలను నిర్వహించడములో మీరు కృతకృత్యులవుతారని సంపూర్ణముగా బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- అధ్యక్షా, తమరు ఈ ఉన్నతమైన పదవికి, డెప్యూటీ స్పీకర్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు సి.పి.ఎమ్. ఎంతో సంతోషిస్తూ ఉంది. ఇక్కడ తమరు 1985 నుంచి 1989 వరకు ఉన్నారు. మీతోపాటు నేను కూడా ఉన్నాను. ఆనాడు మీరు చెక్కర పరిశ్రమ మంత్రిగా ఉన్నారు. నా నియోజకవర్గంలోని పల్లపల్లి ఫ్యాక్టరీ మూతపడి ఉన్న సందర్భములో తమకు నివేదించాము. అంతేకాదు. ముఖ్యమంత్రిగా ఉన్న డాక్టర్ ఎన్.టి. రామారావుగారి దృష్టికి తీసుకువెళ్లినప్పుడు వారు మిమ్మల్ని ఆదేశించారు, మీకు కూడా చెప్పారు. దాని గురించి లోతుగా అధ్యయనం చేయమని మిమ్మల్ని ఆదేశించిన తరువాత మీరు ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. నాకు తెలుసు మీరు ఎంత ఉదారులో. అటువంటి పరిశ్రమను తెరిపించే విషయములో మీరు చాలా శ్రద్ధ తీసుకున్నారు. దానికి సంబంధించినటువంటి విషయాలు అన్నీ కూడా చాలా జరిగాయి. ఆ సందర్భములో మిమ్మల్ని గురించి, మీతో ఉండడం అనేది చాలా సంతోషకరమైన విషయం. మిమ్మల్ని గురించి నేను బాగా అర్థం చేసుకున్నాను. అదే పరిస్థితిలో, అదే పద్ధతిలో మీరు ఆ స్థానాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నాను అయితే ఒక సూచన. 1989 నుంచి మొన్నటివరకు మన శాసనసభ అనుభవాలను తమరు బయట నుంచి తెలుసుకొని ఉంటారు. అటువంటివి పునరావృతం కాకుండా ఉండేటట్లు మనము చూసు కోవలసిన అవసరం ఉంది. మన సభ యొక్క ఉదాత్తత, మంచి ఉత్కృష్టత పాటించవలసిన అవసరం ఉంది. ప్రతిపక్షాలకు - నిర్మాణాత్మక ప్రతిపక్షాలు కానివ్వండి, ప్రతిపక్షాలు కానివ్వండి - ట్రెజరీ బెంచెస్‌కు సమాచారం అందుకొనే దానికి బోలెడన్ని అవకాశాలు ఉన్నాయి. వారికి ఉండెటప్పుడు మీరు శ్రద్ధ తీసుకొని మాకు అవకాశాలు కల్పించవలసిన అవసరం ఉందని తమకు మనవిచేస్తున్నాను. ముఖ్యమైన విషయం ఏమిటంటే డాక్టర్ ఎన్.టి. రామారావుగారు చెపుతున్నట్లు అబ్బడుగు ప్రజల సమస్యలు ఇక్కడ చర్చకు వచ్చినప్పుడు కాస్త ఉదాత్తత ప్రదర్శించి మీరు ఎక్కువ సమయం కేటాయించ వలసిన అవసరం ఉంది. అదే విధంగా బేక్ బెంచెస్ ఉన్నాయి. ఎప్పుడూ మేము స్పీకర్‌గారి దృష్టిలో ఉండమనే బాధ బేక్ బెంచెస్ వారికి లేకుండా మీ చూపు అటువైపు కూడా ప్రసరించేటట్లు చూసుకోవలసిన అవసరం ఉందని తమకు మనవిచేస్తున్నాను. మీ కర్తవ్యాన్ని మీరు విజయవంతముగా నిర్వహించగలరని ఆశిస్తూ, మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, we are delighted that you have been declared elected unanimously as our Deputy Speaker. You being a senior Member of this House, we are sure that you will assist our Hon'ble Speaker in the discharge of his duties and both of you will together elevate the Andhra Pradesh Legislature to greater heights in democratic practices. We wish you the best and we take pride in your election. We wish you good tenure in your office. Thank you.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఉదయమే స్పీకర్‌గారు మీ ఎన్నికకు సంబంధించిన ప్రకటన చేసినప్పుడే మేమందరం చాలా ఉత్సాహముగా మీకు ధన్యవాదాలు చెప్పడం కోసం సిద్ధముగా ఉన్నాము. దురదృష్టవశాత్తు కొంచెం ఆలస్యమయింది. అయినా అధ్యక్షా, మీరు సమర్థులు. మీరు శాసనసభ్యులుగా ఉన్నప్పుడు మీతోపాటుగా నేను కూడా శాసనసభ్యునిగా ఉన్నాను. తమరు విధినిర్వహణలో రాష్ట్ర శాసనసభ సాంప్రదాయాలను, విలువలను పరిరక్షించడములో మీరు సమర్థులనేటటువంటి అభిప్రాయం మాకు ఉంది. మీరు ఎన్నికైనందుకు నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు మీకు తెలియజేసుకుంటున్నాను. అయితే ఎర్రంనాయుడుగారు మా దగ్గరకు వచ్చారు మీ పేరు ప్రతిపాదించమని. అంతవరకు మీ పేరు ఈ విధంగా వస్తుందని నేను ఊహించలేదు. ఎందుకంటే పార్లమెంటులో కానీ, సంబంధిత రాష్ట్ర శాసనసభలలో కాని డెప్యూటీ స్పీకర్‌గారి ఎన్నిక ప్రాధాన్యతను ఈ దేశములో సంతరించుకున్న సంగతి మీకు తెలుసు. డెప్యూటీ స్పీకర్ పదవిని ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షాలకు వదలిపెడతారని మొదలు అనుకున్నాము. ప్రతిపక్షాలు అంటే మాకు వదలిపెట్టకున్నా మిత్రపక్షాలకు ఎవరికయినా వదలుతారనే అభిప్రాయం ఉంది. ఏది ఏమైన, ఈ సందర్భములో ఒకటి మీకు మనవిచేసు కుంటున్నాను ప్రస్తుతం నెలకొన్నటువంటి సామాజిక, సాంఘిక పరిస్థితులలో ఏ రాజకీయ పార్టీ కాని అట్టడుగున ఉన్నటువంటి ప్రజల యొక్క ప్రాతినిధ్యాన్ని కాపాడడం కోసం ప్రభుత్వం మీద కాని, శాసనసభ మీద కాని నిర్ణయాలు తీసుకొనేటటువంటి సందర్భాలు ఉన్నాయి. గత శాసనసభలో చాలా మార్లు ఈ చర్చ వచ్చింది. డెప్యూటీ స్పీకర్ పదవికి దళిత సోదరుని ఎంపిక కాలేదు. అయినప్పటికి ఫరవాలేదు. మీరు ఉన్నారు కాబట్టి ఈ సందర్భముగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఉన్నారు, స్పీకర్‌గారు ఉన్నారు, డెప్యూటీ స్పీకర్‌గారు ఉన్నారు, ఛీఫ్ విప్, వారందరూ ఉన్నారు. ఎందులోను దళిత సోదరులు ఇంకా రాలేదు. కేవలం డెప్యూటీ చీఫ్ మినిష్టర్ పదవి మాత్రం ఉందనే ఆలోచన ఉంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రిగారు ఆలోచించి రాష్ట్రములో ఉన్నటువంటి అట్టడుగు ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తారనేటటువంటి అంశాన్ని మీ ద్వారా మనవిచేస్తూ మీరు ఎన్నికైనందుకు నా హృదయపూర్వకమైన అభినందనలు మరొకసారి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, నన్ను ముఖ్యమంత్రి అంటూ వారేదో చెప్పారు 9.10
ప్రజలు మా మీద ఎక్కువగా విశ్వాసం ఉంచారు. ఆ భారం వహించడానికి బాధ్యత కలిగిన ఉ.
వ్యక్తి మాలో ఉంటే ప్రజలకు సరిగా ఉంటుందన్న ఉద్దేశంతో ఏర్పాటుచేయడం జరిగింది కాని ప్రతిపక్షాల మీదగానీ, మిత్రపక్షాల మీద గానీ మాకు మరో అభిప్రాయం లేదని వారికి సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ రోజు మీరు డెప్యూటీ స్పీకర్ అయ్యారు, చాలా సంతోషం. మీతో నాకు సుమారు 12 సంవత్సరాల నుంచి పరిచయం ఉంది. మీరు శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు గానీ, మంత్రిగా ఉన్నప్పుడుగానీ చాలా బాగా పని

చేశారు· ఈనాడు డెప్యూటీ స్పీకర్ పదవిని మైనారిటీస్‌కు చెందిన వ్యక్తికి ఇవ్వడమంటే ఇది రాష్ట్రంలోని మైనారిటీస్ అందరికీ కూడా గౌరవకరమని మనవిచేస్తున్నాను·

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

ఆ విధంగా మీకు ఇచ్చిన పదవి మైనారిటీలకందరికీ ఇచ్చినట్లు అవుతుందని మీకు తెలియజేస్తున్నాను· ఇందాక ప్రతిపక్షాల వారు చెప్పినట్లుగా మీరు మీ బాధ్యతల్ని నిర్వహించడానికి మేమందరం పూర్తిగా సహకరిస్తాం· మీరు మీ విధినిర్వహణలో కృతకృత్యులవుతారని నేను, ఆశిస్తున్నాను· మీకు ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉంది· మీరు ఇంకా పైకి ఎదగడానికి అల్లా మిమ్మల్ని ఆశీర్వదించవలసిందిగా ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మహమ్మద్ అమానుల్లా ఖాన్:- సర్, మైకు రావడం లేదు ·····

(ఈ సందర్భంలో మహమ్మద్ అమానుల్లా ఖాన్ తమ స్థానం నుంచి ముందు స్థానానికి వచ్చి వేరే మైక్‌లో మాట్లాడసాగారు)

شری محمد امان اللہ خان (چندرائن گٹہ) :- جناب ڈپٹی اسپیکر صاحب آج ایک مسلمان کو ڈپٹی اسپیکر کی حیثیت سے انتخاب کیا گیا۔ بڑی خوشی کی بات ہے۔ ہمارے چیف منسٹر صاحب کی جانب سے تمام پارٹی لیڈروں کے سامنے آپکے نام کی تجویز رکھی۔ سب ہی نے خوشی کا اظہار کیا۔ میں اور ہماری پارٹی کی جانب سے آپکو دلی مبارکباد دیتا ہوں۔ چیف منسٹر این ٹی راما راؤ صاحب کو بھی مبارکباد دیتا ہوں انھوں نے ایک مسلمان کو ڈپٹی اسپیکر کا عہدہ دیا۔ یہ بڑی خوشی کی بات ہے۔ اس الیکشن کے اندر سب ہی کو معلوم ہے کہ مائنارٹیز بالخصوص مسلمانوں نے تلگودیشم کو ووٹ دیئے۔ ہم سمجھ رہے تھے کہ چیف منسٹر این ٹی راما راؤ ایک مسلمان کو کم سے کم ڈپٹی اسپیکر کا عہدہ دیا۔ یہ بڑی خوشی کی بات ہے۔ اس الیکشن کے اندر سب ہی کو معلوم ہے کہ مائنارٹیز بالخصوص مسلمانوں نے تلگودیشم کو ووٹ دیئے۔ ہم سمجھ رہے تھے کہ چیف منسٹر این ٹی راما راؤ ایک مسلمان کو کم سے کم ڈپٹی اسپیکر بنائیں گے۔ آپکو بنانے سے ہماری توقع پوری ہوئی۔ ہم توقع رکھتے ہیں کہ کم سے کم ایک مسلمان کو منسٹر بنایا جائے۔ جیسا کہ کرناٹک اسٹیٹ میں تین مسلمانوں کو وزارت میں شامل کیا گیا۔ یہاں پر بھی کم سے کم ایک مسلمان کو منسٹر بنایا چاہئے۔ ڈپٹی اسپیکر صاحب ہم آپ سے توقع رکھتے ہیں کہ آپ ہمیں اپوزیشن کو زیادہ سے زیادہ وقت دینگے۔ بالخصوص جب کبھی بھی مسلمانوں کے مسائل آئینگے آپ ہمیں زیادہ سے زیادہ وقت دینگے۔ یہ ایک روایت رہی ہے اسکو ہمیشہ برقرار رکھیں۔ مائنارٹیز، دیگر پسماندہ طبقات ہریجن گریجن کے جتنے بھی مسائل آئینگے آپ وقت دینگے۔ میں آپ کو دلی مبارکباد دیتا ہوں۔ آپ اس جلیل عہدہ پر فائز ہوئے ہیں۔

శ్రీ ఎన్·టి· రామారావు:- అధ్యక్షా, అమానుల్లాఖాన్‌గారు కేవలం మైక్ కోసం ఇంతదూరం వచ్చారంటే బాధగా ఉంది· బాధ్యత కలిగిన ఈ సభలో ఈ విధంగా జరిగినందుకు నా విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను· బాధ్యత కలిగిన వారు మైకుల విషయంలో పూర్తిగా

శ్రద్ధ తీసుకోవాలి. ఇదివరకు నేను గమనించాను, నేను లేచిన తరువాత రెండుసార్లు బటన్ నొక్కితేగాని మైక్ రావడంలేదు· ఇది పూర్తిగా మన గౌరవానికి సంబంధించిన విషయం కాబట్టి ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవలసిందిగా బాధ్యత కలిగిన వారికి నేను సవినయంగా మనవిచేస్తున్నాను. It is a very great responsiblity.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- వారు డెప్యూటీ సి.ఎం· గురించి కూడా చెప్పారు····.

శ్రీ బి·వి·. మోహన్‌రెడ్డి:- ఇప్పుడు దానిగురించి తొందరలేదు···. అధ్యక్షా, ఈ రోజు నా సహచర మిత్రుడు మహమ్మద్ ఫరూఖ్‌గారు డెప్యూటీ స్పీకర్‌గా ఎన్నిక కావడం ఎంతో సంతోషదాయకం· మిమ్మల్ని డెప్యూటీ స్పీకర్ పదవికి ఎంపిక చేసినందుకు ముఖ్యంగా సభానాయకుడు, ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ ఎన్·టి·. రామారావుగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను· అదేవిధంగా మీరు ఏకగ్రీవంగా ఎంపిక కావడానికి తోడ్పడి నందుకు అన్ని పక్షాల నాయకులకు కూడా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను· అదేవిధంగా కర్నూలు జిల్లా ప్రజల తరఫున కూడా ప్రియతమ ముఖ్యమంత్రిగారికి ధన్య వాదాలు తెలియజేస్తున్నాను· ఫరూఖ్‌గారు మొట్టమొదట మునిసిపాలిటీ వైస్-ఛైర్మన్‌గా రాజకీయ జీవితంలో ప్రవేశించడం జరిగింది· వైస్-చైర్మన్‌గా ఆయన చక్కగా పరిపాలన చేశారు· అదే విధంగా వారికి ఎం·ఎల్·ఏ·గా, మంత్రిగా చక్కటి అనుభవం ఉంది· వారు విధినిర్వహణను చక్కగా నెరవేరుస్తారన్న నమ్మకం నాకు ఉంది· వారు భగవంతుడి కృపతో శాసనసభ సాంప్రదాయాలను పాటిస్తూ సభను సమర్ధవంతంగా నిర్వహిస్తారని ఆశిస్తూ వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker Sir, on behalf of the AIMIM, I congratulate you on the unanimous election to the hon'ble post of Deputy Speaker and I also congratulate the Hon'ble Chief Minister for nominating a person belonging to Minorities to the post of Deputy Speaker. I hope, as my party represents the minorities, you will give us ample time, so that I can represent the minorities' problems in this Hon'ble August House.

I would like to say that I would not like to indulge in the politics of your party, as that is your prerogative. We very well know that you represent the minorities' problems. I thank you for giving me this opportunity.

శ్రీ పి· ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, మీరు గతంలో అన్నగారి మంత్రివర్గంలో నా సహచర మంత్రిగా పనిచేయడం జరిగింది·. ఈ రోజు మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తిని

పెద్దలు, అన్నగారు ఈ పదవిలో నియమించడం అంటే రాజ్యాంగబద్ధంగా. వున్నటువంటి సామ్యవాద ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాలవారి విశ్వాసాన్ని చూరగొనే ఒక వినూత్న పద్ధతిని ప్రవేశపెట్టడంగా నేను భావిస్తున్నాను· రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంగా మైనారిటీ వర్గాలవారు సంపూర్ణంగా తెలుగుదేశం పార్టీ అధినేత రామారావుగారి పట్ల విశ్వాసాన్ని ప్రకటించడం జరిగింది· మీరు డెప్యూటీ స్పీకర్‌గా వుండి, ఇక్కడ సామ్యవాద సిద్ధాంతాలకు అనుగుణంగా, మత సామరస్యాన్ని సాధించే పంథాలో వర్గాలకు అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నాను· గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం మత సామరస్యానికీ, సంఘీభావానికీ ప్రతీకగా నిలిచింది· ఆ ఘనత ప్రభుత్వ అధినేత అన్న రామారావుగారికే దక్కుతుందని ఈ సందర్భంగా చెప్పవలసివుంటుంది· అన్ని వర్గాల, మైనారిటీల ప్రయోజనాలను కాపాడి, భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించె తెలుగుదేశం పార్టీ ఈనాడు రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన తరుణంలో మీరు డెప్యూటీ స్పీకర్ పదవిని అలంకరించడం ఎంతో ఆనందదాయకమైన విషయం· గతంలో మాదిరిగానె భవిష్యత్తులో కూడా మత సామరస్యాన్ని కాపాడే విషయంలోగాని, అన్ని వర్గాలవారి విశ్వాసాన్ని చూరగొనే విషయంలోగాని, హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన కులాలవారు, మహిళలు, ముస్లింలు, తదితర మైనారిటీల యొక్క ఆర్థిక, సామాజిక పురోభివృద్ధికి అన్నగారి అధ్వర్యంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది· మీరు శాసనసభా కార్య క్రమాలను హుందాతనంతో నిర్వహిస్తారన్న విశ్వాసం మాకు ఉంది· డెప్యూటీ స్పీకర్ పదవికి మైనారిటీకి వర్గానికి చెందిన వ్యక్తిని నియమించినందుకు సభా నాయకుడైన అన్నగారికి ఈ సందర్భంలో కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను·

శ్రీమతి కె· ప్రతిభా భారతి:- అధ్యక్షా, యీ రోజు తమరు డెప్యూటీ స్పీకర్‌గా
·20 ఎన్నికైనందుకు అభినందనలు తెలియచేస్తున్నాను· మా సభానాయకులు, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు మీకు యీ అవకాశాన్ని యివ్వడం జరిగింది· గౌరవాన్ని కలుగ చేశారు, వారికి మైనారిటీస్ పైన వున్న అభిమానాన్ని, ఆప్యాయతను యీ విధంగా తెలియ చేయడం జరిగిందని లోకవిదితమే· మొదటినుంచి కూడా సెక్యులరిజంపైన నమ్మకం గలిగిన వ్యక్తి సభానాయకులు ముఖ్యమంత్రిగారు· మనం కొలీగ్స్‌గా కూడా వున్నాము అధ్యక్షా· మనం మంత్రులుగా ఉన్నప్పుడు తమరు బాధ్యతను ఎంతో సక్రమంగా నిర్వహించారు· మీరు నూతన పదవులలో ఎంతో చక్కగా మీ యొక్క కార్యక్రమాలు నిర్వహించిన సంగతి అందరికీ తెలిసినటువంటిదే· మీ యొక్క డ్యూటీస్ సక్రమంగా నిర్వహించాలని మీ యొక్క బాధ్యత లను నిర్వహించడానికి తోడ్పడాలని భగవంతుని ప్రార్థిస్తూ మరొక్కసారి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

డాక్టర్ ఎ· రహమాన్ (విశాఖపట్నం):- అధ్యక్షా, తమరు డెప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు యీ సందర్భంలో మీకు నా తరఫున అలాగే, ముస్లింలు మైనారిటీస్ అందరి తరఫున శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను· ఈ సందర్భంగా సభానాయకులు శ్రీ నందమూరి తారకరామారావుగారు యింత మంచి నిర్ణయం

తీసుకున్నందుకు వారిని కూడా అభినందించడమే కాకుండా మేమంతా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము అధ్యక్షా. మేము అంతా క్రొత్తగా యీ అసెంబ్లీలో అడుగుపెట్టినవారము. కొంతమంది గౌరవ సీనియరు సభ్యులు సూచించినట్లు – మాకు కూడా వెనుకబెంచిలో వున్నామని నెగ్లెక్టు చేయకుండా తగు అవకాశం యిస్తారని ఆశిస్తూ మీకు మరీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):– అధ్యక్షా, మీరు డెప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైనందుకు హృదయపూర్వకంగా అభినందిస్తూ మిమ్మల్ని ప్రతిపాదించినందుకు గౌరవ నీయులైన ముఖ్యమంత్రిగారికి కూడా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. సభాపతి, ఉపసభాపతి కొద్దిగా సీరియస్ ముఖము గలవారు. ఎప్పుడు అయినా చిరునవ్వు నవ్వుతూ చేస్తే బాగుంటుందని నా సూచన. మీకు తెలుసు, ఇదివరకు యీ సభ ఏ విధంగా జరిగేది? ఒకప్పుడు ప్రజలు అసహ్యించుకునే విధంగా యీ సభా కార్యక్రమాలు జరిగేవి. ఇకముందు మీ అధ్యక్షతన ఆ విధంగా జరగకూడదని చెప్పి మిమ్మల్ని కోరుతూ నాకు ఒక చిన్న క్లారిఫికేషన్ ఇవ్వాలి అధ్యక్షా. ఈ సభలో ఫ్లోర్ లీడర్‌గా నేనా నేనా అనే సందర్భం వచ్చింది. ఎందుకొరకు అంటే నేనూ, నా మిత్రుడు పురుషోత్తమరావుగారువున్నారు. ఎవరు ఫ్లోర్ లీడర్ – నేను నేనూ అని కాకుండా ఒక రొటేషన్ పద్ధతి వుంటుందా అనేది ఒకసారి ఆలోచించి చెప్పవలసిందిగా మిమ్మల్ని సవినయంగా మనవిచేసుకుంటున్నాను. ఇక్కడ యీ రోజు నేను, రేపు పురుషోత్తమరావు వుండవచ్చు. మీరు తప్పకుండా నా యొక్క సందేశాన్ని తీర్చవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):– ఒక చిన్న వివరణ – మాజీ మంత్రిగారు ఎవరు లీడర్ అని అంటున్నారు. అసలు వారు స్వతంత్రులు ఏ విధమైన ఫ్రంటుగా ఏర్పడలేదు. ఒక ఫ్రంటుగా ఏర్పడినప్పుడు లీడర్, డెప్యూటీ లీడర్ అనే ప్రశ్న వస్తుంది. స్వతంత్రులు, ఎవరికి వారే లీడర్ అని సభలో అందరికీ తెలిసిన విషయమే.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:– అది కాదు, ఒక రోటేషన్ పద్ధతి వుందాయని నా సందేహం. నా సందేహాన్ని క్లారిఫై చేయాలని కోరుతున్నాను. మీరు అధ్యక్ష పదవిలో వున్నంత కాలం బాగా వుండాలని కోరుతూ మరొకసారి మనసారా అభినందిస్తూ యీ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాదు):– అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ దామోదర్ రెడ్డిగారు స్వతంత్రులుగా ఎన్నికైన తరువాత చాలా మార్పులు కనిపిస్తున్నాయి వారిలో. 1985–89 వరకు మాతోపాటు వున్నపుడు ఆయన ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. వారి పద్ధతి బాగా వుంటుంది అధ్యక్షా.

శ్రీ బి. చెంచు గరటయ్య (అద్దంకి):– అధ్యక్షా, మీరు డెప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. మా ముఖ్యమంత్రి
ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. మా ముఖ్యమంత్రి

శ్రీ రామారావుగారు, తదితరులు అందరూ చెప్పారు. యిది, ప్రతిపక్షపార్టీలో కూడా చాలా మంది మైనారిటీలకు చెందిన వారికి యీ పదవి దక్కింపచేసినందుకు అభినందించారు. నేను అట్లా చూడడం లేదు అధ్యక్షా. మీరు నాకు తెలుగుదేశం పార్టీ ఏర్పడకముందు నుంచి కూడా పరిచయం. మీరు నంద్యాల మునిసిపల్ రంగంలో, సామాన్య కార్యకర్తగా నంద్యాల పట్టణంలో వున్న పౌరులకు, వారి అవసరాలు తీర్చడానికి కంకణం కట్టుకుని ముందుకు వచ్చారు. ఒక్క నంద్యాల నియోజకవర్గమే కాకుండా కర్నూలు జిల్లాలో మీరు మంచిపేరు తెచ్చుకున్నారు. తెలుగుదేశం ఏర్పడిన తరువాత మీరు శాసనసభ్యుడిగానే కాకుండా ఒక సాంఘిక కార్యకర్తగా అందరి మన్ననలు పొందారు. అది ఏమో – ఫారూఖ్ అంటే అన్ని కులాలకు, మతాలకు అతీతము అని మంచి పేరు తెచ్చుకున్నారు. కర్నూలు జిల్లాలో భాగము అయిన మార్కాపురం డివిజన్ ప్రాంతంలో కూడా పోతే, యిప్పుడు సభాపతి కంటే ఉపసభాపతి ద్వారా మేము ఎక్కువ కార్యకలాపాలు జరుపవలసి వున్నదని మీకు తెలుసు. అందువల్ల మీరు ఎంతో ఓపికగా అనుభవంతో తగు అవకాశాలు సభ్యులకు యిచ్చి చర్చలను బాగా పొందాగా జరిగేటట్లు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ రోజు సభాపతి ఎన్నిక సందర్భంలో నేను మాట్లాడే అవకాశం లేకుండా పోయింది. కాని యిప్పుడు చెపుతున్నాను నేను. యిది ఎంతవరకు పోయింది అంటే – ప్రేక్షకులు, గ్యాలరీలో కూర్చున్నవారు ఎందుకు వచ్చామా యీ సభా సమావేశాలు చూడడానికి అని సిగ్గుపడే రీతిలో మన వ్యవహారాలు జరిగాయి గతంలో; అటువంటివి జరుగవని మీ మీద విశ్వాసం వుంది. మీరు పొందాగా ప్రవర్తించాలి. సభ్యుడిగా, మంత్రిగా, డెప్యూటీ స్పీకర్‌గా రాణించారు శ్రీ ఫరూఖ్‌గారు అని కీర్తిప్రతిష్ఠలు తెచ్చుకోవాలని నేను ఆశిస్తూ మరొక్కసారి హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం. నర్సింహులు:– అధ్యక్షా, డెప్యూటీ స్పీకర్‌గా మీరు ఎన్నికైనందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా కులాలు, మతాలకు అతీతముగా తెలుగుదేశం ప్రభుత్వం, అదేరకంగా 'అన్న' ఎన్.టి. రామారావుగారు యీ రాష్ట్రంలో నూతన సంప్రదాయాన్ని నెలకొల్పారు. అట్టడుగు వర్గాల ప్రభుత్వంగా యీనాడు ముందుకు సాగుతోందని మనవిచేస్తున్నాను. బలహీనవర్గాలకు సంబంధించిన శ్రీ రామకృష్ణుడుగారు సభాధ్యక్షుడిగాను మైనారిటీకి సంబంధించిన వ్యక్తి తమరుగాని యీనాడు ఎన్నికకావడం అనేది యిది ఒక నూతన విధానం. ఆదర్శవంతమైన సంప్రదాయాన్ని మన సభానాయకులు ఏర్పాటుచేశారు. వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు, కృతజ్ఞతలు యీ సందర్భంగా తెలియ చేస్తున్నాను. అట్టడుగు పేద ప్రజానీకంలో వున్న వ్యక్తులను స్వతం రాజకీయ భాగ స్వాములుగా చేసి యీనాడు ప్రజలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం ప్రభుత్వం, అదేవిధంగా, సభానాయకుడు 'అన్న' ఎన్.టి. రామారావుగారు ముందుకు సాగుతున్న విషయం యీనాడు భారతదేశంలోనే చెప్పుకునేవిధంగా వుందని యీ సందర్భంగా తెలియచేస్తున్నాను. మీరు ఎంతో అనుభవం వున్నటువంటి వ్యక్తి. గత 12 సంవత్సరాలుగా అందరికీ తెలిసిన వ్యక్తి. మీరు యీనాడు ఎంతో ఆదర్శవంతంగా మీ బాధ్యతలను నిర్వహించి మంచి పేరు తెచ్చుకుంటారని ఆశిస్తూ, భగవంతుని తోడు వుండాలని కోరుకుంటు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె· చంద్రశేఖరరావు:- అధ్యక్షా, శాసనసభ ఉప సభాపతిగా తమరు ఈనాడు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం, పూజ్యులు, గౌరవనీయులైన శాసనసభా నాయకులు ప్రియతమ ముఖ్యమంత్రిగారు తమ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించడం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం మాకు ఎంతో ఆనందదాయకంగా వున్నది· తమరు గతంలో చక్కెర శాఖామంత్రిగా పదవీబాధ్యతలు నిర్వహించినప్పుడు మీతోబాటు నేను శాసనసభ్యుడిగా పని చేశాను· మీరు సమస్యలు పరిష్కరించిన విధానం· ఆ సందర్భంలో కలిగిన అనుభవాన్ని ఈ సందర్భంగా నేను గుర్తు చేసుకుంటున్నాను· మైనారిటీ వర్గాల నుంచి తమరు అంచెలంచెలుగా ఎదిగి మున్సిపల్ ఛైర్మన్‌గా, శాసనసభ్యుడిగా, రాష్ట్ర మంత్రిగా ఇవాళ శాసనసభ ఉప సభాపతిగా ఎదగడం ఎంతో ఆనందదాయకం· కొత్త శాసనసభ్యులు బ్యాక్ బెంచెస్‌లో వున్నామని అవకాశం కల్పించాలని అన్నారు· నాకు తెలిసినంత వరకు గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు, వారి మంత్రివర్గం ప్రతినెల అయిదు రోజులు శాసనసభ నిర్వహించాలని, చాలా చక్కటి ప్రజాస్వామిక నిర్ణయాన్ని ప్రకటించడం జరిగింది· శాసనసభ్యులందరు చర్చలలో పాల్గొని వారి ప్రాంతాల ప్రజల మనోభావాలను ప్రతిబింబింపచడానికి చక్కటి ప్రజాస్వామ్యబద్ధమైన నిర్ణయాన్ని ముఖ్యమంత్రిగారు ఇదివరకే ప్రకటించారు గనుక అందరు శాసనసభ్యులకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను· మీ కర్తవ్య నిర్వహణలో మన శాసనసభా గౌరవాన్ని తద్వారా మీ కీర్తిని ఇనుమడింప చేయాలని, ఆ మనస్థైర్యాన్ని భగవంతుడు తమకు కలుగజేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను· 9·3 ఉ·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి :- అధ్యక్షా, ఈ 10వ శాసనసభకు తమరు ఏకగ్రీవంగా ఉపసభాపతిగా ఎన్నిక అయినందుకు మా పార్టీ తరఫున, నా తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను· 1985వ సంవత్సరం నుంచి 1989వ సంవత్సరం వరకు ఈ శాసనసభకు శాసనసభ్యుడిగా, మంత్రిగా ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు తమరు చేపట్టడం జరిగింది· ముఖ్యంగా తమరు హైద్రాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా వున్నప్పుడు మేము ఆ మీటింగులకు రావడం జరిగింది· కలెక్టర్ ఆఫీసులో తమరు చాలా చక్కగా మీటింగ్ నిర్వహించడం, జంటనగరాల సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలని ప్రతి శాసనసభ్యుడితో కూడా తమరు ఇండివిడ్యువల్‌గా మాట్లాడి ఆ సమస్యలను పరిష్కరిస్తూ వచ్చారు· ఏది ఏమయినా ఉప సభాపతిగా గౌరవశాసనసభలో వున్న అన్ని ప్రతిపక్ష పార్టీలు, అధికారంలో వున్న పార్టీ వారు కూడా తమరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అభినందిస్తున్నాను· మైనారిటీల తరఫున ఉప సభాపతిగా ఎన్నుకోవడం రెండవసారి అనుకుంటున్నాను· ఇంతకు ముందు గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారాంలో వున్నప్పుడు కూడా రహమత్ అలీగారిని ఉప సభాపతిగా ఎన్నుకున్నారు· ప్రతిపక్ష పార్టీలో వున్న వారి సంఖ్య తక్కువగా వున్నదని, అధికారంలో వున్న వారి సంఖ్య ఎక్కువగా వున్నదనే ఆలోచన గాకుండా ప్రతిపక్షంలో వున్న వారికి కూడా ఎక్కువ సమయం కేటాయించినట్లయితే బాగుంటుందనే ఆలోచనను తెలియజేస్తూ, తమరు తప్పకుండా ఎక్కువ అవకాశం ప్రతిపక్షంలో వున్న వారికి యివ్వాలని కోరుకుంటూ, మిమ్ములను అభినందిస్తూ, తమరికి ఆయురారోగ్యాలు యివ్వాలని భగవంతుడిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, తమరు ఈ పదవ శాసనసభకు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో తమరు ఈ శాసనసభా గౌరవ ప్రతిష్ఠలు, అదే విధంగా తమరి ప్రతిష్ఠను కూడా ఇనుమడింప చేసుకుంటారని ఆశిస్తూ, ముఖ్యంగా బలహీనవర్గాలు, మైనారిటీ వర్గాలే గాకుండా అన్ని మతాల వారికి, అన్ని వర్గాల వారికి తమరు విశాలమైన దృక్పథంతో కార్యక్రమాలు నిర్వహిస్తారని అనుకుంటూ, తమరికి భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించి, మంచి ఉప సభాపతిగా తమరు ఖ్యాతి గడించాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):- అధ్యక్షా, మీరు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు కృతజ్ఞతలు తెలయజేస్తున్నాను. రాష్ట్ర ముఖ్య మంత్రిగారు, అన్న శ్రీ ఎన్.టి. రామారావుగారు తమరికి ఈ పదవి ఇచ్చినందుకు వారికి కూడా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తమరు 1985వ సంవత్సరంలో ఎన్నిక అయినప్పుడు నేను కూడా మీతో ఈ సభకు రావడం జరిగింది. అప్పుడు మీరు చక్కెర మంత్రిగా వున్నారు. నేను రెండుసార్లు మిమ్ములను కలిసి నా నియోజకవర్గానికి సంబంధించిన విషయాలను, చక్కెర సెస్ విషయం మాట్లాడినప్పుడు తమరు చాలా గౌరవంగా, పెద్దల పట్ల వినయవిధేయతలు చూపిస్తూ, నా విషయాల గురించి పరిశీలిస్తానని ఎంతో వినయంగా మాట్లాడడం జరిగింది. మీరు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆ రోజే అనుకున్నాను. ఎవరయితే పెద్దలను గౌరవిస్తారో, ఎవరయితే భారతీయ సంస్కృతి పట్ల గౌరవం చూపుతారో వారు తప్పకుండా వున్నత శిఖరాలు అధిరోహిస్తారని అనుకున్నాను. మైనారిటీల నుంచి వచ్చి ఇవాళ ఉప సభాపతిగా నియమింపబడినందుకు చాలా గర్వపడుతున్నాను. ఈ శాసనసభ పవిత్రమైన దేవాలయం. అలాంటి దేవాలయంలో ఇంతకు ముందు అసభ్యమైన పదజాలాలను ఉపయోగించడం జరిగింది. ఇవాళ అవన్నీ లేకుండా చక్కటి వాతావరణంతో తమరి ఆధ్వర్యంలో ఈ సభ జరుగుతుందని నేను ఆశిస్తున్నాను. పోయిన సారి శాసనసభలో మహిళలకు ఎక్కువ అవకాశం యివ్వలేదు. ఆ విషయం మీద బాపిరాజుగారు కొంత బాధపడ్డారు. ఈసారి కనీసం రోజుకు ఇద్దరు, ముగ్గురు మహిళలకు అయినా మాట్లాడడానికి అవకాశం కల్పించాలని కోరుకుంటూ తమరికి భగవంతుడు ఆయురారోగ్యాలు కలుగజేయాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

9.40 ఉ. శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, మైనారిటీ వర్గానికి చెందిన మిమ్మల్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ఉపసభాపతిగా ఎన్నుకున్నందుకు వారిని అభినందిస్తూ ఏకగ్రీవంగా అన్ని పార్టీల మద్దతుతో మీరు ఎన్నిక అయినందుకు మీకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మీ ద్వారా గిరిజన శాసనసభ్యుడిగా నేను ఒక విషయాన్ని మనవిచేస్తున్నాను. శాసనసభాపతి పదవికి ఒక వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తినే, ఉప సభాపతి పదవికి మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తినే ఎన్నుకోవడం జరిగింది. ఈ ప్రభుత్వం అట్టడుగు వర్గాల ప్రభుత్వం అని అంటున్నారు. హరిజన, గిరిజన వర్గాల

వారూ, మహిళలు వోట్లు వేసి తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తెచ్చారు. అటువంటప్పుడు హరిజన, గిరిజన లేదా మహిళలకు చెందిన వారిని ఒకరిని ఉప ముఖ్యమంత్రిగా చేసి, వాస్తవంగా ఈ ప్రభుత్వం అట్టడుగు వర్గాల ప్రభుత్వం అని చెప్పుకునే విధంగా ఆ మాటను సార్థకం చేసుకోవాలని గిరిజన శాసనసభ్యుడిగా నేను ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. మహిళా సభ్యురాలినైనా, హరిజన, గిరిజన వర్గాలకు చెందిన వారినైనా ఉప ముఖ్యమంత్రిగా చెయ్యాలని కోరుతున్నాను. వాస్తవంగా చెప్పాలంటే మంత్రివర్గంలో అగ్ర వర్గాల వారే ఎక్కువగా ఉన్నారు. రామారావుగారు అనుకుంటే ఏమయినా చెయ్యగలరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- వారు చెప్పిందే వేదం. వారు మాట్లాడే దానికి ఎవరూ ఎదురు మాట్లాడలేరు. ఈ విషయం ప్రజలందరికీ తెలుసు. వారేదయినా చెయ్యగలరు. కనుక ఉప ముఖ్యమంత్రి పదవిని హరిజన, గిరిజన లేదా మహిళలలో ఎవరికైనా ఇచ్చి, రామారావుగారిని మించిన వారు లేరని అనిపించుకుంటే బాగుంటుంది. నాకీ అవకాశం ఇచ్చి నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):- అధ్యక్షా, తమరు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. మిమ్మల్ని ఈ పదవికి ఎంపిక చేసినందుకు గౌరవ సభా నాయకులు రామారావుగారికి ధన్యవాదాలు, అభినందనలు తెలియచేస్తూ, ముఖ్యంగా శాసనసభ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రాయలసీమ నుంచి ఒక మైనారిటీ వర్గానికి చెందిన, చిన్న వయసులో ఉన్న మిమ్మల్ని ఉప సభాపతిగా ఎంపిక చేసినందుకు, మీరు ఈ పదవికి ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు, అందుకు అవకాశం కల్పించిన మా ప్రియతమ నాయకులు రామారావుగారికి మరొకసారి అభినందనలు తెలియ చేస్తూ, మీరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన ఇతర పార్టీల వారికీ ధన్య వాదాలు తెలియచేస్తున్నాను.

క్రొత్తగా ఎన్నిక అయిన వారం చాలామందిమి ఉన్నాము. మొట్టమొదటిసారిగా ఇంత మందికి అవకాశం రావడం ఇదే మొదటిసారి కావచ్చు. ఈ అవకాశం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రామారావుగారికే దక్కింది. క్రొత్త వారికి అవకాశం కల్పించి, వారికి అనుభవం రావడానికి దోహదపడాలని మనవిచేసుకుంటూ గౌరవ సభను గౌరవంగా, హుందాగా నడపడానికి మా వంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలియచేస్తూ, మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, పార్టీలో సీనియర్ కార్యకర్తగా, ఎంతో అనుభవం గల వ్యక్తిగా, పార్టీ అధినేత, శాసనసభ నాయకులు మిమ్మల్ని ఉపసభాపతి పదవికి ఎంపిక చేయడం, ఈ రోజున మీరు ఈ స్థానాన్ని

అలంకరించడం, అందుకు అన్ని పార్టీల వారు ఏకగ్రీవంగా సహకరించడం జరిగినందుకు అందరికీ హృదయపూర్వకంగా అభినందనలు తెలియచేస్తున్నాను. ఈ రోజు సమాజంలో అన్ని వర్గాలకు అవకాశం ఇవ్వాలి అన్నది మాటలతో కాకుండా చేతలతో చేసి చూపాలనే ఉద్దేశంతో ఒక మైనారిటీ వ్యక్తిగా మిమ్మల్ని ఈ పదవికి ఎంపిక చెయ్యడం చాలా ఆనందించదగ్గ విషయం. సభా సాంప్రదాయాలను, ఉన్నత విలువలను - మీరు ఎక్కువ కాలం ఆ స్థానంలో ఉంటారు కనుక, కాపాడాలని, హుందాగా కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు మేము పూర్తి సహకారం అందిస్తామని తెలియచేస్తున్నాను. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలతో, సెలవు తీసుకుంటున్నాను.

شری بشیر الدین بابو خان :۔ جناب ڈپٹی اسپیکر صاحب میں اپنی طرف سے ہمارے اقلیتی بھائیوں کی طرف سے اور ساری ریاست کے عوام کی طرف سے آپ کو دلی مبارکباد دیتا ہوں ۔ سب پارٹی لیڈرس اور اس آسمبلی کے سارے ممبروں نے آپکو جو بلا مقابلہ منتخب کئے ہیں میں ان سب کو بھی دلی مبارکباد دیتا ہوں ۔ اور خاص طور پر ہمارے چیف منسٹر مسٹر این ٹی راما راؤ صاحب کو بھی ۔ مجھے یہ کہنا نہیں ہے چونکہ وہ اقلیتی طبقہ سے تعلق رکھتے ہیں اسلئے آپ کو عہدہ دیا گیا ہے ۔ مجھے اس بات کا ہمیشہ یہ احساس رہا ہے کہ کوئی مجھے یہ نہ کہے کہ میں اقلیت طبقہ سے تعلق رکھتا ہوں ۔ اسلئے یہ عہدہ دیا گیا ہے ۔ وہ مجھے منظور نہیں ہے ۔ ہر ایک کا ایک مقام ہوتا ہے ۔ ہر ایک کی محنت اور اسکی کوشش ہوتی ہے ۔ جو اپنی قابلیت رکھتا ہے انھیں عہدہ دیا جانا چاہیئے ۔ یہ مناسب بات ہے ۔ ہمارے بردلعزیز چیف منسٹر مسٹر این ٹی راما راؤ صاحب ایک سیکولر ذہن رکھنے والے ہیں ۔ مجھے اتنا معلوم ہے کہ ذات پات کا کوئی تفرقہ نہیں رکھتے ۔ آپ کو میرٹ کی بنیاد پر یہ عہدہ ملا ہے ۔ پچھلے ایلکشن میں سارے ریاست کی ایک آواز تھی کہ تلگو دیشم پارٹی کو اکثریت سے کامیابی دلائیں ۔ اس آواز میں ہمارے اقلیتی خاص طور پر مسلمانوں کا بڑا دخل رہا ۔ اکثریت دلانے میں مسلمانوں کا بڑا حصہ رہا ۔ میں امید کرتا ہوں کہ اراکین آسمبلی اپنے اپنے حلقہ جات میں جو بھی مسلمانوں کے مسائل درپیش ہوں گے انکو ایوان میں پیش کرینگے ۔ یقیناً ہماری حکومت ان مسائل کو حل کریگی ۔ آپ سے یہ توقع رکھتا ہوں کہ آپ تمام ارکان اور وزراء اقلیتوں کے مسائل کو حکومت کے علم میں لائینگے ۔ پھر ایک بار میں ڈپٹی اسپیکر صاحب کو دلی مبارکباد دیتا ہوں ۔

9.50 ఉ. శ్రీ పి. కనక సుందరరావు (తాడేపల్లిగూడెం) : అధ్యక్షా, ఈ 10వ శాసనసభకు ఉప సభాపతిగా మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు నా ధన్యవాదాలు అర్పించు కుంటున్నాను. అధ్యక్షా, ముఖ్యంగా ధన్యవాదాలు చెప్పవలసిన వ్యక్తి మా పార్టీ

నాయకులు, పూజ్యులు ఈ సభా నాయకులు అయిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామా రావుగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు అర్పించుకోవలసిన అగత్యం ఎంతయినా ఉంది. ఎందుకంటే మైనారిటీ వర్గాలకు చెందిన మీకు ఈ ఉప సభాపతి పదవిని అలంకరింప చేసి నందుకు మైనారిటీలపైన మా నాయకునికి ఉన్న ప్రత్యేక అభిమానం, విశ్వాసం వెల్లడవు తోంది. చరిత్రలోనే మొట్టమొదటి అధ్యాయం. ఉప సభాపతిగా మైనారిటీలకు చెందినవారికి మా నాయకులు ఇచ్చారు. సభాపతిగా బి.సి.లకు చెందిన రామకృష్ణుడుగారికి ఇచ్చారు. ఎప్పుడూ చరిత్రలో ఉపసభాపతి, సభాపతి పదవులను మైనారిటీలకు, బి.సి.లకు చెందిన వారికి ఇవ్వలేదు. ఈ సభానాయకులైన శ్రీ ఎన్.టి. రామారావుగారికి వెనుకబడిన వర్గాలకు చెందిన వారిపైన ఉన్న ప్రత్యేక అభిమానం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా మా నాయకులైన శ్రీ ఎన్.టి. రామారావుగారికి మా ధన్యవాదాలు. చాలా మంచి పని చేశారు, ఈ సభా నాయకులు. స్పీకర్ స్థానంలో ఉండగా మితంగా మాట్లాడాలి. మాకు ఎక్కువ అవకాశం ఇవ్వాలి. అందువల్ల సభాపతిని, ఉపసభాపతిని మితభాషులను ఎన్నిక చేసినందుకు ధన్యవాదాలు. మీకు శక్తి ఉంది. గతంలో చక్కెర మంత్రిగా మీరు చేశారు. గతంలో మీరు ఎంతో నీతి నిజాయితీతో పార్టీకి కట్టుబడిన వ్యక్తి. గతంలో పదవి లేక పోయినా పార్టీకి ఎంతో సేవ చేశారు. మా పార్టీ నాయకులకు మైనారిటీ వర్గాలకు చెందిన వారి పైన ఉన్న అభిమానం ఈ సభా పూర్వకంగా వెల్లడవుతోంది. భగవంతుడు ఈ సభను హుందాగా నడుపుకోవడానికి మీకు శక్తిసామర్థ్యాలు ఇవ్వాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, మీరు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయిన సందర్భంగా మీకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తూన్నాను. అధ్యక్ష స్థానంలో ఉన్నప్పుడు సభను హుందాగా నడపాలనే సభా గౌరవాన్ని పెంపొందించే రకంగా ప్రధానంగా ప్రతిపక్ష పార్టీకి ప్రజాప్రాముఖ్యంగల విషయాలను సభ దృష్టికి తీసుకు రావడానికి అవకాశం ఇస్తారని నాకు పూర్తి విశ్వాసం ఉంది. అందులో ఈ సందర్భంగా మనవి చేయక తప్పదు. ఆ స్థానంలో ఉన్నవాళ్లను కులపరంగా, మతపరంగా ఎన్నిక చేయడం జరిగింది. ఎంపిక చేయడం జరిగింది ఏకగ్రీవంగా అని చెప్పడానికి నేను తయారుగా లేను. ఆ స్థానం చాలా ఉన్నతమయిన స్థానం. అధ్యక్షా మీకు ఈ సందర్భంగా గుర్తు చేయక తప్పదు. గతంలో కూడా కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ స్థానంలో ఎప్పుడో మైనారిటీ నాయకులకు అవకాశం కలిగించడం జరిగింది. ఉపసభాపతిగా రహమత్ అలీగారిని, కౌన్సిల్ ఛైర్మన్‌గా ముకసిర్‌షాగారిని చేయడం జరిగింది. వారు చాలా కాలం ఛైర్‌లో ఉన్నారు. అంతే కాకుండా మొన్నటివరకూ అధికారంలో ఉన్న కాంగ్రెసు పార్టీ మంత్రివర్గంలో ఇద్దరు మైనారిటీలు వున్నారు. ఏమయినప్పటికీ కూడా మైనారిటీలకు న్యాయం కలిగించాలనే దృక్పథం అభిప్రాయం లౌకిక పార్టీ అయిన కాంగ్రెసు పార్టీకి పూర్తి విశ్వాసం ఉంది. అందువల్ల మీతో మనవి చేస్తున్నాను. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. 11వ తేదీ నుంచి శాసనసభ మొదలయింది. అధ్యక్షా, ఈ మధ్య కాలంలో ప్రజాప్రాముఖ్యం కలిగిన

సమస్యలు ఎన్నో చర్చించుకోవాలని, మాట్లాడుకోవాలని సభాధ్యక్షుని దృష్టికి తీసుకు రావాలని మీకు చాలా విషయాలు చెప్పాలని ఉంది· చాలా విషయాలు మీ దృష్టికి వచ్చాయి· మా దృష్టికి వచ్చాయి· ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చి ఉండవచ్చు· నేను పొద్దున్న సభ ప్రారంభమయినప్పుడు అధ్యక్షుల వారిని కోరాను· ఏ రకంగా ప్రజా ప్రాముఖ్యం గల విషయాలు ఈ 4, 5 రోజుల నుంచి జరుగుతున్న విషయాలు సభాదృష్టికి తీసుకురావాలనే ఆతృత కాంగ్రెసు పార్టీకి ఉంది· కాని ఈ సభలో ప్రశ్నోత్తరాల సమయం లేదు· జీరో అవర్ ఉన్నదో, లేదో తెలియడం లేదు· 304 నిబంధనల క్రింద ఏ రూపం క్రింద ప్రజా సమస్యలు సభా దృష్టికి తీసుకురావాలో మాకు అర్థం కావడం లేదు· అధ్యక్షా, మీరు ఆ స్థానంలో ఉన్నారు· మీరు మా అనుమానాలు నివృత్తి చేసి సభలో ప్రజా ప్రాముఖ్యం గల విషయాలను ఏ రకంగా తీసుకు రావాలో వివరణ·ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను· మళ్ళీ ఒకసారి మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the decision according to which this Assembly is functioning is being taken in an informal meeting of the Business Advisory Committee. Of course the Hon'ble Member's party also represented but not by its Floor Leader, because they have yet to elect the Floor Leader. I understand, their party has represented for that. Other Party has also represented for that. I would request the Hon'ble Member to refer to the Gentleman, who has attended the Business Advisory Committee, rather than referring in this House.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గౌరవనీయ శాసనసభా పక్ష నాయకులు గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ ఎన్·టి· రామారావుగారు గౌరవ మంత్రివర్యులు, మిత్రపక్షాల సభ్యులకు, ప్రతిపక్షాల సభ్యులందరికీ, ఇండిపెండెంటు సభ్యులకు అదే విధంగా మజ్లీస్ పార్టీ సభ్యులైన రెండు పార్టీల వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను· ఈ శాసనసభలో మహోన్నతమైన వ్యక్తులు, రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తులు, సభాపతి ఉన్నారు· ఉపసభాపతి నిధుల నిర్వహణకు ఒక మైనారిటీ కులానికి చెందిన నన్ను శాసన సభ డెప్యూటీ స్పీకర్‌గా నియమించినందుకు గౌరవనీయ ముఖ్యమంత్రిగారు శ్రీ ఎన్·టి· రామా రావుగారికి మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను· ఏకాభిప్రాయంతో సహకరించిన అందరికీ మంత్రులకూ మిత్రపక్ష ప్రతిపక్షాల వారందరికీ నా ప్రత్యేకమయిన కృతజ్ఞతా వందనాలు తెలియజేస్తున్నాను· ప్రజల సమస్యలను చర్చించేదానికి వారి సంక్షేమానికి, క్షేమానికి శాసనసభ ఒక పవిత్రమైన ప్రదేశం· ఇటువంటి ఉన్నతమైన శాసనసభ సమయాన్ని వృథా చేయకుండా ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకుని మనం అంతా కార్య కలాపాలను పొందాగా, గౌరవంగా నడుపుకునే విధంగా సంప్రదాయాలను నిలుపుకునే

విధంగా నిర్వహించవలసి వుంటుంది. సభా కార్యక్రమాలను ఈ విధంగా నిర్వహించవలసిందిగా మీ అందరికీ మనవిచేస్తూ ఇందుకు కావలసిన సహాయ సహకారాలను అందచేయవలసిందిగా మీకు మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ శాసనసభలో జరిగే ప్రతి విషయంలో పత్రికలు విశిష్టమయిన పాత్ర నిర్వహించవలసి ఉంటుంది. అందుకని గ్యాలరీలో ఉన్న పాత్రికేయులు ఈ శాసనసభలో జరిగింది జరిగినట్లుగా తెలియజేయగలరన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. రాగ ద్వేషాలకు, కుల మతాలకు అతీతంగా శాసనసభ హుందాతనాన్ని నిష్పక్ష పాతంగా నిర్వహిస్తానని మీ అందరికీ మరొకసారి మనవిచేసుకుంటూ నా గురించి ఈ సభలో ఎంతోమంది అనుభవజ్ఞులు, శాసనసభ్యులు అందరూ అభినందనలు తెలియచేసినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ అవకాశం కలుగజేసిన గౌరవసభాపతిగారికి ధన్య వాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు.

(Mr. Speaker in the Chair)

Mr. Speaker:- Papers that are intended to be laid on the Table of the House. are deemed to have been laid on the Table of the House. 10.00 ఉ.

1. Ordinances as required under clause 2(a) of Article 213 of the Constitution:

(1) Copy of the Andhra Pradesh Electricity Duty (Second Amendment) Ordinance, 1994 (A.P. Ordinance No. 12 of 1994).

(2) Copy of the Andhra Pradesh Co-operative Spinning Mills (Regulation) Second Amendment Ordinance, 1994 (A.P. Ordinance No. 13 of 1994.)

2. Ordinances as required under clause (2) (a) of Article 213 of the Constitution:

(1) Copy of the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Ordinance, 1994 (A.P. Ordinance No. 10 of 1994)

(2) Copy of the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Ordinance, 1994 (A.P. Ordinance No. 21 of 1994)

3. Ordinances as required under clause (2) (a) of Article 213 of the Constitution:-

(1) Copy of the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Ordinance, 1994 (A.P. Ordinance No.15 of 1994)

(2) Copy of the Andhra Pradesh Prohibition Ordinance, 1994 (A.P. Ordinance No. 1 of 1994).

(3) Copy of the Andhra Pradesh Co-operative Societies (Temporary Provisions) Ordinance, 1995 (A.P. Ordinance No. 2 of 1995)

(4) Copy of the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 1995 (A.P. Ordinance No.3 of 1995)

4. Ordinances as required under clause (2) (a) of Article 213 of the Constitution:-

(1) Copy of Sri Venkateswara Institute of Medical Sciences (Deemed University) Ordinance, 1994 (A.P. Ordinance No. 17 of 1994)

(2) Copy of the Andhra Pradesh Transplantation of Human Organs Ordinance, 1994 (A.P. Ordinance No. 18 of 1994)

5. Amendment to A.P. Municipal Laws (A.P. Ordinance No.1 of 1995.-

Copy of the Andhra Pradesh Municipal Laws (Amendment) Ordinance, 1995 (A.P. Ordinance No. 1 of 1995) as required under clause 2(a) of Article 213 of the Constitution.

6. Amendment to A.P. College Service Commission Ordinance 1994 (A.P. Ordinance No. 16 of 1994):

Copy of the Andhra Pradesh College Service Commission (Amendment) Ordinance, 1994 (A.P. Ordinance No. 16 of 1994) as required under clause 2 (a) of article 213 of the constitution.

7. Regulation to Second Ordinance 1994 (A.P. Ordinance No.11 of 1994):

Copy of the Andhra Pradesh Private Educational Institutions Maintenance Grant (Regulation) Second Ordinance, 1994 (A.P. Ordinance No.11 of 1994) as required under clause 2 (a) of article 213 of the Constitution.

8. Ordinances as required under clause 2(a) of article 213 of the Constitution of India:-

(1) Copy of the Andhra Pradesh Gram Panchayats (Transitional Arrangements) Second Ordinance, 1994 (A.P. Ordinance No. 14 of 1994).

(2) Copy of the Andhra Pradesh Panchayat Raj (Amendment) Ordinance 1994 (A.P. Ordinance No. 20 of 1994.)

9. Amendment to A.P. Sugarcane (Regulation of supply and Purchase) Ordinance 1995. A.P. Ordinance No. 42 of 1995)

Copy of the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) (Amendment) Ordinance 1995 (A.P. Ordinance No. 4 of 1995) as required under Clause 2 of article 213 of the Constitution.

ప్రభుత్వ బిల్లులు.

(1) 1995 ఆంధ్రప్రదేశ్ సహకార స్పిన్నింగు మిల్లుల (క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు.

Sri P. Ashok Gajapathi Raju (Deputising the Chief Minister):- Sir, with your kind permission I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Spinning Mills (Regulation) (Amendment) Bill, 1995."

Mr. Speaker:- Motion moved.

The Question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Spinning Mills (Regulation) (Amendment) Bill, 1995."

(Pause)

Motion was adopted and the bill was introduced.

(2) 1995 ఆంధ్రప్రదేశ్ మద్య నిషేధ బిల్లు.

Sri T. Devender Goud (Minister for B.C. Welfare Co-operation & Total Prohibition):- Sir, I beg to move".

"That leave be granted to introduce the Andhra Pradesh Prohibition Bill, 1995."

Mr. Speaker:- Motion moved.

The Question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Prohibition Bill, 1995."

(Pause)

Motion was adopted and the bill was introduced.

(3) 1995 ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) బిల్లు.

Sri B.V. Mohan Reddy (Minister for Municipal Administration and Urban Development):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1995."

Mr. Speaker:- Motion moved

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1995."

(Pause)

Motion was adopted and the Bill was introduced.

(4) 1995 ఆంధ్రప్రదేశ్ కళాశాల సర్వీసు కమీషను (సవరణ) బిల్లు.

Sri G. Muddukrishnama Naidu (Minister for Higher Education):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh College Service Commission (Amendment) Bill, 1995."

Mr. Speaker:- Motion moved.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh College Service Commission (Amendment) Bill, 1995."

(Pause)

Motion was adopted and the Bill was introduced.

సభా సమక్షంలో పెట్టిన పత్రము.

గవర్నరు ప్రసంగ పాఠము.

Mr. Speaker:- I am to announce to the House that on 12.1.1995, the Governor was pleased to address the Members of this House and a true copy of the Address has been laid on the Table of the House.

## ప్రకటన

### గవర్నరు ప్రసంగమునకు ధన్యవాదములు తెలుపు తీర్మానమునకు సవరణలు యిచ్చుటకు నిర్దేశించిన సమయము

Mr. Speaker:- I am to announce to the House that amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary, Legislature upto 5.00 P.M. on 17.1.1995.

### సభా కార్యక్రమము

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- అధ్యక్షా, మొన్న తమరు ఎన్నుకోబడిన తరువాత, యిన్‌ఫార్మల్ మీటింగ్ జరిగినప్పుడు ఏదయినా అత్యవసర విషయం వచ్చినప్పుడు సమయం యిస్తామని అన్నారు. అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్ అడగడానికి నాకు అవకాశం కావాలి. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ యన్.టి. రామారావుగారు శుక్రవారం నాడు ఒక ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. అది శనివారం నాడు పేపర్స్‌లో వచ్చింది. ఆయన తన ఇంటిప్రక్కనే వున్న 700 గజాల స్థలాన్ని....

Mr. Speaker:- There is no question of any other issue to be takenup on the Floor of the House. Please, Mr. Janardhan Reddy, that is not now. This is not the time for such things. Please be seated. I am not allowing. Whatever I have allowed should only go on record. Mr. Janardhanreddy, please sit down.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- ఆ స్థలం విషయంలో ఎవరూ అబ్జెక్షన్స్ రెయిజ్ చేయ లేదని, రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని ఆయన చెప్పారు. కొన్ని రాజకీయ శక్తులు, రాజకీయ పార్టీలు అబ్జెక్షన్స్ రెయిజ్ చేస్తాయేమోననే అభిప్రాయం ఆయన వ్యక్తం చేశారు. ఏ రాజకీయ పార్టీలు అధ్యక్షా?

(ఇంటర్రప్షన్స్)

ఏ రాజకీయపార్టీలు లేవనెత్తాయి? డాక్యుమెంట్స్ స్పీకర్‌గారి దగ్గరకు పోయినప్పుడు అది హౌస్ ప్రాపర్టీ అవుతుంది. ప్రతి సభ్యునికి తెలుసుకునే హక్కు వుంటుంది. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి ఒక సామాన్య వ్యక్తిగా కొన్నానని చెప్పినప్పుడు, ఎవరికీ ఎటువంటి అనుమానం లేకుండా, ఈ విషయంలో క్లారిఫికేషన్ యివ్వడం అవసరం. పేపర్స్‌లో ఎందుకు యివ్వాలి?

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:- పత్రికలో వివరణ వచ్చినందువల్ల అడుగుతున్నాము. మాకు క్లారిఫికేషన్ కావాలి.

Mr. Speaker:- You can come in other form. You give me a notice and we will see what has to be done. This is not the time. We are going to discuss Governor's Address. Please be seated. I am not allowing you Mr. Janardhan Reddy. Please sit down. I am not allowing anything except that which is listed in the Agenda. Please take your seat Mr. Janardhan Reddy. You give your notice. We will look into the matter.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- అధ్యక్షా, అత్యవసర విషయాలు అడగవచ్చునని తమరు చెప్పారు. ఇది అత్యవసరమైన విషయం. బయట ప్రజలకు ఈ విషయంలో కొన్ని అభిప్రాయాలు వున్నాయి. మీ దగ్గరకు పేపర్లు వస్తాయి కదా. మాకు చూపండి.

Mr. Speaker:- I have received the papers. Please sit down. Papers are with me. I have already told. Please sit down. I will decide later. I have received the papers from the Hon'ble Chief Minister. The paper is with me. I have received the papers.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. I want to give one information for the effective functioning of the House. I am refferring to Members of A.P. Legislative Assembly (Disqualification on Ground of the Defection) Rules 1986. అందులో క్లాజ్ 3, సబ్ క్లాజ్ 1 (ఎ) చదివి వినిపించడం కోసం నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేశాను. ఇది చాలా పెర్మినెంట్ పాయింట్. ఉపసభాపతిగా ఎన్నికయిన తమరికి ధన్యవాదాలను తెలిపే సందర్భంలోనే ఆ అంశం లేవనెత్తాలనుకొని, సందర్భోచితం కాదని ఊరుకున్నాను. అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ప్రభంజనం తరువాత సహజంగానే చాలా ప్రతిపక్షాలకు దెబ్బ తగిలింది. తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజారిటీ వచ్చింది. ఆ సందర్భంగా కొన్ని పార్టీలకు కొంత బాధ కలిగినా, తేరుకొని తమ తమ నాయకుడిని ఎన్నుకునే సాంప్రదాయం వుంది. రాజ్యాంగబద్ధంగా అది అవసరం. రాష్ట్ర శాసనసభాపతిగా తమరు ఎన్నికయిన తరువాత మాకు సీట్లను కేటాయించారు. మా పార్టీ కొంత దెబ్బ తిన్నా, సిపిఐ, సిపిఐ(యం) దెబ్బతినలేదు. మా పార్టీ కొంత దెబ్బతిన్నప్పటికీ మా ఇల్లు మేము చక్కదిద్దుకున్నాము. కాంగ్రెస్ పార్టీ యింకా ఆ షాక్ నుండి తేరుకున్నట్లు లేదు.

(అధికారపార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అది వారి వ్యక్తిగత విషయం. నేను ఆ వివరాల జోలికి పోవలసిన అవసరం లేదు. అది వారి పార్టీ విషయం. కాబట్టి జనార్ధన్‌రెడ్డిగారు లేవనెత్తిన దాని మీద నాకు అభ్యంతరం లేదు. కాని కొన్ని రూల్స్‌ను నేను చదివి వినిపిస్తాను. According to Rule 3, information has to be furnished by the Leader of the Legislature Party. Sub-clause 1 of the Rule says that the Leader of each Legislature Party, other than a Legislature Party consisting of only one Member, shall, within 30 days after the first sitting of the House, or where such a Legislature Party is formed after the first sitting, within 30 days after its formation or any such further period as the Speaker may allow should furnish the following: (a) A statement in writing containing the names of Members of such Legislature Party together with other particulars regarding such Members in form No. 1, names and designations of Members of such Party who have been authorised for communicating with the Speaker for the purpose of these Rules. Who is communicating among the Congress Party with the Hon'ble Speaker? అధ్యక్షా, ఇది మూడవ సిటింగ్. మొదటి సిటింగ్‌నాడే వాళ్లకు లీడర్ ఉండాలి. నేను చెప్పిన రూల్స్ ప్రకారం, మొదటి సిటింగ్ నాడే ఆ పార్టీ (కాంగ్రెస్) తమ లీడర్‌ను ఎన్నుకొని ఉండాలి. ఆ తరువాత ఆ లీడర్ మీకు కమ్యూనికేట్ చేయాలి. ఆ తరువాత 30 రోజుల్లో ఆ పార్టీకి సంబంధించి విప్ గాని, సెక్రటరీగాని ఎన్నికయినట్లు మీకు తెలియచేయాలి. ఒకవేళ మీ పర్మిషన్ తీసుకొంటే తరువాతనైనా చెప్పాలి. మా పార్టీ, మేము మేము మాట్లాడుకొంటామంటే వీల్లేదు. కాబట్టి మీరు స్పెసిఫిక్ రూల్ ఇవ్వవలసిన అవసరం ఉంది. వారు మాట్లాడు కొంటామంటే మాట్లాడుకోనీయండి. బడ్జెట్ సెషన్స్ కల్లా ఎన్నుకొంటామంటే అలాగే కానీయండి కాని ఈ శాసనసభలో వారు ఏ విషయాన్ని గాని రేయిజ్ చేయడానికి వీల్లేదు. చర్చల్లో పాల్గొనడానికి వాళ్లు అనర్హులనే విషయాలు రూల్స్‌లో చాలా స్పష్టంగా చెప్పారు.

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వనాలు)

మీరు దాని మీద రూలింగ్ ఇవ్వాలి. ఇట్ ఈజ్ ఏ వెరీ గుడ్ థింగ్. ఇంతవరకు వారు ఏమి చెప్పారో కాని, జనార్ధన్‌రెడ్డిగాని, కోదండరెడ్డిగాని ... కోదండరెడ్డిగారు ముందు సీట్లో ఉన్నారు... వారు లీడర్ అయితే ముందు మేమే ఆయనకు ధన్యవాదాలు తెలుపుతాము... ఈ విషయంలో మాట్లాడటానికి వీల్లేదు. They cannot communicate with you. All the 26 Members cannot communicate with you directly. They have to elect a Leader. వాళ్ల బాధలు వాళ్లకు ఉండవచ్చు. కాని మీరైనా వారి రెస్క్యూకి రావాలి. లేదా తెలుగుదేశం పార్టీ అయినా రావచ్చు. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ వాళ్లకు లోక్‌సభలో నాయకుడు లేనప్పుడు పి.వి.నరసింహారావు

వాళ్ల రెష్యూకి వెళ్లి వాళ్ల పార్టీకి నాయకుని ఎంపిక చేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీకి ఉంది· కాబట్టి మీరు అయినా, ఈ శాసనసభ నడవాలంటే, రూలింగ్ ఇవ్వవలసిన అవసరం ఉంది· మీరైనా వారితో సంప్రదించి, వాళ్ల బాధను నివృత్తి చేయవలసిన అవసరం ఉందని మీకు మనవిచేస్తున్నాను·

శ్రీ ఎం· కోదండరెడ్డి:- అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుడు, బి·జె·పి· నాయకుడు, మా నోదరుడు అయిన విద్యాసాగరరావుగారిని నేను బాగా గౌరవిస్తాను· అధ్యక్షా, రూల్ పొజిషన్ గురించి విద్యాసాగరరావుగారు తమరి దృష్టికి తీసుకొని వచ్చారు· ఈ రూల్ పొజిషన్ గురించి మాకు తెలియంది కాదు· మేము చాలా కాలం నుండి రాష్ట్రం లోనూ, కేంద్రంలోనూ అధికారంలోను ప్రతిపక్షంలోనూ ఉన్నాం· అందువల్ల ఇది మా కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయాలు· వారికి కేంద్రం నుండి కాని ఇంకొక దగ్గరి నుండి కాని డెమక్రటిక్ పద్ధతిలో కాని ఎన్నికలు జరుపవలసిన అవసరం లేదు· ఎందుకంటే గతంలో ఆరు మంది సభ్యులుంటే ఇప్పుడు ముగ్గురు సభ్యులకు ఆయన ఏకైక నాయకుడు· కాని మాకు ఉన్న 26 మంది సభ్యుల్లో 26 మంది కూడ నాయకులు కాదగ్గ అర్హతలు, అనుభవాలు ఉన్నవాళ్లు ఉన్నారు· అందువల్ల మాకు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంది ···

(బి·జె·పి· గౌరవసభ్యులు శ్రీ పి· రామస్వామి నుండి అభ్యంతరం)

కాబట్టి అధ్యక్షా, ఇది మా పార్టీ వ్యవహారం ···

శ్రీ బి· బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, 5 సంవత్సరాల్లో ముగ్గురు ముఖ్య మంత్రులను మార్చుకొన్నారు· అది వాళ్ల గొప్పతనం· వారిలాగా కాదు ఢిల్లీ నుండి నాయకుడు ఎన్నికోవడానికి· మేమెవరం ఢిల్లీ నుండి నామినేట్ కాబడలేదు·

శ్రీ ఎం· కోదండరెడ్డి:- మేము ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తాం· ప్రజల అభిమానాన్ని గౌరవించేవాళ్లం· మమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోమని ప్రజలు తీర్పు ఇచ్చారు· ఆ తీర్పు ప్రకారం మా బాధ్యతలు మేము నిర్వహిస్తాం· రూల్ పొజిషన్ గురించి గౌరవ శాసనసభ్యులు విద్యాసాగరరావు మీ దృష్టికి తీసుకొని రావడం సమంజసమే అయినా, వారు చెప్పిన రూల్ పొజిషన్ గురించి మేము బాగా తెలిసినవాళ్లమే· మాకు అన్ని విషయాలు తెలుసు· మా పార్టీ నాయకుని ఎన్నిక జరుగుతుంది· కాని ఒక్క మాట అధ్యక్షా ··· మా పార్టీ తరఫున జనార్ధన్‌రెడ్డిగారు ఒక అంశం గురించి లేవనెత్తారు· ముఖ్యమంత్రి కొన్న ఇంటి స్థలం గురించి పత్రికల్లో వచ్చిన విషయాలు గురించి, డాక్యుమెంట్స్ గురించి అడిగారు ·····

**Mr. Speaker:-** That is a different issue. I have already spelt out my opinion. Papers have been received by me. They are with me. I will look into the matter.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- శాసనసభ్యుడిగా తనకు (శ్రీ పి. జనార్థనరెడ్డి) ఉన్న అధికారాన్ని ఉపయోగించి మీ ద్వారా ఒక విషయాన్ని సభ దృష్టికి ఆయన తీసుకొని వచ్చారు...

Mr. Speaker:- There are two issues. The first point is over. Another point is with regard to the issue raised by the Hon'ble Member Sri Vidyasagar Rao. Better you react on that and resume your seat so that we can take up the rest of the business.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నా అభిప్రాయాన్ని చెప్పనీయండి. మేము సక్రమంగా మా బాధ్యతలు నిర్వహిస్తాం. దాంట్లో ఏ మాత్రం అనుమానం లేదు. ఉండవలసిన అవసరం లేదు.

(Interruptions)

Mr. Speaker:- So far, we have not received any communication from the Congress Party that so and so Member is elected their Leader. Being Members, they are entitled to express their opinion and we are allowing it. If any information is funished by them, we will take necessary action.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, a point of order has to be raised in relation to the business before the House at that moment.

Sri Ch. Vidyasagar Rao:- The point of order has already been allowed by the Hon'ble Speaker.

Sri P. Ashok Gajapathi Raju:- I did not obstruct him and I hope other Hon'ble Members also will not obstruct me.

Sri Ch. Vidyasagar Rao:- Sir, you have already allowed the point of order.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the Hon'ble Member has raised the point of order. It is true that the provisions are very much there.

Sri P. Ashok Gajapathi Raju:- Our Whip is also finding it difficult to go ahead with the floor coordination. We all know and they also know about it. Sri Kodanda Reddy and not know what happened in the informal Business Advisory Committee meeting. We cannot have the formal Business Advisory Committee because the Congress Party did not elect its leader to coordinate on the floor. My request to the Hon'ble Members is that let us not waste the time of the House by raising such issues. Let us go according to the agenda.

Sri M. Shashidhar Reddy:- Sir, before you go on with the business ....

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- నా ప్రశ్నేమిటంటే ....

Mr. Speaker:- Seating arrangement will be made in a day or two. People are on the job. It is not due to them. We are adjusting.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నాకు నమ్మకం ఉంది వాళ్ళ లీడర్ ఎన్నికకాదని ..

(సభలో నవ్వులు)

మాకైనా సీట్లు అలాట్ చెయ్యండి.

Mr. Speaker:- Most probably by tomorrow seating arrangement will be made. There will not be any problem.

Sri M. Shashidhar Reddy:- Sir, this is concerning the oath taken by some of the Hon'ble Members. I want a clarification from the Chair. It is very clearly specified that a Member has to swear either in the name of God or solemnly affirm....

Mr. Speaker:- Either way it can be done.

Sri M. Shashidhar Reddy:- Some Members have taken oath in some other form. I would like to know whether that will entitle them to be the Member of this House.

Sri P. Ashok Gajapathi Raju:- The Hon'ble Member could have chosen to raise this issue at that point of time

Mr. Speaker:- The basic idea behind the Constitution is that a Member should take oath. In whatever form he takes it left to him.

Sri M. Sashidhar Reddy:- It is very clearly mentioned in the proforma that it should be either in the name of God or there should be a solemn affirmation. There has been a deviation made from the above and this may become a precedent.

Mr. Speaker:- Once a Member has taken oath, there is no question of deviation.

Sri M. Sashidhar Reddy:- Sir, the point to be clarified is, whether he is deemed to have taken oath or not.

గవర్నరు ప్రసంగమునకు ధన్యవాదములు తెలిపే ప్రతిపాదనపై చర్చ:

Sri K. Chandrasekhar Rao:- Sir, I beg to move that an Address be presented to the Governor as follows:-

"That the Members of the Tenth Andhra Pradesh Legislative Assembly assembled in the First Session are deeply grateful to the Governor for the address which he has been pleased to deliver to the Legislative Assembly on 12th January, 1995."

Mr. Speaker:- Motion moved.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు (సిద్దిపేట):- రాష్ట్ర 10వ శాసనసభ తొలి సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించినటువంటి మన రాష్ట్ర గవర్నర్ మాన్యశ్రీ కృష్ణకాంత్‌గారికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని నేను ప్రతిపాదిస్తున్నాను. సహచర శాసనసభ్యులందరూ కూడ నా యొక్క ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

ఇటీవల జరిగినటువంటి ఎన్నికలలో అనితరసాధ్యమైన రీతిలో మన రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఎన్నడూ కూడ లేని విధంగా అఖండమైన విజయాన్ని సాధించిన తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్ర పేద వర్గాల ప్రజల కోసం, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజల సర్వతోముఖాభివృద్ధి కోసం చేపట్టబోయేటటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను స్థూలంగా గవర్నర్‌గారు తమ ప్రసంగంలో చాల చక్కగా వివరించాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఎన్నికలలో ప్రజలు స్పందించిన తీరుతెన్నుల గురించి కూడా గవర్నరుగారు చాలా స్పష్టంగా తమ ప్రసంగంలో ఉటంకించారు. 1983-89 సంవత్సరాల మధ్య పని చేసిన ప్రభుత్వం యొక్క విధానాల పట్ల ప్రజలు చాలా ప్రగాఢంగా విశ్వాసం చూపినట్లు గవర్నరుగారు తమ ప్రసంగంలో ఉటంకించడం జరిగింది. ఈ మాట నూటికి నూరు పాళ్లూ నిజమని నేను మనవిచేస్తున్నాను. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 35 సంవత్సరాల పాటు మకుటం లేని మహారాజుగా వెలుగొంది, తెలుగు ప్రజలచే గొప్ప కళాకారుడిగా ఆదరించ బడి, ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిన శ్రీ ఎన్.టి. రామారావుగారు 1982లో ఆనాటి అవసరాల దృష్ట్యా రాష్ట్ర రాజకీయంలో ప్రవేశించిన విషయం సభవారికి తెలుసు. ఆనాడు ఎన్.టి. రామారావుగారు రాజకీయ రంగ ప్రవేశం చేశాక, తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న అరాచక రాజకీయ విధానాన్ని రాష్ట్రం నలుమూలలూ పర్యటించి, తన గంభీర ప్రసంగాలతో చీల్చి చెండాడిన విషయం మనందరకూ తెలుసు. ఆయన ఉపన్యాసాల ద్వారా, ఆయన కలిగించిన చైతన్యం ద్వారా ప్రభావితులైన ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ పెద్ద ఎత్తున ఎన్.టి. రామారావుగారికి నీరాజనాలు పట్టి, బ్రహ్మరథం పట్టి కేవలం 9 నెలలలోనే గతంలో ఎవరూ సాధించనివిధంగా అత్యధిక మెజారిటీ సాధించి 1983లో గెలిపించిన తదుపరి, వారి దీవెనలతో ఆయన ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన విషయం మనకు తెలుసు. ఎన్నికలలో ప్రజలకు చేసిన వాగ్దానాలను తనదైన శైలిలో చక్కగా అమలు చేస్తున్న ఎన్.టి.ఆర్. ప్రభుత్వాన్ని కేవలం 18 నెలల పాటు మాత్రమే కొనసాగించి, తమ కుటిల రాజకీయంతో వెన్నుపోటు, విద్రోహ చర్యల ద్వారా, కేంద్రంలో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం యొక్క ప్రోత్సాహంతో కూలదోసిన సంగతి మనందరకూ తెలుసు. ఆనాడు ఎన్.టి. రామారావుగారు ప్రజాసామ్య పరిరక్షణ కోసం ఉద్యమం ప్రారంభించి, సింహ గర్జన చేసి ఆనాటి కుటిల రాజకీయాన్ని యావద్భారత దేశానికే కాక యావత్ ప్రపంచం ముందు పెట్టి, బట్టబయలు చేసిన విషయం అందరికీ తెలుసునని మనవిచేస్తున్నాను. ఆనాడు ప్రళయ భీకరంగా ప్రజలు ప్రజాసామ్య పరిరక్షణకు పోరాడిన అనంతరం కేవలం ఒక నెల రోజులలో కేంద్రప్రభుత్వ కుటిల రాజకీయం ప్రజాశక్తి విజృంభణ ముందు తల వంచక తప్పలేదు. కేవలం నెల రోజులలో ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి మనందరకూ తెలుసునని మనవిచేస్తున్నాను. కుటిల రాజకీయానికి ఆలవాలమైన ఆనాటి శాసనసభను రద్దుపరచి మళ్లీ తాజాగా ప్రజల తీర్పు కోరి, 1985 మార్చిలో మరల ప్రజల దీవెనలతో, ఎన్.టి. రామారావుగారి నాయకత్వంలో తెలుగుదేశ ప్రభుత్వం ఏర్పడ్డ విధానం మనందరకూ తెలుసు. ఆనాడు కేంద్రంలో వున్న కాంగ్రెసు ప్రభుత్వం ఎన్.టి.ఆర్. ప్రభుత్వానికి ఎన్ని అటంకాలు కల్పించి, అననుకూలంగా ప్రవర్తించినా, కర్తవ్యనిష్ఠతో, క్రమశిక్షణతో ప్రజలకు యిచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటూ, ఈ రాష్ట్రాన్ని

సర్వతోముఖాభివృద్ధి చేయడం, రాష్ట్రంలో వున్న బడుగు, పేద వర్గాలను అభివృద్ధి పరచడంవంటి కార్యక్రమాలతో ఎన్.టి.ఆర్. పరిపాలన కొనసాగిన విషయం ప్రజలకు తెలుసు. ఆనాడు జరిగిన కొన్ని కార్యక్రమాల వివరాలు రేఖామాత్రంగా సభ ముందు ఉంచ డానికి ప్రయత్నం చేస్తాను.

కేంద్రప్రభుత్వం వారిచ్చిన శ్టాటిస్టిక్సు ప్రకాం మొట్టమొదటి పంచవర్షప్రణాళిక అమలు జరుగుతున్న కాలంలో ఈ దేశంలో మన ఆంధ్రప్రదేశ్ స్థానం 'పెర్ క్యాపిటా లే అవుట్' ప్రకారం 9 వదిగా వుండేది. ఆ తరువాత ఘనత వహించిన కాంగ్రెసు పార్టీ పుణ్యమా అని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చే లోగా ఆ స్థానం కాస్తా 13కు పడిపోయింది. 1983వ సంవత్సరం నుంచి 1989 వరకు ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు తిరిగి 9వ స్థానానికి వచ్చింది. ఇవి కేంద్ర ప్రభుత్వం యిచ్చిన గణాంక వివరాలలో వున్నవేనని మనవిచేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన 1982-83 సంవత్సరంలో ఈ రాష్ట్రం యొక్క వార్షిక ప్రణాళిక కేవలం రూ. 1639 కోట్లుగా వుండేది పటుతరమైన దీక్షతో, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, కేంద్రం నుంచి సహకారం లేకపోయినా తగు వనరులను సమీకరించుకుంటూ 6 సంవత్సరాల కాలంలో రూ.4,861.50 కోట్లకు ఈ వార్షిక ప్రణాళికను పెంపొందించుకోవడం జరిగిందని చాలా మంది సభ్యులకు తెలుసునని మనవిచేస్తున్నాను. అంటే కాంగ్రెసు వారి కాలంలో జరిగిన అభివృద్ధి కంటే యిది 3 రెట్లు ఎక్కువగా గణనీయమైన పెరుగుదలను సూచిస్తున్నది. రాష్ట్రం యొక్క అభివృద్ధిని కాంక్షించి, అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన తెలుగుదేశం పార్టీకి మంచి పేరు వస్తుందనే దురుద్దేశంతో, వివక్షతతో కేంద్రంలో వున్న ఆనాటి ప్రభుత్వం ఏ ఒక్క ప్రాజెక్టుకు క్లియరెన్సు యివ్వని విషయం. తెలుసు. రాయలసీమ ప్రజలకు వరప్రసాదమైన కృష్ణా జలాల మళ్లింపు ద్వారా తెలుగుగంగ ప్రాజెక్టుకు ఎన్నో అడ్డంకులు కల్పించి, అనుమతి యివ్వకపోయినా కూడా, యిది మా హక్కు అని, చేసి తీరుతామని, సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని, ఆనాటి శ్రీ ఎమ్.జి. రామచంద్రన్‌గారి సహకారంతో తెలుగుగంగ పేరుతో ప్రాజెక్టును ప్రారంభించిన విషయం రాష్ట్ర ప్రజానీకం మరచిపోరు. కాంగ్రెసు పార్టీవారు చెప్పారు, వెంగళరావుగారు — తెలుగుగంగ ఎన్.టి.ఆర్. ప్రారంభించినది కాదని, మేమే చేశామని ఆయన అన్నారు. కాని ఎన్.టి.ఆర్. గారు రాజ్యానికి వచ్చాక కేంద్రప్రభుత్వం నుంచి ఆమోదం లభించలేదు. ఈ విధంగా ద్వంద్వ వైఖరి ప్రదర్శించినా ఎన్.టి.ఆర్. నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మడమ తిప్పని విధానంతో తెలుగుగంగ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టి, కేంద్రప్రభుత్వం నుంచి రావలసిన అనుమతి కోసం వేచిచూడకుండా పనులను ప్రారంభించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని మనవిచేస్తున్నాను. అదే విధంగా పెండింగు ప్రాజెక్టుల సాధన కోసం ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం ఎన్.టి.ఆర్.గారి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రదర్శించిన అభినివేశం, పోరాట పటిమను ప్రజలు ఎప్పటికీ మరచిపోరని మనవిచేస్తున్నాను. భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా ఎన్.టి.ఆర్. గారి నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు,రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు, జిల్లా పరిషత్తు ఛైయిర్మన్‌లు, మండలాధ్యక్షులు అందరూ దేశ రాజధాని ఢిల్లీ వరకు ప్రయాణించి ఆనాటి ప్రధాని రాజీవ్‌గాంధీగారి ముందు ధర్నా,

బ్లైటాయింపు జరిపి, లారీ చార్జి జరిపినప్పటికి, పెండింగు ప్రాజెక్టుల అనుమతి కోసం, ప్రజలకు న్యాయం కోసం, ఆనాడు పోరాడిన విషయం ఈ సభ, ఈ రాష్ట్రం మరచిపోదని మనవిచేస్తున్నాను. చారిత్రాత్మకమైన సన్నివేశాన్ని సృష్టించి, తనదైన శైలిలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కొసం ఎన్.టి. రామారావుగారి కీర్తి కిరీటంలో కలికితురాయిగా నిలవక తప్పదని సభవారికి మనవిచేస్తున్నాను. 1983–89 సంవత్సరాల మధ్య అన్ని రంగాలలోనూ కూడా ప్రభుత్వం చాలా అభివృద్ధిని సాధించిందని మనవిచేస్తున్నాను. ఆ అభివృద్ధి యొక్క స్పందనే యిటీవల జరిగిన డిసెంబరు ఎన్నికలలో ప్రజలు గుర్తించారని గవర్నరుగారు చాలా చక్కగా సరైన పద్ధతిలో చెప్పారని మనవిచేస్తున్నాను. బలహీన వర్గాల గృహనిర్మాణం గురించి చెప్పాలంటే ఎన్.టి. రామారావుగారు ఈ రాష్ట్రంలో అధికారానికి రాకమునుపు 35 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్‌పార్టీ బడుగు, బలహీన, పేదవర్గాలను దగా చేసింది తప్ప ఇండ్లు సరైన విధంగా నిర్మించి ఇవ్వలేదని మనవిచేస్తున్నాను బలహీనవర్గాలకు గృహనిర్మాణం పథకం అభివృద్ధి చెందింది కేవలం ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారి నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే ప్రారంభం అయిందని నిర్ద్వందంగా మనవిచేస్తున్నాను. ఇంతకుముందు ఎన్.టి. రామారావుగారు రాకముందు హరిజనులకు గిరిజనులకు మీకు ఇండ్ల స్థలాలు ఇస్తాము, ఇండ్లు కట్టి ఇస్తాము అని మోసపూరిత వాగ్దానాలు చేస్తూ కేవలం 200 రూపాయలు ఇచ్చి, బియ్యం బస్తా ఇచ్చి ఇల్లు అయిందని చెప్పారు. కేవలం రెండు వందల రూపాయలతో, ఒక బస్తాబియ్యంతో ఇల్లు ఎట్లా పూర్తి అవుతుందో ఆలోచించమని మనవి చేస్తున్నాను. ఇది ఏ విధమయిన సామాజిక సంక్షేమమో ఆలోచించమని కోరుతున్నాను. 1983 సంవత్సరంలో ఎన్.టి. రామారావుగారి హయాంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇటువంటి అన్యాయాలు పేదప్రజలకు జరగడానికి వీలులేదని, ఖచ్చితమయిన విధంగా వెయ్యిమందికి కాకుంటే వంద మందికయినా ఫరవాలేదు, కట్టిన ఇండ్లు పక్కాగా కట్టి ఇస్తే వారు పిల్లా పాపలతో సుఖంగా వుంటారనే ఉద్దేశ్యంతో, ఎన్ని కోట్లు ఖర్చయినా ఫరవాలేదు అనే వుద్దేశ్యంతో ఈ పథకాన్ని చేపట్టిన సంగతి మీకు తెలుసు. మరి 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నిర్మించిన ఇండ్లు కేవలం 46,630 అవి కూడా సెమీ పక్కా ఇండ్లు మాత్రమే అని మనవిచేస్తున్నాను. శ్రీ ఎన్.టి. రామా రావుగారు కర్తవ్యనిష్ఠతో, దృఢదీక్షతో, ప్రజల సంక్షేమం జరగాలనే పట్టుదలతో 83 నుండి 89 వరకు పరిపాలన చేసిన ఆరున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో 11 లక్షల 75 వేల 271 ఇండ్ల నిర్మాణం చేపట్టి, ఇందులో 9 లక్షల 58 వేల 943 ఇండ్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన గృహనిర్మాణ శాఖమంత్రి శ్రీ పి. జనార్ధనరెడ్డిగారు అందించిన లెక్కలలో పొందుపరిచారు. అంటే మిగిలిన రెండు లక్షల ఇండ్లు తెలుగుదేశం ప్రభుత్వం సదుద్దేశ్యంతో మొదలుపెట్టినా 1989 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయింది కాబట్టి, ఇవి వారు ప్రతిపాదించిన పథకం కాబట్టి, మన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి దీనిని తుంగలో తొక్కాలనే దురు ద్దేశ్యంతో ఆనాటి ప్రభుత్వం ఆ రెండు లక్షల ఇండ్లను క్యాన్సిల్ చేసిన విషయం మనం ఎవరం మరచిపోలేమని మనవిచేస్తున్నాను. ఇది కాంగ్రెస్‌వారు అధికారపూర్వకంగా ఇచ్చిన

లెక్కలు. ఇందులో ప్రజలు నివసిస్తున్న విషయం సత్యం. అది ఎవరూ కాదనలేరని మనవి చేస్తున్నాను.

ఇక కిలో రెండు రూపాయల బియ్యం పథకం. ఈ పథకం మీద తెలుగుదేశం పార్టీ నాయకులు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారికి స్పష్టమైన ఆలోచన, అవగాహన ఉందని మనవిచేస్తున్నాను. దీనికి చాలా పెద్ద కథ వుంది. చెబితే భారతమంత అవుతుంది. 1982లో ఎన్.టి. రామారావుగారు మొట్టమొదటిసారిగా తెలుగుదేశం పార్టీ స్థాపించి నప్పుడు, ఎన్ని దీర్ఘకాలిక ప్రాజెక్టులు చేపట్టినా, ఎన్ని గొప్ప పనులు చేసినా, ఇంకా రాష్ట్రంలో పేదప్రజలు ఆకలితో వుండడం సమంజసం కాదని, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలతో ఎన్నుకోబడిన ప్రభుత్వం, ప్రజలు ఆకలితో వుంటే చూడడం ధర్మం కాదనే ఉద్దేశ్యంతో ఎన్ని వందల వేల కోట్లు ఖర్చయినా, నా పార్టీ అధికారంలోకి వస్తే రెండు రూపాయలకు కిలో బియ్యం అర్హులయిన వారందరికీ ఇస్తామని రామారావుగారు పార్టీ పెట్టగానే వారి విధానంగా ప్రకటించారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో కోన ప్రభాకర రావుగారు ఆర్థిక శాఖామంత్రిగా వుండేవారు. దీనికి ఆరువేల కోట్ల రూపాయలు కావాలి, ఎక్కడినుండి తెస్తారు, ఈ బియ్యం పథకం ఎవ్వరూ ఇవ్వలేరని ఆయన, రామారావుగారు ప్రకటించిన పథకాన్ని హేళన చేశారు. ఎగతాళి చేశారు. తరువాత అప్పుడు వున్న ముఖ్య మంత్రి మారిపోయి కోట్ల విజయభాస్కరరెడ్డిగారు నాలుగో ముఖ్యమంత్రిగానో, 5వ ముఖ్యమంత్రిగానో వచ్చారు. ఆర్థికమంత్రిగారు చెప్పిన లెక్కలు ఎక్కడికిపోయాయో తెలియదు గానీ రామారావుగారు ఇచ్చినదానికి ఎక్కువగా మేము ఇస్తాము కేవలం రు.1.90 పైసలకే కిలో బియ్యం ఇస్తామని విజయభాస్కరరెడ్డిగారు ప్రకటించారు. ఇది చిత్తశుద్ధితో ప్రకటించింది కాదు. రామారావుగారు తెలుగుదేశం పార్టీ ప్రచార నిమిత్తం రాష్ట్రంలో ఏ తాలూకాకు వెళ్లినా, ఏ మారుమూల ప్రాంతాలకు వెళ్లినా, లక్షల సంఖ్యలో ప్రజలు నీరాజనం పడుతూ, ఆయన బహిరంగ సభలు బ్రహ్మాండంగా విజయవంతం అవుతుంటే, రాజకీయ సంకుచిత ధోరణితో 1.90 లకు కిలో బియ్యం ఇచ్చారుగానీ రాష్ట్ర ప్రజల మీద ప్రేమ ఉండి కాదని మనవిచేస్తున్నాను. ఇంత నయవంచన చేసినా, ప్రజలు వాస్తవం గుర్తించి అన్నగారికి, రామారావుగారికి అధికారం అప్పగించడం జరిగింది. సుమారు మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి ఎన్.టి. రామారావుగారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ, అధికారం కోల్పోయేవరకూ నిరంతరాయంగా, చాలా పకడ్ బందీగా, ఖచ్చితంగా కుటుంబానికి 25 కిలోల వంతున ప్రతిమాసం ఈ సబ్సిడీ బియ్యాన్ని సరఫరా చేసిన విషయం రాష్ట్ర ప్రజలు మర్చిపోరని మనవిచేస్తున్నాను. ఇది చారిత్రక సత్యం. ఇంకా దీని వివరాలు వున్నాయి. అవి చెప్పాలంటే చాలా బాధగా వుంది. కాంగ్రెసు వారు ఎన్నికల ప్రణాళికలో 89 శాసనసభ ఎన్నికలలో ఈ రెండు రూపాయలకు కిలో బియ్యం యాథాతథంగా కొనసాగిస్తామని లిఖితపూర్వకంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికలు అయిన తరువాత ఓడదాటేవరకు ఓడ మల్లన్న, ఓడదాటిన తరువాత బోడిమల్లన్న చందంగా ప్రజలను మోసగించి, ఆ పథకాన్ని నానా విధాలుగా కుళ్లబొడిచి, బియ్యం ధరను పెంచి ప్రజలపై పెనుభారాన్ని మోపారు. ఇందుకు తగిన ఫలితం వారు అనుభవిస్తున్నారు. ఇంకో హాస్యపూరితమయిన విధానం, ఎన్.టి. రామారావుగారికి ఈ బియ్యం పథకం మీద

స్పష్టమయిన అవగాహన వుంది· డిసెంబరు నెలలోని శాసనసభ ఎన్నికల ముందే రామా రావుగారు ప్రకటించారు· తెలుగుదేశం మళ్ళీ అధికారంలోకి వస్తే తమ పార్టీ విధానంగా రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం పునరుద్ధరించడం జరుగుతుందని వారు ప్రకటించారు· ఆ పథకం జనాకర్షక పథకంగా నిదించిన వారు, చిన్నచూపు చూసినవారు, ఆ పథకాన్ని కుళ్ళ బొడిచిన వారు అధికారం చేతుల్లో వున్నవాడు ప్రజల నోటిదగ్గర కూడు లాక్కున్న పెద్దలు పది కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామని సిగ్గులేకుండా ప్రచారం చేశారు· రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వలేనివారు 10 కిలోల బియ్యం ఉచితంగా ఎట్లా ఇస్తారని ప్రజలు నవ్వారు· నా నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి వెళ్ళినప్పుడు ఒక పెద్దాయన ఒక కథ చెప్పాడు· ఒక గ్రామంలో టైలరు బట్టలు కుడుతున్నారు· అయితే ఆయన సూది మిషన్‌క్రింద పడిపోయింది· అది ఎంత వెతుక్కున్నా కనిపించలేదు· పండగ వచ్చింది బట్టలు కుట్టాల్సిన అవసరం ఉంది· టైలర్‌గారు ఆపదలో చిక్కుకున్నారు· ఏమి చేయాలో పాలుపోక తిరుపతి వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్నారు· నా సూది నాకు దొరికితే నీ పేరిట ప్రజలకు కిలో చక్కెర పంపిణి చేస్తానని· ఇంట్లోనుండి ఆయన భార్య వచ్చి, ఈ కాంగ్రెస్‌రాజ్యంలో కిలో చక్కెరే కావాలంటే 12 రూపాయలు పై మాట అవుతుంది 5 పైసల సూది కోసం కిలో చక్కెర పెట్టడం ఏమిటి నీకు లౌక్యం లేదని అంది· సూది దొరికితే చక్కెర పంచిపెట్టం అది ఎగబెడతాము అని ఆయన సమాధానం చెప్పాడు· 10 కిలోల బియ్యం ఇస్తామని చెప్పి ప్రజల వోట్లు దండుకొని ఎలక్షన్ గండం దాటితే అడిగేవాడు ఉండడని వారు ప్రకటించినప్పటికీ ప్రజలు వేళ్ళ మోసపూరితమయిన మాటలకు లొంగక ఓటమి ఇచ్చారు· నిజాయితీతో, చిత్తశుద్ధితో 83 నుండి 89 వరకు బియ్యం పథకం అందించి సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని రామారావుగారు ఇచ్చిన నినాదం బాటలోనే అందరూ పయనించాలని కోరుతున్నాను· ఇప్పుడయినా కాంగ్రెస్ నాయకులు మోసపూరిత విధానాలను విడనాడి ఆత్మ పరిశీలన చేసుకోవాలని వారికి మనవి చేస్తున్నాను· తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రంలో అధికారానికి రాకముందు ఎవరూ ఏనాడు ఊహించని విధంగా ఇప్పుడు పేదప్రజల సంక్షేమం విస్తృతంగా చేపట్టడం జరిగింది·

10·40 ఉ· భర్త చనిపోయిన స్త్రీలు ఉంటే వారి ఆలన పాలన ఉండవచ్చు, లేకపోవచ్చు అనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో 4 వేల 500 మంది స్త్రీలకు తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్లు ఇచ్చి వారిని ఆదుకుందని గౌరవనీయ శాసనసభ్యులందరికీ తెలుసునని మనవిచేస్తున్నాను· రెక్కలు మూలన పడి, వయసు మీద పడి, పని చేసుకోలేని స్థితిలో ఉన్న 6·3 లక్షల మంది వృద్ధ వ్యవసాయ కార్మికులకు ఆనాడు పెన్షన్ ఇచ్చి, తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకున్న విషయం ఈనాడు సభలోని సభ్యులందరికీ తెలుసునని మనవిచేస్తున్నాను·

ఇక మంచినీటి విషయానికి వస్తే, ఎన్·టి·ఆర్·గారు అధికారంలోకి రాకముందు కొన్ని కిలోమీటర్లకు కిలోమీటర్లు దూరం నడిచి బిందెలు చేతపట్టుకుని వెళ్ళి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉండేది· ఎన్·టి·ఆర్·గారు తెలుగుదేశం పార్టీ పెట్టిన తరువాత, తమ పార్టీ అధికారంలోకి వస్తే, ఆడపడుచులకు ఈ దుస్థితి లేకుండా, తప్పకుండా మంచి నీటి సమస్యను పరిష్కరిస్తామని వాగ్దానం చేసి, వారు

అధికారంలోకి వచ్చిన తరువాత, తాము చేసిన వాగ్దానాన్ని పటిష్టంగా అమలు చేసి, అన్న మాటను నిలబెట్టుకున్న విషయం గౌరవ సభ్యులందరికీ తెలుసునని మనవిచేస్తున్నాను. 1983లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టక మునుపు ఈ రాష్ట్రంలో కేవలం 25,000 మంచినీటి బోర్ బావులు ఉండేవి. ఆరున్నరు సంవత్సరాల ఎన్.టి.ఆర్.గారి పరిపాలనలో, ఈ రాష్ట్రంలో రు. 126 కోట్లు పైచిలుకు ఖర్చు చేసి సుమారు ఒక లక్ష పైచిలుకు మంచి నీటి బోర్ బావులు నిర్మించిన విషయం సభ్యులందరికీ తెలుసునని ఈ ఘనత ఎన్.టి.ఆర్.గారిదేనని మనవిచేస్తున్నాను.

ఘనత వహించిన కాంగ్రెసు వారి 35 సంవత్సరాల పరిపాలనలో, ఈ రాష్ట్రంలో అనేక సమస్యాత్మక గ్రామాలు ఉన్నప్పటికీ, కేవలం 5,698 గ్రామాలలో మాత్రమే, 1983 వరకు, రక్షిత మంచినీటి పథకాలు ఉండేవి. 1983 నుంచి 1989 వరకు ఈ రాష్ట్రంలో ఎవరూ ఊహించని విధంగా ఈ రాష్ట్రం యొక్క సత్వర, సమగ్రాభివృద్ధిని కాంక్షించిన ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం 19,448 గ్రామాలలో రక్షిత మంచి నీటి పథకాలు నెలకొల్పిన విషయం గౌరవ సభ్యులకు తెలుసు. ఆ ఘనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో స్పష్టంగా లిఖించబడి ఉంది. ఇది తెలుగుదేశం ప్రభుత్వం 1983 నుంచి 1989 వరకు సాధించిన చారిత్రాత్మకమైన రికార్డుగా మనవిచేస్తున్నాను. ఇటువంటి కార్యక్రమాలు అనేకం చేయడమే కాకుండా, ఆనాడు రైతాంగానికి లాభం చేయాలని అనేక కార్యక్రమాలు చేయడం విషయం కూడా మీకు అందరికీ తెలుసునని మనవిచేస్తున్నాను. పేద ప్రజల కోసం జనతా వస్త్రాలు ప్రవేశ పెట్టిన సంగతి మీ అందరికీ తెలుసు. వ్యవసాయ రంగానికి విద్యుచ్ఛక్తి సంవత్సరానికి ఒక హార్స్ పవర్‌కు రు. 50/-ల చొప్పున ఆనాడు వ్యవసాయ రంగానికి సరఫరా చేసిన విధానం మీకు తెలుసు. ఆనాడు ఎన్.టి.ఆర్.గారి హయాంలో హెచ్.టి. కోత విధించాము కాని రైతాంగం యొక్క పొలాలు ఏనాడూ ఎండనియలేదనే విషయాన్ని మనవిచేస్తున్నాను. రోజుకు 13 గంటలు వ్యవసాయ రంగానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తామని వాగ్దానం చేసి, ఆ మాటకు కట్టుబడి అదే విధంగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోల్పోయే హెచ్.టి. రంగానికి అవసరమైతే కోత విధించాము కాని, రైతుల పొలాలను తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏనాడూ ఎండిపోనియలేదనే విషయం రాష్ట్ర రైతాంగానికి, ఈనాడు శాసనసభలో ఉన్న సభ్యులందరికీ కూడా తెలుసునని మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఎన్.టి.ఆర్.గారి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కరెంటు కావాలంటే, పేద రైతు రు. 3,000/- కాని, రు. 2,000/- కాని లంచం ఇస్తేనే కాని, కరెంటు వచ్చేది కాదు. ఎన్.టి.ఆర్.గారి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో కేవలం సంవత్సరానికి 25,000 గా ఉన్న వ్యవసాయ విద్యుచ్ఛక్తి కనెక్షన్ల టార్గెట్‌ను లక్ష కనెక్షన్లకు పెంచి, తెలుగుదేశం పరిపాలనలో 5 లక్షల పైచిలుకు రైతులకు వ్యవసాయ విద్యుచ్ఛక్తి కనెక్షన్లు సమకూర్చిన ఘనత కూడా ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వానిదేనని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఇక సింగిల్ విండో సిస్టమ్. ఇది రైతులకు పరపతి సౌకర్యం కల్పించే ఒక సమగ్రమైన విధానం. ఆనాడు షార్ట్‌టెరమ్ లోన్స్ ఒక దగ్గర, లాంగ్ టెరమ్ లోన్స్ ఒక దగ్గర, ఎక్కే గుమ్మం, దిగే గుమ్మం అనే పరిస్థితిలో రైతుల పరిస్థితి చాలా దీనంగా ఉండేది-రెంటినీ ఒక దగ్గర చేర్చి, ఏక గవాక్ష విధానం ప్రవేశపెట్టి, రైతాంగానికి సహాయ పడిన విషయం మీకందరికీ తెలుసు, ఈ ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి చెందుతుందనే సంగతి కూడా మీకందరికీ తెలుసు. ఇక సహకార ఎన్నికలలో కూడా రాజకీయాలు చోటు చేసుకుని, చాలా దౌర్భాగ్యపూరితమైన వాతావరణం నెలకొంటూ ఉండేది. అటువంటి విధానాన్ని నిర్మూలించడం కోసం సింగిల్ విండోకు ప్రత్యక్ష పద్ధతిన ఎన్నికలు ప్రవేశ పెట్టిన ఘనత కూడా ఎన్.టి.ఆర్.గారికే దక్కుతుంది. ఆనాడు సహకార ఋణాలు తీసుకున్న రైతులకు ఋణాల మీద మోపబడ్డ వడ్డీ పెను భారంగా పరిణమించిన నేపథ్యంలో సహకార ఋణాల మీద వడ్డీ మాఫ్ చేసిన సంగతి గౌరవ సభ్యులందరికీ తెలుసు. అదేవిధంగా సహకార ఋణాలు తీసుకున్న రైతులు సకాలంలో తిరిగి ఋణాలు చెల్లించిన వారికి వడ్డీలో ఐదున్నర శాతం రాయితీని తెలుగుదేశం ప్రభుత్వం కల్పించింది. ఆ ఘనత కూడా ఎన్.టి.ఆర్.గారికే దక్కుతుందని ఈ సందర్భంగా సభ వారికి మనవిచేస్తున్నాను. అంతే కాకుండా ఆ ఎన్నికలను కూడా క్రమబద్ధీకరించడం జరిగింది. అన్ని సంస్థలకు ఐదు సంవత్సరాల కొకసారి ఎన్నికలు జరుగుతుండగా, సహకార రంగానికి మాత్రం 3 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలెందుకనే ఉద్దేశ్యంతో, సహకార రంగాలకు కూడా 'టెరమ్' 5 సంవత్సరా లకు పెంచిన ఘనత ఎన్.టి.ఆర్.గారిదేనని గౌరవ సభ్యులందరికీ కూడా తెలుసు.

ప్రజల ముందుకు పరిపాలన తీసుకుపోవాలనే సదుద్దేశ్యంతో మాండలిక విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. తమ ప్రాంతాల నుండి దూర ప్రాంతాలకు పేద ప్రజలు రాలేరు, కాబట్టి నిరుపేద ప్రజల ముంగిట్లోకి ప్రభుత్వమే పోయి, తలుపు తట్టి, వారి సమస్యలు పరిష్కరించే ఉద్వేగపూరితమైన వాతావరణం రావాలని – షేర్‌షా కాలంలో ఈ తాలూకా వ్యవస్థ ఏర్పడింది, దానిని తీసివేయడం మంచిది కాదని ఆనాడు ఎందరో భయపెట్టినా కూడా దానికి వెరవకుండా మాండలిక రాజ్యాంగ వ్యవస్థ తెస్తామని తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన స్ఫూర్తితో, దీవెనలతో ప్రజల సంక్షేమం కోసం, ప్రజల ముంగిట్లోకి పరిపాలన తీసుకు పోవడం కోసం రాష్ట్రంలో 1104 మండలాలు ఏర్పాటు చేసి, వాటికి ఎన్నికలు జరిపించి సుభిక్షంగా పరిపాలించిన విషయం ఎవరూ మరువలేరు.

ఎన్.టి.ఆర్.గారు ఈ రాష్ట్రంలో పార్టీ స్థాపించక ముందు ఏనాడూ ఎవరూ ఊహించని మంచి కార్యక్రమాలనూ, మహిళా సంక్షేమ కార్యక్రమాలనూ ఆనాడు తెలుగు దేశం ప్రభుత్వం చేపట్టిన విషయం మీకు తెలుసు. ఆస్థిలో మహిళలకు సమాన హక్కు కల్పించాలని దేశంలోనే ప్రప్రథమంగా ఎన్.టి.ఆర్.గారి నాయకత్వంలో ఆనాడు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ తీర్మానం చేసిన సంగతి కూడా మనకందరకూ తెలుసు. అదే విధంగా ప్రభుత్వోద్యోగాలలో మహిళలకు 30 శాతం రిజర్వేషన్ను కల్పించినది గౌరవనీయులైన ఎన్.టి.ఆర్.గారేనని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. స్థానిక సంస్థలలో, ప్రప్రథమంగా ఈ ఆంధ్ర రాష్ట్రంలో మహిళలకు 9 శాతం రిజర్వేషను కల్పించిన ఘనత

కూడా గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ఎన్.టి.ఆర్. గారికే దక్కుతుందని ఈ సందర్భంగా ఒకసారి గుర్తు చేస్తున్నాను. అదేవిధంగా మహిళల యొక్క స్ఫూర్తి పెంపొందించడం కోసం రాష్ట్రంలో పద్మావతి విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానిదేనని మనవిచేస్తున్నాను. మహిళల యొక్క చిరంజీవుల బాలల సంక్షేమం ముఖ్య మంత్రి పట్టించుకొని, ప్రతి జిల్లాలో ఒక బాల, మహిళల ప్రగతి ప్రాంగణాన్ని అనాడు మంత్రిగా పని చేసిన మా సోదరీమణి ప్రతిభా భారతి అధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలోనూ విజయవంతంగా నిర్మించిన ఘనత కూడా అనాడు ముఖ్యమంత్రిగా పని చేసిన ఎన్.టి.ఆర్.గారిది కాదని ఎవరైనా అనగలరా? అని మనవిచేస్తున్నాను.

రాజకీయ పునరావాసం కోసం, ఎన్నికలలో ఓడిపోయిన వారిని అక్కడ నియ మించడం కోసం కాంగ్రెసువారు ప్రభుత్వరంగ సంస్థలను, అన్ని కార్పొరేషన్లూ వాడు కొన్నారు. తరువాత 1983లో ఎన్.టి.ఆర్.గారు అధికారం చేపట్టేనాటికి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలూ కూడా భారీ నష్టాలలో నడుస్తూ ఉండేవి. ఎన్.టి.ఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఉన్న అన్ని కార్పోరేషన్లకూ సమర్థులైన, శక్తివంతులైన వారిని అధ్యక్షులుగా నియమించి, ప్రతి నెలకూ ఒకసారి ముఖ్యమంత్రిగారే స్వయంగా కార్పొరేషన్ల యొక్క స్థితిగతులను సమీక్షించి చక్కటి విధానాలు 6 సంవత్సరాల తెలుగు దేశం ప్రభుత్వం కాలంలో అనుసరించడంవల్ల, మా హయాంలో ఆర్.టి.సి.తో సహా అన్ని కార్పొరేషన్లు లాభాల బాటలో పయనింపచేసిన ఘనత కేవలం ఎన్.టి.ఆర్.గారికే దక్కింది. ఈ రోజు నేను చాలా బాధపడుతూ మనవిచేస్తున్నాను. 1989లో మళ్ళీ కాంగ్రెసు పార్టీ వారి చేతిలోకి అధికారం పోయిన తరువాత వారి ఘనమైన పరిపాలన పుణ్యమా అని, ఈ రోజు రాష్ట్రంలో ఉన్న అన్ని కార్పొరేషన్లూ నష్టాలను చవి చూస్తున్నాయి. ఇది చెప్ప డానికి నేను బాధపడుతున్నాను. సిగ్గుపడుతున్నాను. 1985 నుంచి 1989 వరకూ, 1989 నుంచి 1994 వరకూ నేను శాసనసభ్యునిగా ఉన్నాను, కాంగ్రెసు వారి పరిపాలనలో ఈ సభలో అనేక సందర్భములలో బడ్జెట్ చర్చలలో నేను పాల్గొన్నాను. ఈ విషయం చెప్ప డానికి నేను చాలా బాధపడుతున్నాను.

విద్యారంగంలో కూడా అనాడు ఎన్.టి.ఆర్.గారు ఒక నినాదం ఇచ్చారు. విద్యను అమ్ముకునే దౌర్భాగ్యం ఈ రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, తెలుగు దేశం అధికారంలోకి వస్తే ఆ విద్యను అమ్ముకునే విధానాన్ని రద్దు చేస్తామని ఆయన స్పష్టంగా చెప్పారు. క్యాపిటేషను ఫీజును రద్దు చేస్తామని చెప్పారు. అవి అన్నీ కూడా అమలు చేశాము. ఆశ్రమ పాఠశాలలు ఈనాడు చక్కటి ఫలితాలనిస్తూ, మంచి విద్యార్థు లను ప్రొడ్యూస్ చేస్తున్నాయి. దీనిని ఎవరూ కాదని అనలేరు. ఈ ఆశ్రమ పాఠశాలలను స్థాపించిన ఘనత అనాటి తెలుగుదేశ ప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. 1983కి పూర్వం ఈ రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించి కేవలం 610 హాస్టళ్ళు మాత్రమే ఉండేవి. ఆ తరువాత 1983 నుంచి 1989 వరకూ అంటే 6 సంవత్సరాల కాలంలో పెద్ద ఎత్తున ఆ కార్యక్రమాన్ని విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో 657 హాస్టళ్లను అదనంగా ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశ ప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా

మనవిచేస్తున్నాను. ఆనాడు తెలుగుదేశం హయాంలో 'అర్నింగ్ వైల్ లెర్నింగ్' అనే విధానం ద్వారా వృత్తివిద్యా కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. అదే విధంగా దృశ్య శ్రవణ విద్యా విధానం కూడా ఆనాడు తెలుగుదేశ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని సభవారికి గుర్తు చేస్తున్నాను. 12 సంవత్సరాలలోపు ప్రాథమిక విద్యను అభ్యసించే పేద బడిపిల్లలందరికీ ఉచితంగా బస్సులలో ప్రయాణించే సదుపాయం తెలుగుదేశ ప్రభుత్వం కల్పించింది, అంతే కాకుండా వీరికి ఉచితంగా డ్రెస్సులు, పాఠ్య పుస్తకాలను సరఫరా చేసే విధానం కూడా తెలుగుదేశ ప్రభుత్వ హయాంలోనే అమలు జరపబడ్డాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో మూడు విశ్వ విద్యాలయాలను స్థాపించడమే కాకుండా విద్యా రంగాన్ని గణనీయంగా అభివృద్ధిపరచిన ఘనత ఆనాడు తెలుగుదేశ ప్రభుత్వానిదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గ్రామీణ పారిశుధ్యం క్రింద 35,333 మరుగుదొడ్లను గ్రామీణ ప్రాంతాలలో తొలిసారిగా నిర్మించిన ఘనత ఆనాటి తెలుగుదేశ ప్రభుత్వానిదే అని, 73 371 బయోగ్యాస్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసిన ఘనతకూడా తెలుగుదేశ ప్రభుత్వానిది కాదని ఎవరూ కూడా అనలేరని ఈ సందర్భంగా చెబుతున్నాను. తెలుగు గ్రామీణ క్రాంతి పథకం ప్రవేశపెట్టి రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలో ప్రజలను అభివృద్ధి కార్య క్రమాలలో భాగస్వామ్యలను చేసి అత్యద్భుతంగా మారుమూల ప్రాంతాలను అభివృద్ధి పరచడం కోసం ఆనాడు అమలు జరిపిన విధానం తెలియనిది కాదని చెబుతున్నాను. నీటి పారుదల రంగంలో అనేకనేక ప్రాజెక్టులు తెలుగుదేశ ప్రభుత్వం రూపకల్పన చేసింది. అవి అన్నీ పూర్తి చేయబడి ఈ రాష్ట్రం అంతా సశ్యశ్యామలం కావాలనే ఆకాంక్షతో నాటి ముఖ్య మంత్రి ఎన్.టి. రామారావుగారు వాటిని చేపట్టారు. దానికి తగిన స్థాయిలో ప్రయత్నాలు కూడా చేశారు. కాని దురదృష్టం ఏమంటే ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న ఇందిరా గాంధీ ప్రభుత్వం, రాజీవ్‌గాంధి ప్రభుత్వం, ఏ ఒక్క ప్రాజెక్టుకి అనుమతి ఇవ్వలేదనే విషయం తమకు తెలియనిది కాదని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రానికి చెందిన వ్యక్తి ప్రధానిగా ఉన్నా, నిన్న మొన్నటివరకూ కాంగ్రెస్ పార్టీ ఇక్కడ అధికారంలో ఉన్నా ఈ రోజు వరకూ పెండింగ్ ప్రాజెక్టుల ఫైలు కేంద్ర ప్రభుత్వం దగ్గర మూల్గడం అనేది ఈ కాంగ్రెస్‌వారి ఘనతవహించిన పటుతరమయిన అభివృద్ధి ఆలోచనలకు ఇంతకన్నా తార్కాణం లేదని మనవిచేస్తున్నాను. ఆనాడు పెండింగ్ ప్రాజెక్టుల క్లియరెన్స్ కోసం పార్లమెంట్ సభ్యులు, జిల్లా పరిషత్తు ఛైర్మన్లు అందరూ కూడా ప్రధాని నివాసం ముందు ధర్నా చేశారు మాకు వచ్చే న్యాయం మాకు ఇప్పించండని కోరాము, కానీ అక్కడ లాఠీ దెబ్బలు ఇచ్చారు తప్ప ఒక్క ఫైలు క్లియరెన్స్ చేయలేదని మనవిచేస్తున్నాను. నిన్నకాక మొన్న అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుగారు కేవలం 15 రోజులలో తమకున్న రాజకీయ విజ్ఞత వినియోగించి వంశధార రెండవ స్టేజ్ క్లియరెన్స్‌ని ఒరిస్సా ప్రభుత్వం నుండి సాధించిన ఘనత దక్కించుకున్నారని మనవిచేస్తున్నాను. నీటిపారుదల విషయంలో కృష్ణా జలాల గురించి బచావత్ నినాదంపై అందరికన్నా ఉవ్వెత్తున ఎగిసి నినదించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు కాదని ఎవరూ అనలేరని మనవి చేస్తున్నాను. వారు ముఖ్యమంత్రిగా శాసనసభలో ప్రతిపక్షనాయకులుగా కొన్ని గంటల తరబడి చేసిన ప్రసంగాలు రికార్డులలో ఉన్నాయి. బచావత్ అవార్డు మీద ఎన్.టి.రామారావు ప్రసంగించినంత ఎవ్వరూ ప్రసంగించలేదని మనవిచేస్తున్నాను. రెండువేల సంవత్సరాలు

దాటితే బచావత్ అవార్డు మీద సంక్రమించే హక్కులు పోతాయని దానిని పూర్తి చేయండని ఆనాడు ఎన్.టి.రామారావు కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రులకు, ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. వారు అధికారంలో ఉన్ననాడు అనుమతి రాకపోతే భయపడకుండా నిర్ణయం తీసుకొని తెలుగుగంగ పథకాన్ని ప్రారంభించారు. కానీ వీరు రాష్ట్ర ప్రయోజనాలను ప్రక్కకు పెట్టి కేవలం స్వార్థం కోసం తమలోతాము కలహించుకుంటూ తమలో తాము కమ్ముకలాడుకుంటూ రాజకీయ ప్రయోజనాల కోసమే సమయం వెచ్చిస్తూ దీర్ఘకాలిక ప్రయోజనాలను ప్రక్కకు పెట్టడం జరిగింది. కృష్ణా జలాల మీద కేంద్ర ప్రభుత్వం ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేసినా కూడా ముఖ్యమంత్రి ఎన్.టి రామారావు వెళ్ళలేదు. అప్పుడు ఆయన మాకు ఆల్‌రెడీ బచావత్ అవార్డు ఇచ్చినదాని ప్రకారం మా న్యాయం మాకు జరగాలనీ, మళ్ళీ సమావేశం ఏమిటి? ఈ సమావేశానికి నేను రానని, ప్రధానమంత్రి స్థాయిలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని బహిష్కరించారు. రాష్ట్ర హక్కులను, రాష్ట్ర ప్రజలకు ఉన్న హక్కులను పరిరక్షించడానికి అన్ని విధాలా ఒక ఉద్యమ స్ఫూర్తితో ఆనాడు ఎన్.టి.రామారావు పనిచేసిన విధానమే ఈ ఎన్నికలలో ప్రజలు గుర్తుకుతెచ్చి అఖండమయిన మెజారిటీ కల్పించారనీ, దాని ఫలితమే ఈనాడు ఎన్.టి.రామారావుపార్టీకి లభించిన అఖండ విజయంకాక మరొకటికాదని మనవిచేస్తున్నాను. ఇన్ని మంచి పనులు చేసినప్పటికీ, కొన్ని సందర్భాలలో కొన్ని గ్రహాలు ఉంటాయి. గ్రహణాలు ఉంటాయి. ఒక వందసార్లు అబద్ధాన్ని చెబితే అది నిజమవుతుందనే పద్ధతిలో ఆనాడు కాంగ్రెస్‌వారు ఎన్.టి.రామారావుగారిని దూషిస్తూ గోబెల్స్ ప్రచారం కొనసాగిస్తూ, లేనిపోని అభూతకల్పనలు చేస్తూ, అసత్యపూరిత అపవాదులు, అభాండాలుమోపెతూ ఆనాడు ప్రచారం కొనసాగించారు. దానికి వారికి కేంద్రం నుండి లక్షల, కోట్ల రూపాయలు రావడం జరిగింది. తర్వాత ప్రజాస్వామ్యంలో సంపూర్ణమయిన విశ్వాసం ఉండే వ్యక్తిగా రామారావుగారు ఆ పార్టీ క్రింద మేమంతా ఎన్నికలలో పాల్గొనడం జరిగింది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ధనబలాన్ని, కండబలాన్ని, రిగ్గింగ్‌ని వినియోగించుకొని గెలిచారు. ఆనాటి కాంగ్రెస్ గెలుపు వాస్తవంగా తెలుగుదేశం పార్టీకి మ్యాసివ్ ఓటమికాదు, ప్రజా ఓటమి కాదు, సాంకేతికపరమయిన ఓటమి. సభలో ఉన్న సీనియర్ సభ్యులు చాలా మందికి ఇది తెలుసు. 1989 శాసనసభ ఎన్నికలో 65 మంది మా పార్టీకి సంబంధించిన వారు కేవలం 1500 లోపల ఓట్లతో ఓడిపోయారు. సాంకేతికపరంగా ఆనాడు 3.16 ఓట్ల తేడాతో ఈ రాష్ట్రంలో ఏమరపాటున కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. ఆ తరువాత 5 సంవత్సరాలపాటు వారు చేసిన నిర్వాకం అందరికీ ఈ రాష్ట్రంలో తెలుసు. ఆ ఫలితమే ఈనాడు కాంగ్రెస్ పార్టీ అనుభవిస్తున్నది. 5 సంవత్సరాలు ఎన్ని హెచ్చరికలు చేసినా, నిర్మాణాత్మకమయిన సూచనలు చేసినా వాటిని పెడచెవిన పెట్టి కేవలం అధికారం మా చేతుల్లో ఉంది కదా అని, మందబలం ఉంది కదా అనే పద్ధతిలో బిల్లులు పాస్ చేస్తూ పోతే, ఏక పక్ష నిర్ణయాలతో చేశారే తప్ప ప్రతిపక్షం ఇచ్చే సూచనలతో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేయాలనే పద్ధతిలో ఏనాడూ కాంగ్రెస్‌పార్టీవారు పని చేయలేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ వారు అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క అంశాన్ని నెరవేర్చలేదు. వారు పెట్టుకొన్న ఒకే ఒక్క సూత్రం ఎన్.టి. రామారావుగారిని అవమానించడం, వారి ఆస్తులను ధ్వంసం చేయడం, వారిని వ్యక్తిగతంగా

దూషించడం, ఏదయినా వారికి అపవాదుతెప్పించి, తమ రాజకీయ మనుగడ కాపాడుకోవాలనే దుష్టకుటిల ప్రయత్నమే తప్ప ప్రజలకు ఏదయినా మంచి చేద్దామనే సదాలోచన 5 సంవత్సరాల కాలంలో 5 క్షణాలు కూడా వారు చేయలేదని మనవిచేస్తున్నాను. ఆ విధానాన్ని చూసిన ప్రజలు ఈనాడు తమ తీర్పులో ప్రకటించారని, ఈ సభవారికి మనవిచేస్తున్నాను. ఎన్.టి.రామారావు అనాడు ప్రారంభించిన కార్యక్రమాలన్నింటినీ తుంగలోతొక్కేసి, వారు ప్రారంభించిన కార్యక్రమాలను రద్దు చేయాలని కొన్ని రోజులు మండలాలను రద్దు చేయాలని ఆలోచించారు. ప్రజలలో తీవ్రమయిన నిరసన వ్యక్తం కావడంతో భయపడి వెనుకకు పోయారు. కానీ మాండలికవ్యవస్థను రద్దు చేయాలని ఆలోచించారు. వారు ప్రారంభించారు కాబట్టి మేము రద్దు చేయాలనే పద్ధతిలో అనాడు వారు ఒంటెద్దు పోకడగా వ్యవహరించారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అందుకే ఈనాడు కాంగ్రెస్ వారు అవలంభించిన విధానాలకు శాసనసభలో కనీసం ప్రతిపక్షంగా కూర్చొనే హోదా, అర్హత కల్పించకుండా ప్రజలు తిరస్కరించి రుజువు చేశారు. ప్రజా సంక్షేమాన్ని వారు విస్మరించి ముఖ్యమంత్రులను మార్చడంలో రికార్డు నెలకొల్పారు. రాష్ట్రంలో వారి అయిదు సంవత్సరాల పాలనలో ముగ్గురు ముఖ్యమంత్రులు మారిపోయినారు. ఆ ముగ్గురు ముఖ్యమంత్రులు ప్రజల నుంచి కాక వారి పార్టీ వారి నుంచే తలా ఒక బిరుదు చొప్పున సంపాదించుకొన్నారు.

(అంతరాయం)

మొట్టమొదటగా వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డిగారికి 'చందాల రెడ్డి'గా వారి పార్టీ వారే బిరుదు ఇచ్చారు. వారిలో ఉన్న అసమ్మతి వల్ల వారు దిగిపోయారు. రెండవ సారి ముఖ్యమంత్రిగా వచ్చిన శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డిగారికి 40 మంది శాసనసభ్యులు అమలాపురంలో ఒక సభ ఏర్పాటు చేసి 'ధనార్జన రెడ్డి' అని బిరుదు ప్రధానం చేశారు. ఇది కూడా వారి పార్టీ వారే పెట్టారు, మేము పెట్టలేదు. మూడవసారి వచ్చిన శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారికి 'కోట్లు గడించిన అపజయ భాస్కరరెడ్డి' అని బిరుదు ఇచ్చారు. ఆ విధంగా ముగ్గురు ముఖ్యమంత్రులు మూడు బిరుదులు సంపాదించుకొన్నారు. ప్రజలు ఎటు పోయినా, ప్రజా సంక్షేమం ఎటు పోయినా వారి పార్టీలోని వారు అటువంటి బిరుదు ప్రదానాలు నిరంతరం నిష్క్రియపరత్వాన్ని, దుష్క్రియప్రయత్నాన్ని అనుసరించారే తప్ప ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదు అని మనవిచేస్తున్నాను. కొన్ని సన్నివేశాలు జ్ఞాపకము చేసుకొంటే వారు ప్రతిపక్షంలో ఎంత అసహన వైఖరి ప్రదర్శించారంటే ప్రతిపక్ష కార్యకర్తల నిర్మూలన కార్యక్రమం చేపట్టారు. సి.పి.ఐ., సి.పి.ఎం., తెలుగుదేశం పార్టీలకు చెందిన కార్యకర్తలను హత్యాకాండ చేశారు. రాజధాని నగరం నడి బొడ్డులో శ్రీ శివారెడ్డిగారిని హత్య చేశారు. ఆ సంఘటనను ఈ రోజు జ్ఞాపకం చేసుకొంటూ ఉంటే కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. ఆయన ఈ రోజు శాసనసభలో లేరు. జమ్మలమడుగులో ఆయనను రాజకీయంగా, ధైర్యంగా ప్రజల ముఖంగా, ఎదుర్కోలేక హత్య చేశారు. ఇదే నిండు సభలో ఆయన ముఖ్యమంత్రిగారికి స్వయంగా చెప్పుకొన్నారు, అయ్యా మీ పార్టీ వారు యమదూతలుగా ఏ సమయంలో అయినా నన్ను చంపివా

చంపుతారని మొరపెట్టుకొన్నారు. శాసనసభలో చెప్పుకొన్న కొన్ని గంటలలోనే కళ్యాణ మండపం వద్ద పైశాచికంగా, కిరాతకంగా ఆయనని హత్య చేసిన సంఘటన ఈ రాష్ట్ర రాజకీయ చరిత్రలో మాయని మచ్చ అని తెలియజేస్తున్నాను. ఆ పాపాన్ని మూటకట్టుకొని ఇంత ఘోర పరాజయాన్ని పొందారని మనవిచేస్తున్నాను. ఈ పరాభవాన్ని ప్రజలు చూపించారని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తొలి రోజులలో గుంటూరు జిల్లాలో తుఫాను సంభవించింది. 'కనగాల, ఎడ్లపల్లి' గ్రామాలలో తుఫాను సహాయ కార్యక్రమాల కోసం అందించబడిన నిధులను కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పంచుకొని తింటుంటే ప్రజలు అక్కడ వారిని నిలదీసారు, మాకు పెట్టిన అన్నాన్ని మీరు పంచుకు తింటున్నారు, ఎంగిలి కూడు తింటున్నారని అంటూ అక్కడ ఉన్న మంత్రిగారి కారుకి అడ్డం పడితే వారిపై పోలీసులు చేత గుండ్ల వర్షం కురిపించిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీ వారిదేనని తెలియజేస్తున్నాను. రాజకీయ పార్టీల యెడల కూడా ఇదే పరిస్థితి కొనసాగించారు. మెదక్ జిల్లా 'సిద్దిపేట'లో రైతులు కరెంటు రావడం లేదని, వచ్చినా సరిగా ఉండడం లేదనే మోటర్లు కాలిపోతున్నాయని, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని మమ్మల్ని పట్టించుకొనే నాథుడే లేడని మొరపెట్టుకొంటే రైతాంగముపై భయంకరంగా పోలీసు కాల్పులు జరిపి అక్రమ కేసులు పెట్టారు. గౌరవనీయులు శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావుగారు కూడా ఆ ప్రాంతం సందర్శించారు. నేటికీ అక్కడ ఉన్న రైతాంగం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. అప్పటి హోం శాఖ మంత్రి శ్రీ ఆలపాటి ధర్మారావుగారితో రైతులను మీరు అన్యాయంగా బుక్ చేస్తున్నారు, వారు నేర ప్రవృత్తి ఉన్నవారు కాదని కేసులు మాఫ్ చేయమని మేము అడిగితే రద్దు చేస్తామని ఈ శాసనసభలోనే హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు నిలబెట్టుకోలేదు. కేసులు కొనసాగుతున్నాయని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. ఇటువంటి విధానాలతో ఉన్నారు ఈ కాంగ్రెస్ వారు. అదీ కాక ఆంధ్రులు తలవంచుకొనే విధంగా బంధు ప్రీతితో ముఖ్యమంత్రిగారి కుమారులకు "గెలాక్సీ గ్రనైట్స్" లను అప్పగించారు. అక్రమ మార్గంలో కోట్ల రూపాయలు మూట కట్టుకోవడానికి మెడికల్ కాలేజీలకు అనుమతి ఇచ్చారు. దానిని ప్రతిపక్ష పార్టీలో ఉన్న మేము శాసనసభలో నిలదీస్తాము. జనార్ధనరెడ్డిగారు మీరు తప్పుడు విధానంలో పోతున్నారని చెప్పాము. దీనికి ప్రజలు తగిన శాస్తి చేస్తారని చెప్పాము కానీ ఎంత చెప్పినా దున్నపోతుమీద వాన పడ్డ చందంగానే పోయింది కానీ మా మాటలు పట్టించుకోలేదు. చివరకు హైకోర్టు అభిశంసన, ముఖ్యమంత్రి పదవి కోల్పోవడం, ఆ తరువాత ఆయన ఏదో జరుగుతుందని సుప్రీం కోర్టుకి వెళితే అక్కడ కూడా మొట్టికాయలు పడ్డాయి. ఈ రాష్ట్ర చరిత్రలో ఏనాడు ఏ ముఖ్యమంత్రిని సుప్రీం కోర్టు అభిశంసించ లేదని చెపుతున్నాను. ఇటువంటి నాయకులను, ముఖ్యమంత్రులను కలిగిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీకే ఉందని మనవిచేస్తున్నాను. ఇలా చెపుతూ పోతే గంటలు, దినాలు పడతాయి. ఆ కంపు చరిత్ర చెప్పి నేను కొద్దిగా కూడా పోదలచుకోలేదు. ఇంతే కాక కాంగ్రెస్ పార్టీ వారు రాజకీయ స్వార్థం కోసం, పదవులను సంపాదించుకోవడం కోసం నీచమైన మార్గాలు అనుసరించారు. ఏడు సంవత్సరములు మేము అధికారంలో ఉన్నప్పుడు ఒక్క కత్తిపోటు సంఘటన ఈ హైదరాబాదు నగరంలో జరగలేదు. మేము కమ్యూనల్ వయిలెన్స్ కంట్రోల్ చేశామని మనవిచేస్తున్నాను. వారు

అధికారంలోకి వచ్చి రాగానే హైదరాబాదులో మారణకాండ పునరావృతమై మూడు వందల మంది అమాయక హిందూ, ముస్లింలను ఊచకోత కోసిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీకే దక్కిందని తెలియజేస్తున్నాను. ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ చెన్నారెడ్డిని గద్దె దింపడం కోసం, వారి రాజకీయ స్వార్థం కోసం కృత్రిమమైన మత కలహాలను సృష్టించారు. శ్రీ చెన్నారెడ్డిగారు స్వయంగా పత్రికా ముఖంగా చెప్పారు. ఇవి మత కలహాలు కావు ఇది మా కాంగ్రెస్ పార్టీ వారు సృష్టించినవి. కడప నుండి విజయవాడ నుండి గుండాలను రప్పించి ఈ కిరాతకానికి మావారే పాలుపడ్డారని పత్రికా ముఖంగా ప్రకటనలు చేసిన దానిని ఈ రోజు కాంగ్రెస్ పార్టీ వారు ఖండించగలరా? అని అడుగుతున్నాను. ఇటువంటి ఘనమైన చరిత్ర కల పెద్దలు కార్యకర్తలు, ప్రజల యొక్క తీవ్రమైన తిరస్కారానికి గురైనారని మనవిచేస్తున్నాను. మిత్రులు శ్రీ విద్యాసాగరరావుగారు బాగా చెప్పారు. సభ ప్రారంభమై ఈ రోజు నాలుగవ సిట్టింగ్ అయిపోతున్నప్పటికీ ఇంతకు ముందు ఎప్పుడో ప్రారంభమైన కాంగ్రెస్ అసమ్మతి పోరు, ముఠా సంస్కృతి ఈనాటి వరకు ఒక నాయకుని ఎన్నుకోలేని దుస్థితిలో ఉందంటే ఇంతకంటే హీనం ఏమి ఉంటుంది? వారి పార్టీకి బాగా వాయించే కొన్ని పత్రికలు కూడా ఇటీవల విమర్శించాయి. డెక్కన్ క్రానికల్‌లో షేమ్‌ఫుల్ సంపాదకీయం వ్రాసారు. ఇంతవరకూ ఆత్మ పరిశీలన చేసుకోకుండా నిజాలను గ్రహించకుండా ఉంటున్నారు. ఈనాడు రాష్ట్రంలో మూడింట రెండువంతుల ప్రజలు ముక్త కంఠముతో శ్రీ ఎన్.టి. రామారావుగారిని నాయకుని దర్శించాను అని చెపుతున్నాను. ఎన్.టి. రామారావుగారు, మిత్రపక్షాలు సాధించిన విజయం ఒక చారిత్రాత్మకమైన విజయం అని, ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయంగా ప్రజలు అభినందించారని ఇది ఎవరూ కాదనలేదని సవినయంగా మనవి చేస్తున్నాను. ఇది సత్యం. ప్రజల నుంచి వచ్చిన ప్రజా వాణి, ప్రజాబాణి ఈ విధంగా నినదించిం ఈనాటి కాంగ్రెస్ పాపాలను సమూలంగా తుడిచిపెట్టారని మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో ప్రజల, సామాన్యుల పరిస్థితి ఆ విధంగా వుంటే, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనటువంటి విధంగా శాసనసభ్యులు ఈనాడు ఎన్నుకోబడడం జరిగింది. ఇందుకు కారణం ఆనాడు అధికారంలో వున్న కాంగ్రెసు పార్టీ రాజ్యాంగబద్ధంగా వున్న విద్యుక్తధర్మాన్ని నిర్వర్తించడంలో ప్రజా వాణిని వినకుండా తిరస్కరించడమే కారణం. కనుక ఈనాడు యిలా మా పార్టీని గెలిపించి ప్రజలు తమ బాణిని, వాణిని ప్రకటించడం జరిగింది. ఆనాడు శాసనసభా చరిత్రను కాంగ్రెసు పార్టీ కళంకితం చేసింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 7 పర్యాయాలు ప్రతిపక్ష శాసనసభ్యులను మార్షల్స్‌ను పెట్టి సభ నుండి గెంటివేసి, స్వల్ప కారణాలకే సంయమనం పాటించకుండా తమ యొక్క దివాలా కోరుతనాన్ని ఆనాటి ప్రభుత్వం చాటుకుంది. శివారెడ్డి హత్యకేసు, యింకా అనేక యితర సందర్భాలలో ఆనాడు సంయమనం పాటిస్తూ, ప్రజాసమస్యల పట్ల స్పందించి ప్రతిపక్ష నాయకులు తమ ఆవేదనను సభలో వ్యక్తం చేస్తూ వుంటే ఆనాటి ఒక మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్షనాయకులన్న కనీస గౌరవాన్ని కూడా చూపకుండా శ్రీ యన్.టి. రామారావుగారిని సస్పెండ్ చేశారు. అది ప్రతిపక్షనాయకులంటే వున్న ఓర్వలేనితనం తప్ప సమంజసమైన విషయం కాదు. ఆనాడు నేను సభలో లేను. హాస్పటల్‌లో వైద్యసేవలందుకుంటున్న పరిస్థితిలో కూడా సభలో లేకపోయినా, వారిని, నన్నూ కూడా సభ నుండి సస్పెండ్ చేశారు.

ఇది వారు సభను నిర్వహించిన విధానం. గొప్పతనం. అందుకే ప్రజలు తగు రీతిలో వారికి బుద్ధి చెప్పారు. ఆనాటి ముఖ్యమంత్రులు కరువు గురించి ఒక్కరు కూడా పట్టించుకున్న పాపానపోలేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :– మీరు పట్టించుకోండి.

శ్రీ కె. చంద్రశేఖరరావు:– బ్రహ్మాండంగా పట్టించుకుంటాము. మీ కనులు మిరిమిట్లు కొల్పేట్లు పట్టించుకుంటాము. మీరు కరువు గురించి పట్టించుకోలేదు. దాదాపు 14 జిల్లాలలో కరువు వుందని చెప్పి ప్రతిపక్ష సభ్యులు సూచనలు చేస్తే పట్టించు కోలేదు. మంచినీళ్ల కోసం రాష్ట్ర ప్రజానీకం కటకటలాడుతూ వుంటే దానిని పరిష్కరించ లేదు. ప్రధాన మంత్రిని ప్రతిసారీ యిక్కడకు తీసుకువచ్చి రాజకీయ ప్రాపకం కోసం పెద్ద పెద్ద కటౌట్లు, బ్యానర్లను తయారు చేయడంలోనూ; వారికి స్వాగత సన్నాహాలు చేయడం లోనూ వందలు, లక్షలు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు తప్ప, ప్రధాని మన వాడే అయినా ఒక ప్రాజెక్టునయినా తేలేకపోయారు. కరువుతో ప్రజలు కటకటపడుతూ వుంటే సమర్థవంతంగా ఒక నివేదికను తయారుచేసి కేంద్రం ముందుంచి ఓ పదిరూపాయలు తేలేక పోయారు. కరువుపట్ల తీవ్రస్థాయిలో స్పందించలేదు. అందుకే ప్రజలు వారిని తీవ్ర రాజకీయ కరువుకు గురిచేశారు. ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారు ఘనతరమైన, పటుతరమైన మాటలు, పత్రికా ప్రకటనలు నిస్సాన్ కంపెనీకి యిచ్చి అద్భుతమైన కటౌట్లు బొమ్మలు, ఫుల్‌పేజ్ అడ్వర్టైజ్‌మెంట్స్ వేయించుకోవడం తప్ప మరొకటి చేయలేదు. మరి ఆనాడు శ్రీ యన్.టి. రామారావుగారు తాను సాగించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలిపేందుకు కోటి రూపాయలు పబ్లిక్ రిలేషన్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఖర్చు చేస్తే ఏదో మునిగిపోయినట్లుగా పెడబొబ్బలు ఎందుకు పెట్టారు? మరి మీరు నిస్సాన్ కంపెనీకి ఖర్చుపెట్టిన 12 నుంచి 20 కోట్ల పైచిలుకు రూపాయల ప్రకటనల ఖర్చు గూర్చి ఏమి సమాధానం చెపుతారిప్పుడు? అలాగే ముఖ్యమంత్రిగారు మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ హైదరాబాద్‌లో డిన్నర్ ఢిల్లీలో అన్నట్లు తిరుగుతూ, ఇక్కడి అసమ్మతిని ఎదుర్కొనడానికి ప్రధాని వద్దకు రాయబారాలూ, బుజ్జగింపులూ విలపింపులూ, ముతాలూ, సమావేశాలూ తప్ప ప్రజా సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదు. చివరకు ఈ రాష్ట్ర వాసి అయిన ప్రధానమంత్రి యిక్కడి పార్టీ దుస్థితిని గమనించి ఎన్నికల ప్రచారం కోసం రాష్ట్రం నలుమూలలా తిరిగి ఓట్ల భిక్ష అడగడం జరిగింది. అయినా కూడా ప్రజలకు వారిపై కనికరం కలుగలేదు. వారిపై ప్రజలకు విశ్వాసం పోయింది. వారు తమ స్వార్థ ప్రయోజనం తప్ప మరొకటి ఆలోచించలేదు. కనుకనే ప్రజలు ఆ పార్టీని ఓడించడం ద్వారా తమ తిరస్కృతిని, నిరశనను, అసంతృప్తిని వెల్లడించారు. కాంగ్రెసువారు ఎన్నికలలో అక్రమాలకు పాల్పడుతూ, ఎత్తులు, వక్రమార్గాలూ అవలంబించి, ధనబలం వుందనే, అధికారం వుందనే అహంకారాన్నే చూపారు తప్ప ప్రజలు యిలా శిక్షిస్తారనే విషయాన్ని విస్మరించారు. దీనినే శ్రీ యన్.టి. రామారావుగారి మాటలలో చెప్పాలంటే ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు ఒక నిశ్శబ్ద విప్లవ స్ఫూర్తిని ప్రదర్శించారు. ఆ విధంగా ప్రజలు అప్రజాస్వామిక శక్తులకూ, అరాచకశక్తులకూ మన రాష్ట్రంలో తీవ్రమైన హెచ్చరిక చేశారు. వారు దబ్బునూ, అరాచకాన్ని, దౌర్జన్యాన్నీ ఖండిస్తారు తప్ప, సహకరించమని తమ బాణిని.

వాణిని తెలిపారు. ఇది ఈ రాష్ట్ర చరిత్రలోని ప్రజల నిష్కర్ష, నిర్ద్వంద్వ, నిర్మొహమాట విధానం. అది మొన్నటి డిశెంబరు ఎన్నికలలో వెల్లడి చేశారు. అలాంటి ప్రజల తీర్పునను సరించి, వారి స్ఫూర్తిని బట్టి, దీవెనలూ, ఆశీర్వచనాలతో అండదండలతో ముఖ్యమంత్రి యన్.టి. రామారావుగారు అనేక మంచి కార్యక్రమాలు చేపట్టారు. మొన్నటి గవర్నరు ప్రసంగానికి కొందరు కొన్ని విమర్శలు చేశారు. అది లోపించింది, యిది లోపించింది అంటే ఎలా? అయ్యా మేమింకా గోచి కూడా తొడుక్కోలేదు. వారు ప్రతిపాదించిన బడ్జెట్‌లో లాస్ట్ క్వార్టర్‌లొ వున్నాము. గవర్నరుగారి ప్రసంగం అన్నది డాక్యుమెంట్ ఆఫ్ ది గవర్నమెంట్ పాలసీ. దానిలో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను స్థూలంగా వివరించాము. అది ప్రజాస్వామ్యబద్ధమైనది. బడ్జెట్ అయినప్పుడు అందులో లోతుపాతులు, అన్ని వివరాలూ, అంకెలూ లెక్కలూ అన్నీ వుంటాయి. అయితే కాంగ్రెసు వారిలాగా కాకుండా గవర్నరుగారి ప్రసంగంలో చాలా విషయాలు స్పృశించడం జరిగింది. కేవలం ఎన్నికల వాగ్దానాలలో కాకుండా ప్రధానంగా మేము అధికారంలోకి వచ్చిన అరగంటలోనే మద్యపాన నిషేధానికి సంబంధించిన ఫైల్‌పై సంతకం చేసి, విధాన నిర్ణయాన్ని ప్రకటించడం జరిగింది. ఈ విధంగా సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలుపరచిన ఘనత మన ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే మహోజ్వలమైనది. చారిత్రాత్మకమైనది. దీనిని కలకాలం, చిరకాలం తెలుగు ప్రజలు మరచిపోలేరు. ఏ ముఖ్యమంత్రి చేయ సాహసించని పని ఆయన చేశారు. ఉజ్జాయింపుగా అంచనా వేసినా వార్షిక ఆదాయంలో 1200 కోట్ల రూపాయల నష్టం వస్తుందని తెలిసి నప్పటికి ఆ పని వారు చేయడం జరిగింది. ఇక సబ్సిడీ బియ్యం ఇవ్వడానికి అదనంగా ప్రభుత్వంపై 1200 కోట్ల రూపాయల భారం పడుతుందని తెలిసినా యిది మంచి కార్యక్రమం కనుక దీనిని చేశారు. మద్యం అన్నది ఒక పెనుభూతం. దాని నుండి తమను దూరం చేయవలసిందిగా, అది అన్న వల్లనే అవుతుందనీ, వారే చేయాలనీ ఆశించిన ఆడబిడ్డల అందరి దీవెనలతో ఎన్నికైన అన్న వారి సంక్షేమం కోసం పదవిని స్వీకరించిన వెంటనే దానిని అమలు చేసేందుకు ఆర్డినెన్సును చేసి తమ వాగ్దానాన్ని నిలుపుకున్నారు. ఇకపోతే రెండు రూపాయలు కిలో బియ్యం పథకం గూర్చి యింతకు ముందే చెప్పాను. అది రామారావుగారి మానస పుత్రిక. ఆయన ఈ రాష్ట్రంలో పేద ప్రజలకు పట్టెడన్నం పెట్టాలనీ అన్నార్తులకు ఏమీ లేకపోయినా, కనీసం 4 పప్పు మెతుకులయినా పెట్టాలని ఆశించారు. ఇది రామారావుగారి మనసులోకి 1982లో రావడం జరిగింది. ఆనాడే వారు ఎన్ని ఇబ్బంది లెదురైనా, ఎన్ని ఒడుదుడుకులనెదుర్కొన్నైనా సరే 6 1/2 సంవత్సరాల కాలం అమలు జరపడం జరిగింది. అలాగే యిప్పుడు కూడా వారు పదవి స్వీకరించి నెలరోజులు తిరుగ కుండానే జనవరి 1వ తేదీ నుండి దీని అమలుకు శ్రీకారం చుట్టారు. అలాగే ఈనాడు దానికి సంబంధించిన స్టేట్‌మెంట్ ఈ శాసనసభలో చేయడం అందరూ గమనించవలసిన విషయం. దీనివల్ల ఈ రాష్ట్రంలోని పేద ప్రజలందరూ ఎంతో సంతోషంతో శ్రీ యన్.టి. రామా
20 రావుగారికి జేజేలు కొడుతున్నారని ఈ సందర్భంగా నేను మీకు మనవిచేస్తున్నాను. అదే విధంగా ఇంకొ ముఖ్యమైన వాగ్దానం అన్నగారు ప్రారంభించారు. రాష్ట్ర రైతాంగానికి

గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏ విధంగానైతే ఒక సంవత్సరానికి ఒక హార్సు పవర్‌కు 50 రూపాయలు చెప్పున వ్యవసాయ రంగానికి విద్యుత్‌చ్ఛక్తి సరఫరాచేయడం జరిగిందో మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అదే విధంగా సరఫరా చేస్తామని మేము ఎన్నికల మానిఫెస్టోలో ప్రకటించాము. ఈ రోజు తూచా తప్పకుండా ఆ ప్రజలు సంక్షేమం రైతాంగ వర్గాల సంక్షేమం కోసం ఈనాడు శ్రీ ఎన్.టి. రామారావుగారు తెలుగుదేశం పార్టీ పాలసీగా ఎనౌన్సుచేసినారు. ఈ ప్రభుత్వం పాత పద్ధతిలో 50 రూపాయలకు హార్సు పవర్ చొప్పున మళ్ళీ వ్యవసాయ రంగానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి ఈనాడు ఆంధ్రప్రదేశ్ రైతాంగం అందరూ కూడా శ్రీ ఎన్.టి. రామారావుగారికి జే, జే లు పలుకుతున్నారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో మద్యపాన నిషేధం మీద జరిగినటువంటి విధానం కూడా సభ వారి దృష్టికి తీసుకురావలసిన బాధ్యత నా పైన ఉంది. 1989 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో మద్యపాన నిషేధం ఉద్యమం ప్రారంభమైనది. శ్రీ ఎన్.టి. రామారావుగారు ఆ ఉద్యమాన్ని బలపరచి రాష్ట్రంలో విస్తృతంగా ఉద్యమాన్ని నిర్వహించినారు ప్రచారం చేసినారు. ఆనాడు కాంగ్రెస్ వారు శ్రీ ఎన్.టి. రామారావుగారిని విస్మరించినారు. మీరు 1983 నుంచి 1986 వరకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎక్సైజ్ ఆదాయం పెంచి వారుణవాహిని ప్రవేశపెట్టినారని మాట్లాడినారు. శ్రీ ఎన్.టి.రామారావుగారు వారుణ వాహినీ పథకం మాట అక్షరాల నిజం. శ్రీ ఎన్.టి. రామారావు 1983లో అధికారంలోకి వచ్చే నాటికి ఎక్సైజ్ శాఖ మొత్తం కాంగ్రెస్ పార్టీ వారి యొక్క అనుచరులు వారికి సంబంధించిన కాంట్రాక్టర్లు కొట్టుకొని తింటూ రాష్ట్ర ఆదాయం మాత్రం కేవలం 176 కోట్ల రూపాయలు ఉండేది. ఆ దుర్విధానాన్ని నిర్మూలించి రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆదాయాన్ని పెంచాలనే ఉద్దేశ్యంతో మంచి సంకల్పంతో సరైన విధానంలో వారుణ వాహిని పథకాన్ని రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో వుంచుకుని సదుద్దేశ్యంతో ఆనాడు పెంచిన మాటా అక్షరాల నిజం మేము దానిని కాదనడం లేదు. వాస్తవాన్ని విస్మరించడంలేదు. ఆనాడు ఎన్.టి. రామారావుగారికి సమాజంలో అటువంటి సవాలు రాలేదు. మహిళా సంఘాలు ఆందోళన చేయలేదు. మద్యనిషేధం విధించాలని ఎవరూ కోరలేదు. అందువల్ల ఆనాడు ఆ విధానం కొనసాగింది. ఈనాడు శ్రీ ఎన్.టి. రామారావుగారు చెప్పినారు. ప్రభుత్వం అధికారంలోకి వస్తే అరగంటలోపల మద్యనిషేధం విధిస్తామనే మాట మీద నిలబడ్డారని మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ పెద్దలు మహిళా ఉద్యమం పెరిగిపోతూ ఉంటే ముందు దశలో పోలీసు లాఠీలతో, పోలీసు దెబ్బలతో మహిళల మీద కేసులు పెట్టడం జరిగింది. అక్రమ నిర్బంధంతో ఉద్యమాన్ని త్రొక్కివేయాలని చూసినారు. నానాటికి నలుమూలల విస్తరించి పోయి వార్తా పత్రికలలో ప్రచారం జరిగింది. ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం వస్తుందనే భయంతోనే సారా నిషేధం అంచలంచెల మీద మోస్తున్నట్లు అంచల వారి నిషేధం చేస్తామని చెప్పి సారానిషేధం ప్రవేశపెట్టినారు. సారానిషేధం ప్రవేశపెట్టి ముఖ్యమంత్రిగారు ఎంత ఎత్తు ఉన్నారో దానికి పది అంతలు బొమ్మలు పెట్టినారు. కటౌట్లతో వాటికి ప్రచారం చేసినారు. సారా నిషేధం సాధించిన ఘనత అది. శాసనసభలో చెప్పినట్లు ముఖ్యమంత్రిగారి సొంత జిల్లా అయిన కర్నూలు జిల్లాలోనే కల్తీ సారా ప్రవహిస్తున్నదని ఏరులై పారుతున్నదని దానిని అడిగేవారు ఎవరూ లేరా? పట్టించుకొనే వారే లేరా అని

అడిగినాము. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెసు పార్టీకి సంబంధించిన అటువంటి నాయకులు సారా సామ్రాట్యులై వెలుగొందారని ఎన్నికల ముందు శాసనసభలో చెప్పి బాధపడ్డాము. ఒక ప్రక్క సారా నిషేధం అని చెప్పి రెండోప్రక్క చీప్ లిక్కర్ ప్రవేశపెట్టినారు. చీప్ లిక్కర్ ప్రవేశపెట్టి ప్రజల యొక్క ఆర్థిక పరిస్థితిని మరింత క్రుంగ తీయడం జరిగింది. అందువల్లనే సారా నిషేధం అని చెప్పినా ప్రజలు వీరిని విశ్వసించలేదు. చివరకు శ్రీ ఎన్.టి. రామారావు మాటలను విశ్వసించినారు. ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెడుతూ ఈనాడు శ్రీ ఎన్.టి.రామారావుగారు సంపూర్ణ మద్యనిషేధాన్ని అమలు చేయడం చాలా ముదావహం. ఈ రాష్ట్రాభివృద్ధి గురించి ఆలోచన ఉన్నటువంటి పౌరులందరూ సమర్థించే గొప్ప చారిత్రాత్మక నిర్ణయం. మాండలిక రాజ్యాంగ వ్యవస్థకు శ్రీ ఎన్.టి. రామారావుగారు 1987 సంవత్సరంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. మీ అందరికీ తెలుసు. ప్రత్యక్ష పద్ధతిలో ఎటువంటి రాజకీయ ముసలం లేకుండా, ముఠాసంస్కృతి లేకుండా ప్రజలందరూ ఎన్నికలలో ఓట్లు వినియోగించే విధంగా ఆనాడు మొట్టమొదటిసారిగా ప్రత్యక్ష పద్ధతిలో మునిసిపల్ ఎన్నికలు ప్రవేశపెట్టి విజయవంతంగా నిర్వహించినారు. అడ్డదారి అయినా దొడ్డిదారైనా సరే అధికారం కైవసం చేసుకోవడమే ఏకైక ధ్యేయం కాంగ్రెస్ పార్టీ వారిది. 1989లో సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించినారు. వారి నిర్వహణ విధానం ఏమిటంటే ప్రత్యక్ష పద్ధతి ద్వారా కాకుండా పరోక్ష పద్ధతి ద్వారా చేసినారు. ఆ పరోక్ష పద్ధతిలో కూడా ఇద్దరు స్త్రీలను డైరెక్టర్లుగా నామినేట్ చేసే వారు. అసలు సహకార సంస్థలు రాజకీయంగా ప్రభుత్వానికి అటానమస్ సంస్థలు. ప్రభుత్వం దానిని ప్రేరణ కల్గించడం కోసం కానో, కూనో, ఆఫీకాట్ ద్వారా పెట్టుబడులు ఇచ్చి ప్రేరణ కల్గించాలి. ప్రభుత్వ జోక్యం చాలా తక్కువగా ఉండాలి. అది ఆరోగ్యకరమైన విషయం. రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు స్త్రీలను డైరెక్టర్లుగా నామినేట్‌చేస్తే స్త్రీల కొంగు చాటున అధికారం కైవసం చేసుకొనేటువంటి కుటిల రాజకీయ వ్యసనానికి పాల్పడి ఆ సహకార సంస్థల యొక్క ఆశయాలను పాటించకపోవడం కూడా కాంగ్రెసు పార్టీకి దక్కింది. శ్రీ ఎన్.టి. రామారావుగారు మళ్ళీ ఈనాడు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రకటించినారు. ఆనాడు మండలాల ఎన్నికలు కోరితే ఏదో కుంటి సాకు చెప్పి దాటవేసినారు కాలయాపన చేసినారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే సామర్థ్యం లేకపోయింది. చివరకు కోఆపరేటివ్ ఎన్నికలు జరిపితే అక్కడ దుష్ట విధానం అవలంబించడం జరిగింది. ఈనాడు తిరిగి మళ్ళీ తెలుగుదేశం హయాంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుపుతున్నారు నేను సంతోషపూర్వకంగా మనవిచేస్తున్నాను. ఈనాడు మీ దుష్ట విధానాన్ని స్వార్థం కోసం ఆలోచించే వాళ్ళం అయితే, అటువంటి సంకుచిత భావాలు కల్గిన వాళ్ళం అయితే నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష అనే వారం. కాని మాకు ధైర్యం ఉంది. ప్రజల మీద విశ్వాసం ఉంది. ప్రజాస్వామ్యం మీద శ్రీ ఎన్.టి. రామారావుగారికి ప్రగాఢమైనటువంటి నమ్మకం ఉంది. అందుచేత మీరు పెట్టినటువంటి దుష్ట విధానాన్ని ఇదే శాసనసభలో పవిత్ర ప్రదేశం అని నొక్కి వక్కాణించాము కాబట్టి మా విధానాన్ని మేము కొనసాగిస్తూ, సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని దుష్ట నామినేషన్ విధానం శ్రీ ఎన్.టి. రామారావుగారు రద్దు చేయడం అది వారి కీర్తి కిరీటంలో కలికితురాయిగా మనవిచేస్తున్నాను. ఇటువంటి ఆరోగ్య హానికరమైన విధానంలో సహకార సంస్థల టరమ్ వారు కుదించినారు. మళ్ళీ

ఈనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు 5 సంవత్సరములకు పెంచినారు అని ఈ సందర్భంగా సవినయంగా మనవిచేస్తున్నాను. శాసనసభకు శ్రీ మహమ్మద్ ఫరూక్‌గారు ఉప సభాపతిగా ఎన్నుకోబడిన సందర్భములో వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ నూతన శాసనసభకు ఎన్నికయిన కొంత మంది శాసనసభ్యులలో, సార్, కొత్తగా శాసన సభకు మేము ఎన్నికయి వచ్చినాము, మాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి' అని వారిని అభ్యర్థించారు. ప్రజాస్వామానికి ప్రతీకగా వుండే శాసన సభలో ఎంత ఎక్కువగా సమావేశ మైతే, శాసనసభలో ప్రజా సమస్యలు అంత ఎక్కువగా చర్చ చేయటానికి అవకాశము దొరుకుతుంది. రాష్ట్రము నలుమూలల నుండి అన్ని ప్రాంతాలకు సంబంధించిన ప్రజల మనోభావాలకు ఇక్కడ అద్దము పట్టినట్లుగా చర్చలు జరగాలి. ఇది ఆరోగ్యకరమైన పద్ధతి. ఈనాడు ఎంతో అనుభవం వున్న సుదీర్ఘకాలము శాసనసభ్యులుగా పని చేసినటువంటి మీరు శాసనసభాపతిగా ఉన్నారు. ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారి నేతృత్వములో, తెలుగుదేశం ప్రభుత్వము, గతములో ఆంధ్రరాష్ట్ర శాసనసభ చరిత్రలో ఏనాడూ తీసుకోని విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకొని ప్రతి నెలా ఐదు రోజుల క్రమం తప్పకుండా శాసనసభను నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవడం చాలా ఉత్కృష్టమైన నిర్ణయంగా ప్రజాస్వామ్యాన్ని గౌరవించే విధంగా వుందని నేను మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారికి ప్రజాస్వామ్యం మీద, శాసనసభ మీద ఎంతో అపారమైన విశ్వాసముందనేది ఈ నిర్ణయమే తెలుపుతున్నది. శాసనసభ్యులు అందరి తరఫున, ఇటువంటి సముచితమైన నిర్ణయం తీసుకొన్నందుకు ముఖ్యమంత్రిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

అదేవిధంగా ఉద్యోగులతో సంఘీ భావాన్ని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. గతములో కొన్ని అపోహలవల్ల ఉద్యోగ వర్గాల వారందరూ కూడా, మాకు తెలుగుదేశం ప్రభుత్వము వ్యతిరేకమనే భావాలతో పోతూ వుండిరి. అటువంటి అపోహలను తొలగించి, ప్రజాస్వామ్య రథాన్ని నడపడానికి, ప్రభుత్వము, అధికారులు రెండు చక్రాలుగా సమానంగా నడిస్తేనే, రాష్ట్రము యొక్క సత్వర సమాగ్రాభివృద్ధి సాధ్యమని, పదవి స్వీకారము చేసిన అనతి కాలములోనే సెక్రటేరియట్‌లో పెద్దెత్తున ఉద్యోగులతో సభ నిర్వహించి, ఉద్యోగుల సంఘీ భావాన్ని ప్రకటించి, అందరం కలిసి పని చేస్తామని చెప్పడం పట్ల ఈనాడు ముఖ్య మంత్రిగారిని అభినందిస్తున్నాను.

ఇకపోతే రెండు మూడు విషయాలు మనవిచేస్తాము. కాంగ్రెసు పార్టీ వారు పాము చచ్చినా తోక ఆడిస్తున్నదనే విధానములోనే వున్నారు. అందుకు నేను సిగ్గు పడుతున్నాము. నామినేటెడ్ పదవులను అంటిపెట్టుకొని ఇంకా వ్రేలాడుతూనే వున్నారు. మాజీ ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారు, " ఏ మాత్రం ఆత్మాభిమానమున్నా తక్షణమే ఆ పదవులకు రాజీనామా చేయ" మని ఆమన పిలుపు ఇచ్చినా కూడా.

(చప్పట్లు అధికార పక్ష సభ్యుల నుండి)

ఆ పిలుపుకు స్పందించకుండా, కాంగ్రెసు హయాములో నామినేట్ చేయబడిన అనేక కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, మార్కెటింగ్ కమిటీల ఛైర్మన్‌లు సిగ్గులేకుండా ఇంకా కొనసాగుతున్నారంటే ఆ పార్టీలో వున్న క్రమశిక్షణ, నాయకులు స్పందించే తీరు తెన్నులు, పదవులపై కాంక్ష ఏ స్థాయికి దిగజారాయో ఆలోచించండి. ప్రజల నుండి ఛీత్కారాలు ఎంత తీవ్రస్థాయిలో వచ్చినా వారికింకా కనువిప్పు కాలేదని అంటే ఏమనుకోవాలి?

(ఇంటరప్షన్స్)

గజ్వేల ఎం.ఎల్.ఏ.గారు చెబుతున్నారు. గజ్వేలులో ఒక వింత సంఘటన జరిగింది. ఆ నియోజకవర్గములో రంగారెడ్డి అను వారిని మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. ఆయన ఇన్ని రోజులూ ప్రమాణ స్వీకారము చేయలేదు. తెలుగుదేశం ప్రభుత్వము వచ్చి కాంగ్రెసు ప్రభుత్వము ఓడిపోయిన తెల్లారే హడావిడిగా, ఆదరాబాదరాగా పోయి గజ్వేలులో ప్రమాణస్వీకారము చేశారు. ఈ ఘనత కాంగ్రెసు పార్టీ వారికే దక్కిందని మనవిచేస్తున్నాను ఇటువంటి ఉదాహరణలు రాష్ట్రములో కోకొల్లలు వాళ్ళు యింకో అడుగు ముందుకు వేసి తిరుపతిలో టి.టి.డి ట్రస్టు బోర్డుంది. ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారిని, వారి ప్రభుత్వాన్ని చిక్కుల్లో పెట్టాలని, సంకుచిత భావముతో వున్నఫళంగా లడ్డు ధరను రూ. 2 లకు నిర్ణయం చేయడం ఇది ఏ విధంగా సబబో, ఏ విధంగా సమర్థిస్తారో దయచేసి ఆలోచించండి కాంగ్రెసు పార్టీలో వున్న వారిలో కొందరికైనా విజ్ఞత వుందని ఆశిస్తున్నాను. Let wisdom prevail on Congress Party. ఈనాడు ఒక మంచి విధానము, రాష్ట్ర రాజకీయాల్లో అడుగు పెట్టి ఎనాడూ ఏ ముఖ్యమంత్రి సాధించని అనేక విజయాలు సాధించి, ఆంధ్రుల అభిమాన నాయకుడుగా పేరుగన్న ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారి నేతృత్వములో ఈ రాష్ట్రము సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందనే దానిలో ఎటువంటి అనుమానమూ లేదు. ఈనాడు వారు ఇంత సమయస్ఫూర్తితో, ఇతర ఆర్థిక లోటున్నా గత ప్రభుత్వము నుండి ఇంత ఆర్థిక లోటు వారసత్వంగా సంక్రమించినా ఈ విజ్డమ్ ఆఫ్ ఎకానామీలో ఎన్.టి రామారావుగారు ముందుకుపోతున్నారు. ఈ ఎన్నికలు అయిన తరువాత, ఒక బాధ కలిగించిన అంశము ఏమిటంటే, వున్నత స్థాయిలో వున్న వ్యక్తులు కూడా చిన్న విషయంలో మన రాజ్యాంగ ఫెడరల్ విధానాన్ని తప్పుపడుతూ మాట్లాడడం కొంత బాధ కలిగించింది. రెండు రూపాయలకు కే.జి. బియ్యం ఇస్తామని ఎన్నికల సమయంలో వాగ్దానము చేయడం జరిగింది. ఈనాడు ధైర్యంగా అదే స్ఫూర్తితో నిలబడతాము. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా వెనకడుగు వేసేది లేదని మనవిచేస్తున్నాను. ఫెడరల్ రాజ్యాంగ స్ఫూర్తితో ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారము చేసిన తెల్లారే ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు తన కర్తవ్యంగా భావించి, దేశములో ప్రధాన మంత్రిగా వున్న పి.వి. నరసింహరావుగారిని కలవడానికి ఢిల్లీ వెళ్ళి, "అయ్యా, ప్రధానమంత్రిగారూ ఎన్నికల్లో మీరు గెలిస్తే 10 కిలోలు బియ్యం ఉచితంగా ఇస్తామని చెప్పారు కదా, అదే స్ఫూర్తితో "ఇవి ప్రజాస్వామ్య సంస్థలు, ఎవరు గెలిచినా, ఓడినా వ్యక్తులు వస్తూ వుంటారు, పోతూ వుంటారు. కూర్చునే వారు లేరు" అని ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారిని సహాయాన్ని కోరినప్పుడు, వారు చాలా [illegible]

మీరు పెడతారు, భిక్షం మమ్ములను అడుగుతారు అని అన్న మాటలు చాలా బాధ కలిగించినవి. ఈనాడు సమాజములో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనడానికి సరికొత్త ఆలోచనతో మనందరం కలిసి ఎదుర్కోవలసిన అవసరముంది. కొత్తగా ఎన్నికయిన శాసన సభ్యులు అందరూ సరియైన కొత్త ఆలోచనతో స్పందించి, కేంద్రము నుండి మనకు వచ్చే వాటాను, న్యాయపరమైన వాటాను రాబట్టుకోడానికి తీవ్రంగా కృషి చేయాలని కోరు తున్నాను. రాష్ట్రము యొక్క సంక్షేమం దృష్ట్యా దీన్ని మనందరం విస్మరించకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. దీర్ఘ కాలిక రాష్ట్రప్రభుత్వాలు వుండడం అనారోగ్యకరం. ఈనాడు ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న ఎన్.టి రామారావుగారి నేతృత్వములో రాష్ట్రములో మంచి జరుగుతుందని దృఢ విశ్వాసముతో మనవిచేస్తున్నాను. పదవ శాసనసభ తొలి సమావేశాలకు గవర్నరుగారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అంశముపై నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, మరొకసారి నేను ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker:- Now the House is adjourned for 30 minutes for Tea Break.

(House adjourned at 11.37 a.m.)

(సభ తిరిగి మ. 12.07 గంటలకు సమావేశమయింది)

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

గవర్నరు ప్రసంగమునకు ధన్యవాదములు తెలిపే ప్రతిపాదనపై చర్చ కొనసాగింపు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సీతాదేవిగారు ...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ మీద మోషన్ ఇచ్చాను...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది స్పీకర్‌గారి కన్సిడరేషన్‌లో ఉంది

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు టైమ్ కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ మీద మోషన్ నేను ఇన్‌టైమ్‌లో ఇచ్చాను....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కన్సిడరేషన్‌లో ఉంది. స్పీకర్‌గారు వచ్చాక, ఇప్పుడు కాదులెండి, డిస్కషన్ జరుగుతోంది. డిస్కషన్ అయిపోయాక.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I have given a notice of breach of privilege.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కన్సిడరేషన్‌లో ఉందని చెప్పాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నన్ను చెప్పనివ్వండి. మీరు చెప్పేది రికార్డులోకి పోతోంది ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు టైమ్ కాదు. అది అంతా రికార్డులోకి పోయింది.

శ్రీ వై. సీతాదేవి (ముదినేపల్లి):- అధ్యక్షా, ఈ రోజున చంద్రశేఖరరావుగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తూ – ప్రభుత్వం మారినాక మొట్టమొదటిసారిగా 10వ శాసనసభలో గవర్నరుగారి ప్రసంగానికి మేమందరం ధన్యవాదాలు తెలుపుతున్నాము. ప్రజల ఆశలను ప్రతిబింబిస్తూ ఉంది మొత్తం స్పీచ్. ముఖ్యంగా ఈ రోజున ఎన్నో ఆశలతో ప్రజలు

ం ఈ విధంగా ఈ పదవ శాసనసభకు కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది. వారి ఆశయాలకు అనుగుణంగా ఈ ప్రభుత్వం వచ్చాక తాను ఇచ్చిన మాట నిలబెట్టుకొని అన్న రామారావుగారు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలుచేయడం, అదే విధంగా సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలుచేయడం జరిగింది. మన భారతదేశంలోని జనాభాలో దాదాపు 50 శాతం మంది ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన బ్రతుకుతున్నారు. ఈ రోజున లోయర్ మిడిల్ ఇన్‌కం గ్రూప్ కూడా అదే ట్రెండ్‌లో పయనిస్తోంది. వారి కొనుగోలు శక్తి తగ్గిపోయి, వారి అవసరాలను తీర్చుకోలేక ఇబ్బందులకు గురి అవుతున్న తరుణంలో మార్పు వచ్చింది. ఈ ప్రభుత్వంలో బలహీనవర్గాలవారికి, అర్హులైన వారికి రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని ఇవ్వడం జరుగుతోంది. ఈ భారతదేశంలో గత 35 సంవత్సరాల చరిత్రచూస్తే ఆర్థిక వ్యవస్థ విఫలమైందని చెప్పకతప్పదు. ఈ దేశంలో పేద ప్రజానీకాన్ని విస్మరించడం జరిగింది. ప్రత్యేకంగా పేద ప్రజానీకానికి ఆహారధాన్యాలను అందించడంలో విఫలమైందని చెప్పకతప్పదు. కరువు అనేది అనేక చోట్ల కనపడుతున్నది. కరువును కంట్రోల్ చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రభుత్వాలు, వార్తా పత్రికలు – అందరూ సహకరిస్తారు. కాని నిజంగా అర్థాకలితో ఉన్న వారిని గుర్తించి, వారికోసం చేయవలసిన కార్యక్రమాలను చేయడంలో కేంద్ర ప్రభుత్వంగాని, గత ప్రభుత్వాలుగాని అంతా విస్మరించాయని చెప్పకతప్పదు. ఈరోజున ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రధానంగా రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలుచేయవలసిందే. దీనిని ఎందుకు అమలుచేయాలని చాలామంది అనుకోవచ్చు. కాని ఈనాడు దేశంలో అర్థాకలితో అలమటిస్తున్నవారు కొనుగోలు శక్తిలేక శారీరకంగా శక్తిని కోల్పోయి పని చేసే శక్తిని కోల్పోవడం జరుగుతోంది అంటే మనం మానవ వనరుల్ని కోల్పవడం, తద్వారా ప్రొడక్టివిటీ అనేది తగ్గిపోతుంది. ఈ పరిస్థితుల దృష్ట్యా సోషియల్ ప్రాసెస్‌లో మనం చేయవలసిన ముఖ్యమైన కార్యక్రమంగా రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని ఇవ్వడం జరుగుతోంది. అందువల్ల ఈ పథకం అమలుకు అందరూ సహకరించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఈవేళ 1,39,37,455 కుటుంబాలకు బియ్యాన్ని అందించడం జరుగుతోంది. పర్సెంటేజ్ ఆఫ్ వైట్ కార్డ్సు తీసుకొంటే 71 పర్సెంట్ ఉంది. ఇందులో అర్హులైన వారిని గుర్తించి బియ్యాన్ని ఇవ్వడం జరుగుతోంది. అంటే 4 కోట్ల 56 లక్షల జనాభాకు బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతోంది. అయితే ఇక్కడ ముఖ్యంగా మనం గుర్తించవలసిన విషయం ఏమిటంటే అనేక ఫెయిర్ ప్రైస్ షాప్స్ డీలర్‌షిప్‌ను ఉపాధికల్పనా కార్యక్రమం క్రింద షెడ్యూల్డ్ కాస్ట్ వారికి 5,845 అలాగే షెడ్యూల్డ్ ట్రయిబ్సుకు 984, కోఆపరేటివ్సుద్వారా 3,395, ఫిజికల్లీ హేండికేపడ్‌కు 5,078, అలాగే ప్రత్యేకంగా మహిళలకు 5,273, ఇతరులకు 22,000 షాప్సును ఇవ్వడం జరిగింది. ఈవేళ సబ్సిడీ బియ్యం పథకాన్ని పటిష్టంగా అమలుచేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఈ సబ్సిడీ బియ్యం పథకాన్ని అమలుచేయడానికి చాలా ఖర్చవుతుంది కాబట్టి ఈ రోజు ఉదయం శాసనసభలో అన్నగారు ఒక వివరణను ఇవ్వడం జరిగింది. అన్నగారు చెప్పినట్లుగా పేద ప్రజానీకాన్ని ఆదుకొవడానికిగాను రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలుచేయడానికి ప్రభుత్వంతో సహకరించడానికి ప్రజలంతా ముందుకువచ్చి పేద

ప్రజానీకానిని ఆదుకోవలసిందిగా నేను మనవిచేస్తున్నాను. ఈనాడు అనేక మంది అనర్హులైన వారి వద్ద ఈ పథకం క్రింద బియ్యం పొందేందుకుగాను రేషన్ కార్డ్స్ ఉన్నాయి, అలాగే డీలర్స్ దగ్గర అనేక కార్డ్స్ వున్నాయి. అందువల్ల ఈ తప్పులన్నింటినీ సవరించి ఎవరైతే తామమ్ లేనివారు ఉన్నారో వారికే ఈ పథకం క్రింద బియ్యాన్ని అందిస్తారని మేము భావిస్తున్నాం. అదే విధంగా గవర్నరుగారి ప్రసంగంలోని మరో ముఖ్యమైన అంశం, ఎంతో మంచి స్ఫూర్తినిచ్చే అంశం మద్యపాన నిషేధం. మద్యపాన నిషేధంవల్ల దాదాపుగా 930 కోట్ల రూపాయలమేరకు రెవిన్యూ లాస్ ఉన్నప్పటికీ మహిళ లంతా డిమాండ్‌చేసినందున మద్యపాన నిషేధాన్ని విధించడం జరిగింది. నెల్లూరు జిల్లాలో ఒక మహిళతో ప్రారంభమైన ఈ ఉద్యమం అనేక రూపాలు దాల్చి, నాలుగు సంవత్సరాల పాటు ఉద్యమం సాగి, చివరకు చాలా ఉధృతమైనా అప్పటి ప్రభుత్వం ఉద్యమ తీవ్రతను గుర్తించకపోవడంవల్లా, అలాగే ఉద్యమాన్ని నిర్వహిస్తున్న మహిళలను అవమానపరిచే విధంగా ప్రవర్తించడం కూడా ఈ రోజున మా ప్రభుత్వం రావడానికి కారణమైందని మీ అందరికీ స్పష్టంగా మనవిచేస్తున్నాను. గతంలో ఏర్పాటుచేసిన చీప్ లిక్కర్ షాప్స్‌వల్ల ఒక్కొక్క గ్రామంలో కూడా ప్రతి సారాకాంట్రాక్టరు దుకాణాలను ఏర్పాటుచేసి ఆరు నెలల్లోనే ఒక్కొక్కరు ఆరేసి లక్షలు, ఎనిమిదేసి లక్షల చొప్పున డబ్బు కూడబెట్టిన పరిస్థితి ఉంది. అందువల్ల మద్యపానాన్ని నిషేధించడం ఎంతో హర్షించవలసిన విషయమని మనవిచేస్తున్నాను. అందుకు ఈ ప్రభుత్వాన్ని మేమందరమూ అభినందిస్తున్నాం. 1989 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రంలో 17 డిస్టిలరీస్, 3 బ్రూవరీస్ ఉండేవి. అలాంటిది అప్పటి హానరేబుల్ చీఫ్ మినిస్టర 12 డిస్టిలరీస్‌కు, 12 బ్రూవరీస్‌కు అనుమతి ఇచ్చి స్పెషల్‌గా మరో రెండింటికి ఎక్స్‌ట్రాగా లైసెన్సులు ఇవ్వడం జరిగింది. వాటి లైసెనుసలను రద్దుచేయాలని మేము ఈ ప్రభుత్వాన్ని, మా అన్నగారిని కూడా డిమాండ్ చేస్తున్నాం. ఈరోజున మద్యపానాన్ని నిషేధించడమే కాకుండా ప్రజానీకం ఇతర మత్తు పదార్థాలకు అలవాటుపడకుండా చూడవలసిన అవసరం ఉంది. అందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది. చట్టాన్ని పటిష్టవంతంగా అమలు చేయడానికి అందరూ దోహదపడాలని కోరుతూ మీ దృష్టికి ఒక విషయం తెస్తున్నాను. It is a social evil that should be stopped - అలాగే రాజీవ్‌గాంధీగారు కూడా అన్నారు, it is a social evil, we will cooperate and stamp out and weed out - అని చెప్పడం జరిగింది. అయితే ఈవేళ ప్రధానమంత్రిగారు ఆ విధంగా ఈ విషయం గురించి ఎప్పుడూ స్పందించలేదు. నేను మనవిచేసేది – గతంలో మన రాష్ట్రంలో నార్కొయిట్స్‌కు అంత పెద్ద పేరు ఉండేది కాదు. అలాంటిది గత ఐదు సంవత్స రాలుగా నార్కొయిట్స్‌కు రాష్ట్రం పేరుపొందింది. ఇట్లా ఎందుకు జరిగిందనేది మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది. అందుకు కారణం దాదాపు ప్రతిచోటా గంజాయి సాగు అపరిమితంగా జరుగుతోంది. దాని గురించి ఈ ఆగస్టు హౌస్‌లో డిస్కషన్‌కూడా జరిగింది. గంజాయి కల్టివేషన్‌గురించి, అలాగే ఇల్లిసిట్ ట్రాఫిక్ గురించి గతంలో ఈ సభలో చర్చలు జరిగాయి. గతంలో స్థానికంగా వున్న శాసనసభ్యులు ఇలాంటి వాటిని ప్రోత్సహించిన వృత్తాంతాలు కూడా వున్నాయి. కాబట్టి వాటిని కూడా బేస్ చేయవలసిన అవసరం ఉందని

మనవిచేస్తున్నాను. It is a social evil which has to be controlled. It will generate lot of evil in the younger generation. ఈవేళ మద్యపానాన్ని నిషేధించడమే కాదు, దానిని పటిష్టంగా అమలుచేయగలిగే శక్తి, స్ఫూర్తి కూడా ఈ ప్రభుత్వానికి ఉంటుందనే నేను ఆశిస్తున్నాను. ఇక గవర్నరుగారి ప్రసంగంలో వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ గురించి చాలా చెప్పడం జరిగింది. ఇన్ఫెంట్ మోర్టాలిటీ రేటు చాలా ఎక్కువగా ఉంది. గత ఐదు సంవత్సరాలలో స్త్రీలు, పిల్లల పట్ల తగినంత శ్రద్ధ తీసుకోలేదన్న విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. ఈవేళ అన్ని చోట్ల థర్డ్ జనరేషన్ బిడ్డలు వచ్చి ఉన్నారు. చైల్డ్ మదర్స్ రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. అందు వల్ల వారికి సరైన వైద్య సదుపాయం అందేందుకు గాను పి.హెచ్.సి.లు, డిస్పెన్సరీలు సరైన విధంగా పనిచేసేట్టు ప్రభుత్వం చర్యతీసుకోవాలని నేను కోరుతున్నాను. ముఖ్యంగా పల్లెటూళ్ళలో మొత్తం వ్యవస్థ చాలా దారుణంగా ఉంది. కాబట్టి గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ఈ ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని వ్యవస్థను పునరుద్ధరిస్తుందని ఆశిస్తున్నాను. అట్లాగే, చైల్డ్ అండ్ వుమెన్ వెల్ఫేర్ చూసుకుంటె, తగిన న్యాయం జరగలేదు. ప్రత్యేక ఉపాధికల్పన చేపట్టాలి. రిజర్వేషన్లు అప్పుడు మేము అమలుచేశాము. ఆరోజు 30 శాతం ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించడం జరిగింది. 1989లో ఆస్థి హక్కు కూడా కల్పించాము. అదే విధంగా ప్రతి డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సులో కూడా మహిళా ప్రాంగణాలు, ప్రెగ్నెంట్ లేడిస్‌కు ఫైనాన్షియల్ సపోర్టు ఇవ్వడం యిట్లాంటివి అన్ని కూడా చేశారు. కానీ, ముఖ్యంగా దృష్టిలో వుంచుకోవలసిన విషయం ఏమిటంటే, అక్రమం, అన్యాయాలకు గురి అవుతున్నప్పుడు చర్యతీసుకోవడం లేదు. గత ప్రభుత్వం చాలా విఫలం అయింది. అనేక చోట్ల అనేక రకాలుగా మహిళలు అన్యాయానికి గురి అవుతుంటె ఏమాత్రం పట్టించుకో లేదని స్పష్టంగా మనవిచేస్తున్నాను. వినేటటువంటి, పట్టించుకునే నాథుడు లేడు ఆ ప్రభుత్వంలో. ఇవాళ, యీ ప్రభుత్వం పటిష్టంగా, న్యాయస్థానాలుగాని, పోలీసు స్టేషన్లుగాని మహిళలకు ఏర్పాటుచేసి సంపూర్ణమైన న్యాయం జరిగేటట్లు చేయాలని నేను రిక్వెస్టు చేస్తున్నాను. గత ప్రభుత్వం చేసిన అన్యాయాలకు, అక్రమాలకు ఎంతో మంది మహిళలు బలి అయ్యారు; సమిధలయ్యారని మీ అందరికి కూడా మనవిచేస్తున్నాను. ఇవాళ మెడికల్ అండ్ హెల్త్ విషయం చూస్తే, ప్రత్యేకంగా నిజామ్ హాస్పిటల్ ఒక ఎగ్జాంపుల్; మెడికల్ సైన్సెస్‌లో ఎంతో పేరు ప్రతిష్టలు వస్తున్న హాస్పిటల్. గత 5 సంవత్సరాలలో దాన్ని నిర్వీర్యం చేశారు. యీ పరిస్థితుల్లో అది ఒక జనరల్ హాస్పిటల్‌గా తయారైంది కాని ఒక సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్‌గా లేదు; యిది కేవలం వారి రాజకీయాల నిలయంగా మారిపోయింది. ఆ హాస్పిటల్‌పై ప్రత్యేకంగా శ్రద్ధవహించక పొలిటికల్ వెండెట్టాగా ఆ హాస్పిటల్‌ను చేయడం జరిగింది. మిగతా హాస్పిటల్స్‌లో కూడా తగినన్ని ఫెసిలిటీస్ ఏర్పాటు చేసి ఆన్‌పార్ విత్ నిమ్స్ డెవలప్‌చేయాలని రిక్వెస్టు చేస్తున్నాను. మీ అందరికి ముఖ్యంగా మనవిచేసుకునేది ఏమనగా – ఎగ్రికల్చర్‌కు సంబంధించి గత మూడు సంవత్సరాలుగా పంట దిగుబడి పడిపోయింది. 129 కోట్లు వుండేది; 1993–94లో 110 కి పడిపోయింది. కన్‌సిడరబుల్ లాస్ ఫర్ ఫుడ్‌గ్రైన్స్ జరిగింది. ఇవాళ పాపులేషన్ ఎక్కువగావున్నది. మన ఫుడ్ ప్రొడక్షన్ గణనీయంగా తగ్గిపోవడంవల్ల ఎకానమీ మొత్తం దెబ్బతినే ప్రమాదం

వున్నది. కాబట్టి, ఇవాళ, నేచురల్ కలామిటీస్ ఏది వచ్చినా కూడా అన్ని విధాలుగా గత ప్రభుత్వం, 5 సంవత్సరాలలో రైతులకు ఏమీ చేయలేకపోయింది. వారి పరిస్థితి చాలా మిజరబుల్‌గా ఉంది. అవిధంగా జరగకుండా యీ రాబోయే 5 సంవత్సరాలలో యీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. గతంలో రూ. 67 కోట్లు ఎరువులపై కేంద్ర ప్రభుత్వం అందించిన డబ్బులు రైతులకు, చిన్న, సన్నకారు రైతులకు అందించలేదు. వారి వడ్డీ రాయితీ డబ్బులు కూడా అందించలేదు. పేద ప్రజానీకం, చిన్న రైతాంగం గురించి ఒకసారి కూడా గత ప్రభుత్వం ఆలోచించలేదని మీ దృష్టికి తెస్తున్నాను. అట్లాగే రూ. 50 హార్సుపవర్‌కు వున్నది తీసివేయడంవల్ల ఎంతోమంది రైతులు దెబ్బ తిన్నారు. కన్‌సిడరబుల్ లాస్ కనిపిస్తున్నది. ప్రత్యేకంగా ఎగ్రికల్చర్ ప్రొడ్యూస్ డిస్ట్రిక్టులలో పండించేవారు ఎవరైతే వున్నారో వారిలో చిన్నరైతాంగం పూర్తిగా దెబ్బతిని, రికూప్‌చేసుకోలేని పరిస్థితిలో ఉండిపోయారు. వారందరిని ఆదుకోవాలంటే, ఫైనాన్షియల్ హెల్పు యిచ్చి పైకి తీసుకురావాలని మీ దృష్టికి తెస్తున్నాను. రీహాబిలిటేషన్ ఆఫ్ ఎగ్రికల్చర్ యీజ్ నీడెడ్ వెరీమచ్, ఎందుకంటె, యీస్టు, వెస్టుకోస్టులలో మహారాష్ట్ర నుంచి అన్ని కూడా ఎక్సుపోర్టు ఒరియెంటెడ్ ఆగ్రోబేస్డ్ ఇండస్ట్రీస్ డెవలప్ అయ్యాయి. గత సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం త్రస్టు యిచ్చినప్పటికీ కూడా ఎక్కడ కూడా ఒక్క ఎగ్రికల్చర్ ఇండస్ట్రీని సెటప్ చేయలేదు. యీ రాష్ట్రంలో ఇండస్ట్రీస్‌ను ఇంప్రూవ్ చేయాలి; ఉద్యోగ అవకాశాలు వస్తాయి. యివన్ని చూసుకుంటే, యీ 5 సంవత్సరాలలో ఎన్నో సంవత్సరాలు వెనకబడిపోయామని స్పష్టంగా తెలుస్తూనే వుంది. ముఖ్యంగా ఎక్సుపోర్టు ఓరియెంటెడ్ ఫుడ్ ప్రొడక్టులకు సంబంధించి అన్ని కూడా ఈ హైదరాబాదు, బెంగుళూరు చుట్టు ప్రక్కల విపరీతంగా ఇండస్ట్రీస్ పెట్టడానికి పొటెన్షియల్‌గా వుంది. ది ఆపర్చ్యునిటీస్ ఆల్‌వేస్ టేకెన్ బై ది అదర్ స్టేట్స్. కాని మన రాష్ట్రానికి ఇంప్రూవ్ చేయలేని పరిస్థితి కల్పించారు కాబట్టి దాన్ని మళ్లీ పునరాలోచనలు చేసి, పునరుద్ధరించి అన్ని విధాలుగా చేయాలని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా వరల్డు బ్యాంకు వర్కు విషయం చాలా శోచనీయంగా వున్నది. రూ. 270 కోట్లు ప్రపంచబ్యాంకు నిధులు తెచ్చారు. ఆరోజు, 1987–88 లో ఒకసారి ఫ్లడ్ వచ్చింది. ఆ ప్రభుత్వం వుండగా, పంపిన రిపోర్టు ఆధారంగానే డెల్టా సిస్టమ్ యింప్రూవ్ చేయాలని రూ. 270 కోట్లు రిలీజ్‌చేయడం జరిగింది. ఇవాళ, దాని ప్రాతిపదికగా ప్రపోజల్స్‌ను కాదని మార్చివేసి మొత్తండెల్టా సిస్టమ్‌ను చిన్నాభిన్నం చేశారు. దాదాపు 100–200 పర్సెంటు ఎక్సెస్ టెండర్లు యిచ్చి ఎక్కడకూడా ఏ కార్యక్రమం, ఏ పని కూడా సరిగా జరగకుండా చేశారు. ఎన్నో వేల ఎకరాలలో పంట నష్టమైంది. కృష్ణా డెల్టా, గుంటూరు డెల్టా నష్టపోయింది గత ప్రభుత్వంలో అని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రత్యేకంగా యిది గోల్‌మాల్ చేయడానికి యీ రకంగా చేయడానికి ప్రయత్నాలు జరిగాయని మేము చెప్పకపోయినాకూడా అందరికి తెలుసు. యీ టెండర్స్ గోల్‌మాల్‌వల్ల, డెల్టా సిస్టమ్‌ను రెన్యూ చేయడానికి గాని వరల్డు బ్యాంకు డబ్బులు యివ్వలేని పరిస్థితి వున్నది. కాబట్టి, రైతాంగానికి తీరని నష్టం చేసింది ఆ ప్రభుత్వమే అని స్పష్టంగా మనవిచేస్తున్నాను. ఇవాళ, కొల్లేరు సరస్సు, భూమి అన్యాక్రాంతం చేసి అంతా ఆక్రమించుకుని ఎక్కడికక్కడ లెక్కలేని విధంగా తీవ్రనష్టానికి గురి చేశారు. కృష్ణా జిల్లా, వెస్టుగోదావరి జిల్లా గురించి స్పష్టంగా మనవిచేస్తున్నాను.

ప్రత్యేకంగా యీ డ్రైనేజి వర్కులలో ఓల్డు సిస్టమ్‌లో గత ప్రభుత్వం చేసిన అన్యాయం అంతా యింతా కాదని మనవిచేస్తున్నాను. గత ప్రభుత్వం చిత్తశుద్ధితో చేయలేదు. గత ప్రభుత్వం చేయలేని కార్యక్రమాలన్నీ కూడా యీ రైతుపరంగా ఆలోచన చేసి, యీ ప్రభుత్వం చేస్తుందనే విధంగా రూపొందిస్తారా? టేకప్‌చేస్తారా? చేయాలని నేను కోరుకుంటున్నాను. డ్రైనేజి సిస్టమ్‌లో సి.ఆర్.పి. చేసిన కార్యక్రమాలన్నిటిలో కూడా రూ. 32 లక్షలు ఎస్టిమేట్‌చేసిన దాన్ని సి.ఆర్.పి. స్టాండర్డ్సు అని చెప్పి రూ. కోటి 80 లక్షలు చేయడం జరిగింది. అది 50 లక్షల కంటె ఎక్కువ పని జరగదు. ప్రతిచోట నుంచి వచ్చిన డబ్బు దుర్వినియోగం చేయడం జరిగింది. ప్రతి టెండరు 100 మంది నుంచి 200 పర్సెంటు దాకా ఎక్సెస్ చేయడం జరిగింది. ఇవాళ వేలు, లక్షలు తీవ్రనష్టానికి అక్కడి రైతాంగం గురి అయింది. అనేకవిధాలుగా చెప్పినాకూడా గత ప్రభుత్వం పట్టించుకోకుండా అనేక రకాల నష్టానికి గురి చేసింది. కాబట్టి, యీ ప్రభుత్వం అది రెక్టిఫై చేసి, రైతాంగానిని ఆదుకోవాలని నేను కోరుకుంటున్నాను. ఆఖరుకు లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ యీ రాష్ట్రంలో చూసుకుంటె చాలా పతనం అయింది. అనేకరకాలుగా ఫాక్షనల్ పాలిటిక్సు ఎక్కువ అయ్యాయి. ఎక్కడికక్కడ పొలిటికల్ వెండెట్టా తీసుకుని ప్రత్యేకంగా హింసించడం వల్ల గత 5 సంవత్సరాలలో పాక్షనల్ పాలిటిక్సు పెరిగాయి. ఫాక్షనల్ పాలిటిక్సును రూపుమాపడానికి ప్రత్యేకంగా కార్యక్రమం చేపట్టి శాంతి భద్రతలు నెలకొనేటట్లు చేయాలని ప్రార్థిస్తున్నాను. యిట్లాంటివి అవాయిడ్ చేయాలి. టాడాను యిదివరకు దుర్వినియోగం చేయడం జరిగింది. గత ప్రభుత్వం హయాంలో విజయవాడలో మహిళలపై అనేక సంఘటనలు జరిగాయి అని మీకు స్పష్టంగా మనవిచేస్తున్నాను. హ్యూమన్ రైట్స్ ప్రివిలేజెస్ గాని, సిటిజన్స్ ప్రొటెక్షన్ గాని, వీటన్నిటికి కూడా వితిన్ ది ఫ్రేమ్‌వర్కు ఆఫ్ అవర్ కాన్స్టిట్యూషన్ ప్రొటెక్షన్ కల్పించాలి. అడ్మినిస్ట్రేషన్ వర్కు చాలా స్లాక్‌నెస్ అయింది అప్పుడు. పై నుంచి కింది స్థాయివరకు, సెక్రటేరియట్ దగ్గరనుంచి గ్రామస్థాయి వరకు అడ్మినిస్ట్రేషన్ చాలా – జీరోగా వుండేది. ప్రతిచోట కూడా అడ్మినిస్ట్రేషన్ స్లాక్‌నెస్‌వల్ల ప్రజలు అనేక విధాలుగా కష్టనష్టాలకు గురి అయ్యారు. కాబట్టి, ఇవాళ, మేము ప్రత్యేకంగా కోరేది ఏమిటంటె, అధికారులుగాని, అందరూ అడ్మినిస్ట్రేషన్‌లో యీ అకేషన్‌కు రైజ్ చేసి, డిసెంట్రలైజ్ చేయాలని కోరుతున్నాను. రెడ్ టేపిజమ్‌ను మరచిపోవాలని మీకు స్పష్టంగా మనవిచేస్తున్నాను. యీ రెడ్ టేపిజమ్ అనేక అనర్థాలకు, అవాంతరాలకు గురి చేస్తుందని మనవిచేస్తున్నాను.

ప్రొటెక్షన అఫ్ హ్యూమన్ రైట్స్ విషయం మాట్లాడదలచుకున్నాను. హ్యూమన్ రైట్స ప్రొటెక్షన్ విషయం తీసుకున్నప్పుడు, అనేక విధాలుగా అన్యాయానికి గురి అయిన వారిని రక్షించాలని ప్రత్యేకంగా కోరుతున్నాను. మద్యపాన నిషేధ ఉద్యమంలో పనిచేసిన మహిళల మీద అమానుషంగా, అనవసరంగా గత ప్రభుత్వంలో పెట్టిన కేసులను ఎత్తివేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పినందుకు వారిని అభినందిస్తున్నాను. అంతేకాకుండా తక్షణమే ఎత్తివేయవలసిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను. అందరికి, ముఖ్యంగా మహిళలకు ప్రత్యేక రక్షణ కల్పించాలని కోరుతున్నాను. గవర్నర్‌గారి ప్రసంగంలో పొలసీ

డెసిషన్స్ విషయంలో చాలా యిచ్చారు. వీటన్నింటినీ సమర్థించడానికి అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మా పార్టీపరంగా ముఖ్యంగా మనవిచేసేది ఏమంటే, ఇది మా పార్టీ ఆశయాలకు అనుగుణంగా రిఫ్లెక్ట్ అవుతూ వుంది. ప్రజల ఆశయాలు కూడా రిఫ్లెక్ట్ అవుతున్నాయి. ప్రజల ఆశయాలను ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆశిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- అధ్యక్షా, పదవ శాసనసభలో గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలపడానికి నాకు అవకాశం యిచ్చినందుకు మీకు, మా పార్టీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, పాపం, గవర్నర్ కృష్ణకాంత్‌గారు కాన్‌స్టిట్యూషనల్‌గా గవర్నర్. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వంలో వున్నవారు – వ్రాసియిచ్చిన వారు – ఏమి చదవమంటే వారు అదే చదవడం జరిగింది. దానికి వారికి మా పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారి ప్రసంగంలో ఎన్నో ప్రశ్నలు వున్నాయి. గవర్నర్‌గారు వారిని అడిగేది వుండె. వారిని అడగనందుకు అటు తెలుగుదేశం పార్టీవారు కూడా వారికి (గవర్నర్‌గారికి) కృతజ్ఞతలు చెప్పవలసి వుంటుందని నేను మనవిచేస్తున్నాను. ఎలక్షన్స్ జరగకముందు రామారావుగారు ఉపన్యాసాలు యివ్వడం జరిగింది. అతను మాత్రమే కాకుండా ***

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇవన్నీ అనవసరం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- అధ్యక్షా, వారి వినోదభరితమైన ఉపన్యాసాలు, అందులో రామారావుగారు మాట్లాడిన కొన్ని మాటలు మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, ఇందులో అభ్యంతరం ఏమి వుంది? *** ఎలక్షన్స్‌లో తిరగలేదా?

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, through, I appeal to the Hon'ble Members not to draw spouses of any Member into the debate. This House has seen bad scenes. We do not wish that they should be created.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- అధ్యక్షా, *** ఆయనను గురించి ఎంతమంది మాట్లాడలేదు?

శ్రీ పి. అశోక గజపతిరాజు:- *** పాలసీని గురించి మాట్లాడినట్లు అవుతుంది. ***

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వనాలు)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- ***

***Expunged as ordered by the Chair.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇవి రికార్డులోకి పోవు.

Sri P. Ashok Gajapathi Raju:- I request you to kindly delete them from the records of the House.

I am repeatedly appealing to the Members not to bring family members of any Member much less anybody in the Government in the House. Please, do not bring spouses. This is a very very wrong attitude Sir. If you have anything to say on the policy, please come forward. Please don't bring the Members' family on the floor of the House.

శ్రీ మసాల ఈరన్న:- అధ్యక్షా, సభలో లేని వ్యక్తులను గురించి మాట్లాడకూడదు. అధి సభా సాంప్రదాయం కాదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- మీరు ఈ పార్టీలో వుండగా మాట్లాడింది మాకు జ్ఞాపకం వుంది.

శ్రీ మసాల ఈరన్న:- అందుకే నేను ఈ పార్టీలోకి వచ్చాను. సాంప్రదాయబద్ధంగా మాట్లాడాలే తప్ప సభలో లేని వ్యక్తిని గురించి, స్త్రీలను గురించి - మాట్లాడే హక్కు లేదు. వారి ***

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- మా పార్టీలో వుండి పోయిన నువ్వే ***

మిస్టర్ డెప్యూటీ స్పీకర:- అది రికార్డులోకి పోకూడదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- ***

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సభా గౌరవం కాపాడవలసిన అవసరం వుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- ***

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- తరువాత, ఆమె దాన్ని ఖండించడం జరిగింది.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, I once again, through you cutting across the party lines - appeal to the Hon'ble Members of all political parties, not to raise family issues of anobody's families on the floor of the House. Please help us in running this House in a smooth

***Expunged as ordered by the Chair.

manner. Please don't contribute to pandemonium. It is incorrect for a senior Member and the former Minister.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి – ***

(శ్రీ మసాల ఈరన్న నుండి తీవ్ర అభ్యంతరం)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, through you I appeal to the Hon'ble Members. I was also a former Minister at that time and in the Opposition. We had never raised anybody's family issues on the floor of this House. I request the Hon'ble Members to desist volunatarily from raising family issues. Kindly raise the issues of Government – Government policies and on Governor's address, pertaining to the Government policy. Please confine yourself to that.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– ఇప్పుడు జ్ఞాపకం వస్తోందా అశోక్ గజపతిరాజుగారికి. స్మూత్‌గా నడిపించాలనేది అక్కడ కూర్చున్నప్పుడు తప్ప ఇటువైపు కూర్చున్నప్పుడు జ్ఞాపకం రాదా.

(శ్రీ మసాల ఈరన్న నుండి అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- I think I should appeal to the Hon'ble Members. Please don't throw the House into pandemonium. Please help us in running this House.

శ్రీ జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మసాల ఈరన్నగారికి అవకాశం యివ్వండి. మేము వద్దనడం లేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెద్దకూరపాడు):– ఒక సజెషన్. చంద్రశేఖర్‌గారు। మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చరిత్ర బిగినింగ్ నుండి మాట్లాడారు. వారు గవర్నర్‌వ ప్రసంగం గురించే మాట్లాడితే మేము కూడా అట్లాగే మాట్లాడే వారము. కాంగ్రెస్ పార్టీ చరిత్ర మొదటినుంచీ మొదలు పెట్టారు. మేముకూడా చెప్పాలి కదా?

(ఇంటరప్షన్స్).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కూర్చోండి.

(బెల్)

***Expunged as ordered by the Chair.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– అంత ఉలికిపాటు ఎందుకు?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి :– ***

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– కాదు·····

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి – ఎట్లా కాదండీ? ***

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– సబ్జెక్ట్ గురించి మాట్లాడండి

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి :– ***

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– మళ్లీ అందులోకే వెడుతున్నారు

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి :– తప్పకుండా చెబుతాను· *** రాజ్యాంగం ప్రకారం ముఖ్యమంత్రిగారికి అధికారం ఉంది మంత్రులకు పోర్ట్‌ఫోలియోలు కేటాయించే హక్కు వారికుంది· కానీ······

(ఇంటరప్షన్స్)

శ్రీ మసాల ఈరన్న:– ఇది మంచి సాంప్రదాయం కాదు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి .– సాంప్రదాయం మాకు నేర్పకండి·

శ్రీ డి నాగేందర్.– వాళ్ళు మాట్లాడినప్పుడు ఎటువంటి అభ్యంతరం మేము చెప్పలేదు· దయచేసి మా పార్టీ తరఫున మాట్లాడే వారికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను·

శ్రీ టి· ముద్దుకృష్ణమనాయుడు:– ఏదయితే సభ్యులు లేవదీస్తున్నారో – *** అని చెప్పారు· ఈరోజు కాంగ్రెస్ పార్టీ వారు సి·ఎం·లను ఎక్కడనుంచి వేస్తున్నారు· మంత్రుల పోర్ట్‌ఫోలియోలు సీల్డ్ కవర్స్‌లో ఢిల్లీ నుంచి వస్తున్నాయి· ఇది మా పార్టీ వ్యవహారము; ఇందులో వారికి సంబంధము లేదు·మా పార్టీలో డిస్కస్ చేసుకోవచ్చు· వెస్ట్ బెంగాల్‌లో కమ్యూనిస్టు గవర్నమెంట్ ఉంది· పార్టీపరంగా ఎవరిని మంత్రులను చెయ్యాల

***Expunged as ordered by the Chair.

చర్చించుకుని చేస్తున్నారు. తప్పు లేదు. సి.ఎం.లను డిస్కెడ్ చెయ్యడం లేదు. భారత రాజ్యాంగం ప్రకారం అయా పార్టీలపరంగా చర్చించుకుని, ఎవరు ఉండాలన్నది నిర్ణయించు కునే సాంప్రదాయం ఉంది కనుక ఇబ్బిందేమీ లేదు. ఆమె అఫిషియల్ ప్రోగ్రామ్స్కు వెళ్ల లేదు. ప్రయివేట్ ఫంక్షన్స్లో వెళ్లింది. పార్టీ కార్యకర్తలు కోరితే వెళ్లింది. సినిమా ఫంక్షన్స్కు వెళ్లడం జరిగింది. తప్పు లేదు. శాసనసభలో సభ్యులు కాని వ్యక్తులను గురించి చర్చించడం మంచి సాంప్రదాయం కాదు. సాంప్రదాయ విరుద్ధము. దీనిని రికార్డు నుంచి తొలగించాలని కోరుతున్నాను.

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

ఇదే శాసనసభలో *** దానిని మేము ప్రస్తావిస్తే రికార్డునుంచి తొలగించారు. రికార్డు చూడండి. *** ఆ విషయమే అసెంబ్లీలో ప్రస్తావిస్తే, రికార్డునుంచి తొలగించారు. ఈ రోజు *** మాట్లాడడం మంచిది కాదు. ఆ విధంగా సభలో లేని వ్యక్తిని గురించి పదే పదే చెప్పి, టైం వేస్టు చెయ్యడం మంచిది కాదు. స్పీకర్గారూ తమరు ఎక్కువ టైమ్ ఇవ్వకుండా, రికార్డునుంచి తొలగించాలి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

మిస్టర్ స్పీకర్:- ఏ రూల్ క్రిందో చెప్పండి.

Sri Ch. Rajeshwara Rao:-Under Chapter-V, Rule 18 - scope of discussion - on Governor's Address Rule 19, "During the limited time allotted, the House shall be at liberty to discuss the matters referred to in such Address on a Motion of thans moved by Members and seconded by another Member" - అధ్యక్షా, ఈ పద్ధతిలోనే గవర్నర్ అడ్రస్ మన ముందు ఉంది. వారి అడ్రస్ పైన థాంక్స్ మోషన్ వచ్చింది. గౌరవ శాసనసభలో సభ్యుల చర్చ సరళి ఒక క్రమంలో ఉండాలని వాగ్దానం చేశాము. గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్న అంశాలను గురించి మాత్రమే చర్చ జరగాలి. దానికి విరుద్ధంగా పోవడం న్యాయం కాదు. ఏ పక్షానికయినా ఇది న్యాయం కాదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెబుతూ చంద్రశేఖర్గారు మాట్లాడినప్పుడు 1983వ సంవత్సరం నుంచీ జరిగిన సంఘటనలతో సహా చెప్పడం జరిగింది. దూషించడం జరిగింది.

***Expunged as ordered by the Chair.

శ్రీ మసాల ఈరన్న:- లేడీస్ గురించి చెప్పలేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మాట్లాడనివ్వకపోతే ఎట్లా? వారికి చెప్పండి. చంద్ర శేఖర్‌గారు మాట్లాడిన మాటలు రికార్డులో వున్నాయి. అందువల్ల దయచేసి మాట్లాడ నివ్వండి. గౌరవ సభ్యులు పత్రికలలో వచ్చిన వాస్తవాన్ని - ఎక్స్‌ట్రా కన్‌స్టిట్యూషనల్ అథారిటీ అనేది బాగుండదు అనే అభిప్రాయంతో మీ దృష్టికి తెచ్చారు. కొన్ని సంఘటనలు ప్రసంగం చేసేటప్పుడు చెప్పవలసి వస్తుంది. ఇది తప్పు కాదు. మాట్లాడడానికి అనుమతి నివ్వాలి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the Rule position is clear. Everything is clear. The Hon'ble Members who spoke earlier on the Motion of thanks, never brought in the Minister or any other Minister. Even when we were in the Opposition, we never brought various spouses of any ministers on the floor of this House.

This is wasting of fourth public time Sir. I appeal once again - Sir, this is my third or fourth appeal to the Hon'ble Members. Please do not throw the House into pandemonium. Please reflect on the good and bads of all public policy. Let us all here, confront the problems that are facing our Nation and our State. Let us give up the idea of confronting one another. I am appealing to the Hon'ble Members, please cooperate with the Government.

మిస్టర్ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారూ, డిస్కషన్ జరుగుతున్నది గవర్నర్ అడ్రస్ గురించి. Whatever you wanted to talk that should be in relating to the Governor's Address. ప్రయివేట్ వ్యక్తుల గురించి ఇక్కడ మాట్లాడడం మంచిది కాదు. ఈ సాంప్రదాయం లేదు. ప్రయివేటు వ్యక్తుల పేర్లు ఇక్కడ తెచ్చింది, వారి గురించి మీరు మాట్లాడింది రికార్డులోకి పోదు. This is not injustice. This is what we are following. Let us not deviate from this practice.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది మరీ అన్యాయం మీరు చేసింది అధ్యక్షా.

శ్రీ మసాల ఈరన్న:- ఇది సభా సాంప్రదాయం....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- ప్రతిపక్షాలు మాట్లాడే మాటలు, ప్రతిపక్షాల గొంతు నొక్కితే ఎట్లా? అసెంబ్లీలో నొక్కుతారు. బయట మీరు ఏమీ చెయ్యలేరు.

మిస్టర్ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డి గారూ......

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- 1985లో నేను ఎం.ఎల్.ఏ.గా వున్నాను. రామారావుగారి సతీమణి బసవ తారకం ఉండేవారు. వారున్నప్పుడు ఒక్క మాట కూడా మేము మాట్లాడ లేదు. వారంటే గౌరవం ఉంది. ఇప్పుడు కూడా ఆమె గురించి తప్పుగా చెప్పడం లేదు. ఆమె చెప్పిన మాటలే మీ దృష్టికి తెస్తున్నాను.

Mr. Speaker:- That chapter is over. I have already given my opinion. Please be seated. Come to the point.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- ఓవరా? ముద్దుకృష్ణమనాయుడుగారు బయట వకాలత్ చేస్తున్నారు. ఇక్కడా వకాలత్ చేస్తున్నారు *** మేము ఏమీ అనడం లేదు.

(ఇంటరప్షన్స్)

(శ్రీమతి ఇ. సీతారామమ్మ, శ్రీమతి వై. సీతాదేవి, తదితర సభ్యులు లేచి, అభ్యంతరం తెలుపసాగారు)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- మంత్రిపదవులను నిర్ణయించేది ముఖ్యమంత్రిగారు. ఈ మాట నేను కాదు అనేది, వారి పార్టీ ఎం.పి. దగ్గుపాటి వెంకటేశ్వరరావుగారు కూడా ఖండించారు. ఇది బాగాలేదు.

Mr. Speaker:- Mr. Janardhan Reddy, once the Speaker has given his opinion, you are not supposed to raise the same issue.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- ఒపీనియన్ మీరు ఇట్లా ఇస్తే మేము మాట్లాడే అవసరం ఉండదు. ఏకపక్షంగా పోతే కాదు. మీ మీద మాకు గౌరవం వుంది. అసెంబ్లీ ప్రారంభ మయి నాలుగు రోజులయింది. ఈ విధంగా చేస్తే ఎట్లా? గవర్నరు ప్రసంగంలో లేని ఎన్నో మాటలు మాట్లాడారు. అవన్నీ రికార్డునుంచి తొలగించండి. అప్పుడు నేను ఒప్పు కుంటాను. గవర్నరు ప్రసంగం మీద కాకుండా వేరే విషయాలు ఇద్దరు గౌరవ సభ్యులు మాట్లాడారు. అవన్నీ కూడా రికార్డునుంచి తొలగించండి.

***Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారు ఒక్క నిముషం. You are a senior Legislator. You talk on the policy satement. Let us not go out of the purview of the House.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరు స్పీకర్‌గా వున్నారు. మేమంతా మీకు మర్యాద ఇస్తున్నాము. గౌరవంగా చూస్తున్నాము. అధ్యక్షా, ఇరు పార్టీల వారినీ రెండు కళ్ళతో చూడండి. వారు ఏవయినా గవర్నరు ప్రసంగం నుండీ బయటివి మాట్లాడినవి ఉంటే అవి రికార్డుల నుంచే తొలగించండి. నేను మాట్లాడినవి ఉంటే అవే తొలగించండి. వారు మాట్లాడినవి తొలగించకుండా మావి తొలగిస్తామంటే ఎలా? ఎంతవరకూ న్యాయమో చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- చంద్రశేఖర్‌గారు మాట్లాడినవి విథిన్ ది పర్వ్యూ చెప్పారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రాజేశ్వరరావుగారంటే మాకు గౌరవం వుంది. ఒకసారి అసెంబ్లీలో వారే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలకు బాధపడి ఆరోజు వారే ఎన్.టి.ఆర్.ను నడిబజారులో ఉరికంభం వేయాలని చెప్పారు. వారే ఆరోజులలో చెప్పారు.

Mr. Speaker:- Let us come to the point.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను అప్పుడు ఇక్కడే వున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- పాయింటాఫ్ క్లారిఫికేషన్. గౌరవ శాసన సభ్యులు జనార్ధన్‌రెడ్డిగారు చాలా అనుభవజ్ఞులు. ఏ సందర్భంలో ఏ సత్యాన్ని చెప్పాలో చెప్పగల శక్తి గలవారు. ఈసారి నా ప్రస్తావన చేస్తూ వారు చెప్పిన మాట పూర్తిగా సత్యదూరం. అవసరం అయితే రికార్డులు తెప్పించి చూడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- రికార్డులలో ఎలాగూ ఉంటాయి. కాదనలేము. నేను మనవిచేసేది ఏమంటే ..... రికార్డుల నుంచి ఏవయితే తొలగిస్తామన్నారో వారిద్దరు మాట్లాడినవి కూడా గవర్నరు ప్రసంగానికి సంబంధం లేనివి ఏ వాక్యాలయితే ఉన్నాయో అవి కూడా తొలగించండి. మీరు ఆ రూలింగు ఇవ్వండి. నేను మాట్లాడతాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, our Rules are very very clear on the scope of discussion. Whenever a Member transgresses the scope, the Rules provide that any Hon. Member can raise the point of order at that particular point of time so that no inaccuracies might creep into the records and our

discussions are purposeful. The Hon. Member speaking in this House did not raise anything at that point of time. He insists on throwing this House into pandemonium by bringing extraneous considerations. This is unparliamentary. Our Members have brought it to his notice at that particular point of time, but he persists in the audacity of dictating to the Speaker. This is unbecoming of any Member, however long his seniority may be I once again appeal to the Hon. Members in general and Mr. Janardhan Reddy in particular kindly to confine to the debate. Let us have a meaningful debate. Let us serve the poeple in our capacity as people's represenetatives.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, నేను చెప్పిన దానికి మీరు రూలింగు ఇవ్వండి. మీతో నేను మనవిచేసేది – మీరు ఇచ్చే రూలింగు మీరు ఇవ్వండి. వారిద్దరూ గవర్నరు ప్రసంగంలో బయట విషయాలు మాట్లాడినవి ఎలా చేస్తాను, నేవి ఎలా చేయను అని చెప్పండి. నేను ఒప్పుకుంటాను.

Mr. Speaker:- Please confine to the debate. Here, there is no question of ruling. I ahve given my opinion.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నాకు ఇచ్చారు. నా గురించి చెప్పారు కదా. ఆ పాయింట్ తీసి వేస్తామన్నారు. మీరు నా మాటలు రికార్డుల నుంచి తొలగిస్తామన్నారు. వారు మాట్లాడిన మాటలు కూడా తొలగించండి.

మిస్టర్ స్పీకర్:- బయట సంబంధించిన వ్యక్తుల గురించి వారు మాట్లాడలేదు. మీరు రిఫర్ చేశారు. I have expunged the entire matter pertaining to that issue. చంద్రశేఖర్ మాట్లాడినప్పుడు బయట వ్యక్తుల గురించి మాట్లాడినట్లు లేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సీతాదేవిగారు, చంద్రశేఖర్‌గారు ఇద్దరూ మాట్లాడారు. రికార్డులున్నాయి. గవర్నరు ప్రసంగానికి సంబంధములేని విషయాలు చెప్పారు. చూడండి. చూసి నేను మాట్లాడినవి కూడా అలాగే పెట్టండి. ముగ్గురివి చూసిన తరువాత తొలగించండి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I would like to set the record straight. Mr. Chandrasekhar Rao never spoke about the Prime Minister's spouses or Chief Ministers' spouses. Smt. Sita Devi also never spok about anybody's spouse. If they have mentioned about anything, it is about public policy. You are free and most welcome to talk about public policy. We are here to answer on public policy. Discussion on public policy of any kind is most welcome as it adds meaning to the debate.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రులను నియమించడం గవర్నమెంటు పాలసీ కాదా? పోర్టుఫోలియోల గురించి మాట్లాడడం గవర్నమెంటు పాలసీ కాదా? అశోకగజపతిరాజుగారు సీనియర్ లెజిస్లేటర్. చాలా రోజులనుంచే ఇక్కడ ఉన్నారు. పోర్టుఫోలియోల గురించి మాట్లాడడం పాలసీ మ్యాటర్ అవుతుందా, కాదా?

Mr. Speaker:- You are a senior Member. When once I have given my ruling and when once I have given my opinion, you are not supposed to go back. I request the Hon. Member to come to the debate.

శ్రీ డి. శివరాజు:- స్పీకర్‌గారు ఒక విషయం చెప్పిన తరువాత మళ్ళీ అదే మట్లాడడం ఏమిటి?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కూర్చో, కూర్చో, నీకు మంత్రి పదవి వస్తుంది, కూర్చో.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి, జనార్ధన్‌రెడ్డిగారూ ఐ థింక్ మీరు డిబేట్‌లోకి వస్తే బాగుంటుంది. When I have given my opinion, it is not good on the part of any Member to discuss the same issue. Let us come to the debate and save time.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- మేము పర్సన్స్ గురించి డిస్కస్ చేయలేదు. పోర్టుఫోలియోల గురించి ఏదయితే చెప్పారో దాని గురించి మాట్లాడుతున్నాను.

Mr. Speaker:- It is the prerogative of the Government.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నా రిక్వెస్టు ఒక్కటే. ***

(రూలింగ్ పార్టీ నుండి హో, ఓహో అన్న వ్యాఖ్యలు, నవ్వులు)

*** ఎందుకు హేళన చేశారు?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- సర్....

Mr. Speaker:- Let us not go into the aspect.

***Expunged as ordered by the Chair.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నేను స్పీకర్‌గారి పర్మిషన్‌తో మాట్లాడుతున్నాను. మాట్లాడ వద్దు అంటారా? చెప్పండి. స్పీకర్ సర్, మేము ఎప్పుడయినా ఎవరి సతీమణి గురించి మాట్లాడలన్న అభిప్రాయం మాది కాదు. మా గౌరవ సభ్యుడు జనార్ధనరెడ్డిగారి ఉద్దేశ్యం ఏమంటే – ఇది ఒక సందర్భంలో కాదు రెండు సందర్భాలలో క్యాబినెట్ విస్తరణ గురించి, శాఖల గురించి ప్రస్తావన ***

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- కోదండరెడ్డిగారు that is not good.

శ్రీ ఏం. కోదండరెడ్డి:- అందువల్ల వారు ఆ ప్రస్తావన తెచ్చారు తప్పిస్తే దురుద్దేశ్యం కాని లేక మరొకటి కాని కాదు. పోర్ట్‌ఫోలియోలు కాని, శాఖలు కేటా యించడం కాని, మంత్రివర్గ విస్తరణ కాని ఇవన్నీ ముఖ్యమంత్రిగారికి చెందిన అధికారాలు. ముఖ్యమమంత్రిగారు శాఖలు కేటయించాలి అన్నా మంత్రివర్గ విస్తరణ చేయాలన్నా వారు చేయవలసిన పని కాబట్టి ఇది ఎంతవరకూ సమంజసం అన్న మాట సభ దృష్టికి తీసుకురావడం జరిగింది కాని దురుద్దేశ్యం కాదు.

శ్రీ డి. శివరామ్ :- చాలా అన్యాయం. *** గురించి పదే పదే చెప్పడం చాలా అన్యాయం.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- అధ్యక్షా, మొట్టమొదటి సమావేశం రోజు ముఖ్య మంత్రిగారు, సభా నాయకుడు వారు చెప్పిన విధంగా ప్రతిపక్ష నాయకులకు అంతా గుర్తు ఉండి ఉంటుంది. జనార్ధన్‌రెడ్డిగారూ ఇప్పుడు రెండు విషయాలు వెళుతున్నాయి. గత చరిత్రను మరలా పునరావృతం చేయవద్దు. మేము అంతా ఇక్కడ ఉన్నాము. చంద్రశేఖర్ మాట్లాడినప్పుడు కూడా క్లియర్‌గా గత ప్రభుత్వంలో జరిగిన కొన్ని అవకతవకలు చెప్పారు. వ్యక్తిగత విమర్శ లేదు. ఆరోజు ఏవయితే కాంగ్రెస్ పార్టీ తరఫున మీ నాయకులు చేసిన ఆరోపణలు ఉటంకిస్తూ చెప్పారు కాని ప్రత్యేకంగా ఆయన ఏమీ చెప్ప లేదు. గవర్నరుగారి ప్రసంగంలో నీతివంతమైన పరిపలన ఇస్తామని చెప్పారు. కనుక దానికి సంబంధించి కొన్ని ఆరోపణల గురించి ప్రస్తావన చేశారు. కాని వ్యక్తిగతంగా మాట్లాడ లేదు. దయచేసి నేను మరొకసారి మనవిచేసేది గత చరిత్ర వద్దు. అనవసరంగా కాలం వృధా అవుతుంది. రాష్ట్రానికి అవసరమైన ఏమయినా తప్పులుంటే, అవకతవకలు ఉంటే విమర్శ చేయండి. రెండవది – పత్రికలు వారు బయట ప్రశ్నించేటప్పుడు ఎవరయినా ఆన్సర్ చేసు కోవాలి. మంత్రులు కాని, మీరు కాని ఎవరయినా కాని పత్రికలు వారు క్వశ్చన్ చేసినప్పుడు దానికి సంబంధించి ఏదయినా కొంత చెప్పవలసి ఉంటుంది. *** పార్టీలో బాధ్యతగల వ్యక్తి కనుక వారిని అడిగినప్పుడు మాత్రమే వారు సమధానం చెప్పారన్న విషయం దయచేసి

***Expunged as ordered by the Chair.

దృష్టిలో ఉంచుకుని అనవసరమైన వివాదాల గురించి కాకుండా - ప్రజలు ఏమి ఇచ్చారో, ప్రజలు ఏ విధంగా రియాక్ట్యయ్యారో,ఏ స్థానం కల్పించారో మీరు దానిని కూడా దృష్టిలో ఉంచుకుని మాట్లాడాలని మనవిచేస్తున్నాను.

Sri Kanna Laxminarayana:- Sir, I have a point of order.

Mr. Speaker:- You quote the rule.

Sri Kanna Laxminarayana:- One submission, Sir.

Mr. Speaker:- No submission. Your Member will speak now. If you have any point of order, please quote the rule.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ***

మిస్టర్ స్పీకర్:- కోదండరెడ్డిగారు ఒక్కరే అని చెప్పారు. ఇప్పటికే విలువైన టైమ్ చాలా అయిపోయింది. మీరు మాట్లాడాలనుకుంటే చర్చించుకొని తరువాత మీ పేరు ఇవ్వండి. జనార్ధన్‌రెడ్డిగారు మట్లాడండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ***

మిస్టర్ స్పీకర్:- ఎవరికి ఇవ్వడగం లేదు. If you have got any rule, you can quote so that I can allow you to some extent. I have already given my ruling not to bring the name of any outside Member. Let us confine ourselves to discussion on Governor's Address.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ***

Mr. Spaker:- I am not permitting anything. Nothing will go on reecord, whatever Mr. Laxminarayana says. Mr. Laxminarayana, please sit down. I am not allowing anybody except Mr. Janardhan Reddy who will confine to the subject.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- గౌరవనీయులైన పెద్దలు రాజేశ్వరరావుగారు మట్లాడారు. దయచేసి తమరు దానిమీద రూలింగ్ యివ్వండి. ఆల్‌రెడ్డి చంద్రశేఖర్‌గారు, బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడారు. రికార్డులు చూసి సబ్జెక్టుకు కన్‌ఫైన్ అయింది కానిది చూడండి.

***Expunged as ordered by the Chair.

Mr. Speaker:- I have already expressed my opinion. Nothing will go on record pertaining to the persons who are not Members of the House. I have already given my opinion. I request Hon. Member Mr. Janardhan Reddy also to confine to the subject.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, *** గురించి ప్రస్తావన వచ్చింది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- బాపిరాజుగారు కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- గౌరవ ప్రధాన మంత్రిగారు ఓట్ల బిక్షం అడిగారని చెప్పారు.

Mr. Speaker:- That is relating to the Government. The Chief Minister has gone to Delhi and requested the Prime Minister for extending the grant. On that subject itself, he spoke. What is wrong in that? Please confine to the subject. Please use the valuable time of the House purposefully.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను చెప్పేది దానికి కాదు. తమరు అర్థం చేసుకోవడం లేదు. ఎన్నికల సందర్భంగా ప్రధానమంత్రిగారు ఆయన పర్యటన సందర్భంలో ఓటర్లను ఎన్నికల బిక్ష పెట్టమని అడిగారని చంద్రశేఖర్‌గారు అన్నారు. రికార్డులు చూడండి. అది గవర్నరు ప్రసంగానికి సంబంధమా చెప్పండి.

Mr. Speaker:- The grants asked for by the Chief Minister of Andhra Pradesh are pertaining to the Rs. 2 a Kg. Rice Scheme.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారక ముందు సంగతి చెప్పారు వారు. ఎన్నికల సందర్భంలో ప్రధాన మంత్రిగారు ఓటర్లను నాకు బిక్ష పెట్టమని అడిగారని చెప్పడం జరిగింది.

(అంతరాయం)

***Expunged as ordered by the Chair.

శ్రీ డి. ముద్దు కృష్ణమనాయుడు:- ఎ.ఐ.సి.సి. ప్రెసిడెంట్ అన్న విషయం వార్తా పత్రికలలో ఫస్ట్ పేజీలోనే వున్నది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- అయ్యా నేను చెప్పినది కూడా పేపర్లలో వున్నదే. మే ఎం.పి. పెద్దలు వెంకటేశ్వరరావుగారు దానిని ఖండించారు. ఇలా మంత్రుల పోర్టుఫోలి యోల గురించి మట్లాడడం మంచిది కాదని పెద్దల్లుడు గారే దానిని ఖండించారు.

**Mr. Speaker:- Please come to the point.**

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- మా రాజశేఖరరెడ్డిగారు చెప్పారు. విజయభాస్కరరెడ్డిగారు చెప్పారు. మేము కాదనడం లేదు. ఏది చెప్పవలయునో అది చెబుతూ వెళ్ళారు.

మిస్టర్ స్పీకర్:-జనార్ధన్‌రెడ్డిగారు దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

గౌరవ సభ్యుడు:- మీ పట్ల ప్రజలకు ఎంత విశ్వాసం వున్నదో తెలిసిన విషయమే.

మిస్టర్ స్పీకర్:- నేను మాట్లాడడానికి ఎవ్వరిని అలౌవ్ చేయడం లేదు. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- గవర్నరు ప్రసంగానికి సంబంధం లేని విషయాలను నాకన్నా ముందు ఇద్దరు గౌరవ సభ్యులు మాట్లాడారు. అవన్నీ కూడా తొలగించాలి. ప్రధాన మంత్రి గురించి మాట్లాడిన విషయాలను తొలగించము అని అంటే ఎలా సర్?

**Mr. Speaker:- I heard both the parties and I have given my ruling which cannot be questiond by any Member. Please come to the discussion.**

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- నేను చెప్పిన మాటలు విన్నారు. వారు చెప్పిన మాటలు విన్నారు. అసెంబ్లీ సమావేశాలు ఈ మధ్యనే మొదలు అయ్యాయి. నాలుగు, అయిదు రోజులు కూడా కాలేదు. నేను ఎక్కువ వాదన పెట్టుకోవడం లేదు. నాకు ఇష్టం లేదు. ఎందుకంటే తమరి పరిస్థితి కూడా చాలా క్లిష్టంగా వుండవచ్చు. తమరు క్రొత్తగా స్పీకర్ అయ్యారు. మొత్తం అయిదు సంవత్సరాలు స్పీకర్‌గా వుండాలి. నేను మనవిచేసేది ఏమిటంటే ఇప్పటికి అయినా తమరు దయచేసి గవర్నరు ప్రసంగానికి మాత్రమే పరిమితమై వుండాలని అన్నప్పుడు పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు నా ఒక్కనికు కాకుండా మిగతా సభ్యులకు కూడా అదే విధంగా వుంటే బాగుంటుంది. మిగతా సభ్యులు మట్లాడినది కూడా

రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను. అది మీకే వదలివేస్తున్నాను. మీరు ఏమి చేస్తారో చెయ్యండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇక సబ్జక్టుకు రండి. (జనార్ధన్‌రెడ్డిగారితో).

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– 'మీరు మిత్రపక్షాలు. బావా, బావమరదులు'

శ్రీ పి. నాగేశ్వరరావు:– తమరు ఆదేశించారు కాబట్టి మట్లాడమని ఆయనను అడిగాను. ఒకవేళ విత్‌డ్రా చేసుకోమంటే చేసుకుంటాను. వారు ఏదో బంధుత్వాల వరకు వెళ్ళారు. నాకు ఎవ్వరితోను బంధుత్వాలు లేవు. మేము మా అభిప్రాయాలు చెప్పేటప్పుడు ఎప్పుడయినా స్పష్టంగా చెబుతాము. అనవసరంగా అన్నవి విత్‌డ్రా చేసుకుంటే మంచిది. గౌరవంగా వుంటుంది. లేకపోతే if it is going to be debated, I can also debate.

Mr. Speaker:- Come to the point.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– నాగేశ్వరరావుగారు బాధపడాలనే ఉద్దేశ్యంతో నేను మట్లాడ లేదు. కానీ బయట అన్న మాటలు నేను అన్నాను. క్రొత్తగా చెప్పలేదు. 1983–1989 సంవత్సరంలో తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడే పన్నులు అన్నీ పెరిగాయి. డెవలప్‌మెంట్ కార్యక్రమాలు పూర్తి అయ్యాయని చెప్పడం జరిగింది. ఈ గవర్నరుగారు 1989వ సంవత్సరం తరువాత కూడా వున్నారు. వారు ఇప్పటివరకు కూడా గవర్నరుగానే కొనసాగుతున్నారు. నేను మనవిచేసేది ఏమిటంటే, 1982లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. మరి ఆ రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉన్నదీ, ఉత్పత్తి ఏ విధంగా ఉన్నదీ, మీకందరికీ తెలియనిది కాదు. ఆ రోజుల్లో రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సరిపోయేంత ఉండగా, వేరే రాష్ట్రాలకు కూడ మనం కరెంట్ ఇచ్చే వాళ్ళం.

(ట్రెజరీ బెంచీలనుండి అంతరాయం)

మీరు మీ ముఖ్యమంత్రిని అడగండి.

Mr. Speaker:- There should not b any background reference or running commentary. Whatever he wants to speak let him speak.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– కరెంట్ ఉత్పత్తి ఎక్సెస్‌గా ఉండేది. అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధిపరచాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేసింది. ఆ రోజులలో విజయ భాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కిలో బియ్యం రూ. 1.90 పైసలకే ఇవ్వాలని.....

(గౌరవ సభ్యులు శ్రీ మసాల ఈరన్న నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఈరన్నగారూ, మీరు మట్లాడేటప్పుడు మీ ఒపీనియన్ చెప్పండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఇది ఏమిటండీ అధ్యక్షా? మమ్మల్ని మాట్లాడవద్దంటే మేము కూర్చుంటాం. కాంగ్రెస్ పార్టీ వాళ్లను మాట్లడవద్దంటే కూర్చుంటాం.

మిస్టర్ స్పీకర్.- మాట్లాడండి జనార్ధన్‌రెడ్డిగారు. That is why, I am saying again. Please, do not make any noise while the Member is speaking. If at all, you want to say, you can say in your debate.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- అధ్యక్షా, మసాల ఈరన్న 1978 నుండి 1982 వరకు కాంగ్రెస్ పార్టీ ఎం.ఎల్.ఏ.గా వున్నారు. తరువాత జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా...

మిస్టర్ స్పీకర్:- మళ్లీ ఆయన్ని ఎందుకు రిఫర్ చేస్తారు.... ఆయన మళ్లీ ఇంకొకటి మాట్లాడతారు. సబ్జెక్టులోకి రండి.

శ్రీ మసాల ఈరన్న:- వాళ్ల పార్టీలో (కాంగ్రెస్) దొంగలుండబట్టే నేను ఇక్కడ (తన స్థానాన్ని చూపిస్తూ) కూర్చొన్నాను.... వాళ్లకు అధికారం పోవడంతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. మీ అభివృద్ధి గురించి మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- (శ్రీ మసాల ఈరన్ననుద్దేశించి) అక్కడ కూడ పదవి రాకపోతే, అక్కడ (తెలుగుదేశం పార్టీ) కూడ పెద్ద దొంగలున్నారని మళ్లీ ఇక్కడకు వస్తాడు.

శ్రీ మసాల ఈరన్న:- అధ్యక్షా, నాకు అలాంటి ఆశలేదు.

Mr. Speaker:- (To Sri P. Janardhan Reddy) Confine to the subject.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమిటంటే, 1983 మరియు 1985లో తెలుగుదేశం పర్టీ అధికారంలోకి రావడం జరిగింది. 1983కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కిలో బియ్యం రూ. 1.90 పైసలకే ఇచ్చాం. అయితే ఎలక్షన్స్ ముందు రామారావుగారు "నేను కిలో బియ్యం రెండు రూపాయలకు" ఇస్తానని చెప్పడం జరిగింది. అయితే అప్పుడు కూడ సైలెంట్ రెవల్యూషన్ వచ్చింది అనుకుంటాను. వారు ముఖ్యమంత్రి అయ్యారు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చారు. ఆ విధంగా ఇచ్చేటప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దినం దినం ఏ విధంగా ఉన్నదీ నేను వేరే చెప్పనక్కరలేదు. పేద ప్రజలకు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చే

విషయంలో మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. చాల మంచిదే. పేద ప్రజలకు బియ్యం ఇవ్వవచ్చు. కాని రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చినా, 1989లో ప్రజలు.... మరి ఆనాడు ఏ రెవల్యూషన్ వచ్చిందో గవర్నర్ అడ్రస్‌లో చెప్పలేదు.... సైలెంట్ రెవల్యూషన్ మళ్ళీ వచ్చి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడం జరిగింది. నేను మనవిచేసేది ఏమిటంటే, 1983, 1985 లలో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు కిలో బియ్యం రెండు రూపాయలకు ఇచ్చేటప్పుడు రోడ్ల పరిస్థితి, పరిశ్రమల పరిస్థితి – డి.బి.ఆర్. వంటి కర్మాగారాలు మూతపడటం, నిరుద్యోగ సమస్య పెరిగిపోవడం ప్రజలు చూచి, రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చిన ఎన్.టి.ఆర్.ను కాదని కాంగ్రెస్ పార్టీని 1989లో గెలిపించారు. పేద ప్రజలకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారింలోకి రాగానే రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చాం.

1983లో తెలుగుదేశం ప్రభుత్వం కొత్తగా అధికారంలోకి వచ్చినప్పుడు కిలో బియ్యానికి 25 పైసలు సబ్సిడీ ఉండేది; అదే విధంగా 1983–84లో 43 పైసలు, 1984–85లో 66 పైసలు, 1986–87లో 79 పైసలు, 1987–88లో 81 పైసలు, 1988–89లో రూ.1.07 పైసలు మరియు 1989–90లో రూ.1.48 పైసలు సబ్సిడీ ఉండేది. అయినా రాష్ట్రంలో మా ప్రభుత్వం వచ్చిన తరువాత, పేద ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ స్కీమ్‌ను కంటిన్యూ చేస్తూ, 1992–93లోనే కాకుండా, 1994–95 వరకు కూడ కిలో బియ్యంమీద రూ. 3.10 పైసలు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. కిలో బియ్యం రూ. 3.50 పైసలు చొప్పున 20 కిలోలు ఇవ్వడం జరిగింది. సంవత్సరానికి 22 లక్షల 50 వేల టన్నుల బియ్యం మాకు అప్పుడు అవసరం ఉండేది. దానిపైన 682 కోట్ల రూపాయలు సబ్సిడీ చెల్లించడం జరిగింది.

ఇప్పుడు జరిగిన ఎన్నికలు ముందు "నేను కిలో బియ్యం రెండు రూపాయలకు ఇస్తాను, సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుచేస్తాను" అని ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేశారు. ఆ విధంగా ఎన్నికల్లో వాగ్దానాలు చేశారు కానీ ఎప్పుడు అయినా ప్రజల మీద పన్ను వేస్తానని ఒక్కమాట అయినా చెప్పారా అని మీద్వారా అడుగుతున్నాను.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

వారు ప్రజల్ని ఏ విధంగా నమ్మించారంటే రెండు రూపాయల కిలో బియ్యం ఇస్తాం, అభివృద్ధి కార్యక్రమాలు ఆగవు, తరువాత ప్రజల మీద ఎటువంటి పన్నులు వేయమని చెప్పడం జరిగింది. ఎవరెవరు ఏమేమి చెప్పారో చెప్పితే వారికి కష్టం అనిపిస్తుంది. కాబట్టి నేను మనవిచేసేదేమిటంటే, కిలో బియ్యం రూ. 3.50 పైసలకు ఇచ్చి, దానిపైన రూ. 3.10 పైసలు సబ్సిడీ ఇచ్చినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో ప్రాజెక్ట్‌లను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను.

హైదరాబాద్ సిటీలోని రోడ్లు గాని, నేషనల్ హైవేస్ మీద గాని తెలుగుదేశం పార్టీ
అధికారంలో ఉన్నప్పుడు నడవడం కష్టంగా ఉండేది. అటువంటి రోడ్లను ఈ అయిదు
సంవత్సరాలలో కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి చేశాం. హైదరా
బాద్‌కు వచ్చే వాళ్లను అడిగిచూడండి. రోడ్లను వేయించడం గాని, త్రాగు నీటి వసతులు
కల్పించడం గాని, ఫ్లైట్స్ మరియు బస్‌లను నడపడం గాని, ఇటువంటి కార్యక్రమాలను
ఎన్నింటినో తీసుకోవడం జరిగింది. నేను మనవిచేసేదేమిటంటే, రామారావుగారు ఎలక్షన్స్
ముందు చెప్పింది ఒకటి, ఎలక్షన్స్ తరువాత చేసింది ఒకటి. ఎందుకంటే అధ్యక్షా,
1983లో ఎలక్షన్స్‌కు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వాళ్లకు ఏదో మేలు
జరుగుతుందనే ఉద్దేశ్యంతో అప్పుడు ప్రభుత్వోద్యోగస్తులు – ఎన్.జి.ఓ.లు కానీ,
1·20 వేర్వేరు ఉద్యోగస్తులు గాని – ఆశతో ఉన్నారు. కానీ, ఆనాడు వారు ముఖ్యమంత్రి కాగానే
మ· మొట్టమొదటి చర్యగా ప్రభుత్వోద్యోగుల తలలు నరికారు. ఏ విధంగ అంటే –
గవర్నమెంటు ఉద్యోగుల రిటైర్‌మెంటు వయసు 58 సంవత్సరాలుగా ఉంటే దానిని 55
సంవత్సరాలకు తగ్గించడం జరిగింది. అలా 55 సంవత్సరాలకు తగ్గించడం వల్ల పిల్లలకు
ఉన్నత విద్య చెప్పించుకోవడం, పిల్లలకు పెళ్లిళ్లు చేసుకోవడం వంటివి చేసుకునే
సమయంలో యిది జరగడం వల్ల ఎంతోమంది ఉద్యోగులు గుండెపోటువల్ల మరణించడం
జరిగింది. ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. ఎన్నో కష్టాల పాలయ్యారు. ఇది మంచో
చెడో ప్రజాస్వామ్యమో కాదో నేను చెప్పలేను. తర్వాత భాస్కరరావుగారు ఒక నెల
ప్రభుత్వంలో మరల దానిని 58 సంవత్సరాలుగా మార్చారు. ఎప్పుడు వీరి ప్రభుత్వం
వచ్చినా వీరి ఉద్దేశ్యం ప్రభుత్వ ఉద్యోగులను, పేద కార్మికులను ఏ విధంగా హింస పెట్టా
లన్నదే తప్ప మరొకటి లేదు. ముఖ్యమంత్రిగారు, వారి మంత్రులు ప్రమాణ స్వీకారం
చేశాక ఒక జి.ఓ. యిచ్చారు. ప్రభుత్వోద్యోగులకు టి.ఏ.లు., డి.ఏ.లు అభివృద్ధి
కార్యక్రమాలు ఆపి వేయాలని చెప్పడం జరిగింది. ప్రభుత్వోద్యోగులంటే ప్రభుత్వ
విధానాలను అమలుచేస్తూ వారి వద్దనే పనిచేసే మిషినరీ. వారి మీద ఖర్చు అవుతుందంటే –
ఒక కర్మాగారం వుంటే అందులో లాభాలు కావాలంటే, ఉత్పత్తి పెరగాలంటే అక్కడి
యంత్రాంగం, యంత్రాలు సరిగా పనిచేస్తేనే సాధ్యం అవుతుంది. ప్రభుత్వాన్ని నడిపించే
ప్రభుత్వ ఉద్యోగులే వారి యంత్రాంగం కింద లెక్క. వారు సరిగ్గా పనిచేస్తేనే ప్రజలకు
గవర్నమెంటు తీసుకున్న నిర్ణయాలు అందుతాయి. వారిని ఎప్పుడూ టెన్షన్‌లో పెడితే,
ఉద్యోగాలు వుంటాయో పోతాయో టి.ఎ., డి.ఎ.లు, పెళ్లిళ్లకు అడ్వాన్సులు యిస్తారో
యివ్వరో అనుకుంటూ వుంటే వాళ్లు ఎలా పనిచేస్తారు? జి.ఓ. యిచ్చాక అది తనకు
తెలియకుండా జరిగిందని, అధికారులు గాని, మంత్రులు గాని తనకు తెలియకుండా
నిర్ణయాలు చేయడం తగదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేను చిన్న విషయం మాట్లాడితే
దీని మీద ఎం.ఎల్.ఏ.లు, మంత్రులు అడిగారు. అంత పెద్ద నిర్ణయం – 10 లక్షల
మంది ఉద్యోగుల విషయంలో తీసుకున్న నిర్ణయం ముఖ్యమంత్రిగారికి తెలియకుండానే
జరిగిందా? అధికారులు ముఖ్యమంత్రిగారిని కాదనే చేస్తున్నారా? మాకు ఢిల్లీ నుంచి
ఆదేశాలు వస్తాయని అంటున్నారు. మరి వారి పక్కనే ఉన్న ముఖ్యమంత్రిగారికి తెలియ
కుండానే జరిగిందా? అటువంటి వారిపైన ముఖ్యమంత్రిగారు ఏమి చర్యలు తీసుకున్నారు?

ఏ చర్య తీసుకోలేదని చెబుతున్నాను. ఆయన చేసే తప్పు మంది మీద పెడితే ఎట్లా? ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులపట్ల ఎగ్జాంపుల్‌గా ఉండాలి తప్ప, యిలా పొరపాట్లు చేస్తే దేశ ప్రైవేటు యాజమాన్యాల వారు ఇంకా ఎక్కువ తప్పులు చేస్తారని మనవి చేస్తున్నాను.

సుమారు 99 లక్షల తెల్లకార్డులు వున్నాయని సివిల్ సప్లయిస్ మినిస్టర్‌గారు చెబుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక వీటి మీద 25 కేజీల బియ్యం చొప్పున యిస్తోంది. సుమారు 25 లక్షల టన్నుల బియ్యం దీనికి అవుతుంది. దీని ఖర్చులో 682 కోట్ల సబ్సిడీ పోగా 33 కోట్లు అదనంగా అవుతుంది. వారు పేద ప్రజలకు చేసింది ఏమిటి? కిలో మూడున్నర ఉండగా దానిలో రూపాయిన్నర మాత్రమే తగ్గించారు. 25 కిలోల చొప్పున రూపాయిన్నర తగ్గించి యిస్తామంటే ప్రజలు సంతోషపడ్డారు. పన్నులు లేకుండా వుంటాయని సంతోషపడ్డారు. రెండు రూపాయలు పథకం జనవరి ఒకటినుంచి ప్రారంభించామని అన్నారు. ముద్దుకృష్ణమనాయుడు గారన్నారు – ఎం.ఎల్.ఏ.లకు తెలియకుండా విజయభాస్కరరెడ్డిగారు వారి నియోజకవర్గాలలో కొన్ని పనులు చేశారని. మరి ఏ ఎం.ఎల్.ఏ.లకు చెప్పి ఈ మంత్రులు ఈ డిస్ట్రిబ్యూషన్ చేశారు? కనీసం మాకు ఇన్‌ఫర్మేషన్ యివ్వలేదు. ముఖ్యమంత్రిగారు కూడా వెళ్లడం జరిగింది. పేర్లు చెబితే బాధకలుగుతుంది మరి. లక్ష్మీపార్వతీగారు మా నియోజకవర్గంలో యిచ్చారు. ఎందుకు మరి వారు రావడం జరిగింది? మినిస్టరుగారు కనీసం నియోజకవర్గం ఎం.ఎల్.ఏ. అయిన నాకు చెప్పాలి కదా. ఇప్పుడే ఎం.ఎల్.ఏ.లను నిర్లక్ష్యం చేస్తే ఇక ముందు ఎట్లా వుంటుందో?

జనవరి 1 నుంచి కిలో రెండు రూపాయల బియ్యం యిస్తామన్నారు. ప్రజల చేతికి యివి అందకముందే అశోక్‌గజపతిరాజుగారు రూ. 180 కోట్ల సర్ ఛార్జి పన్నులు వేశారు. పెట్రోలు బంకుకు వెడితే లీటరుకు 50 పైసలు ఎక్కువ ఎందుకయిందంటే, బియ్యం కిలో రెండు రూపాయలకు ముఖ్యమంత్రిగారిస్తున్నారు, దానికి కావాలంటున్నారు. ఈ బియ్యం ఎవరికైతే యిస్తున్నారో వాళ్లకు పప్పులు, నూనె యివ్వకపోయినా, వాటికి పన్నులు మాత్రం పెంచారు. ఎవరి వద్దకు వెళ్లినా ఈ రెండు రూపాయల పథకం గురించే। ఈ పన్నులు వేశారని అంటున్నారు. ఎవరికీ యిబ్బంది కలగకుండా యిస్తే సంతోషిస్తామని అంటున్నారు. ఎన్.టి.ఆర్.గారు చేసిన వాగ్దానాలను రాష్ట్ర ప్రజలు నమ్మారు. అత్యధిక మెజారిటీతో కనీవినీ ఎరుగని విధంగా గెలిపించారు. ప్రజల తీర్పు కాదనలేము. మేము తప్పులు చేశామనీ, ఓడిపోయామనీ అంటున్నారు. మేము కాదన్నా ప్రజల తీర్పు కాదనలేము. ఎన్.టి.ఆర్.గారు ఎటువంటి వ్యక్తిని నిలబెట్టినా ఆ వ్యక్తిని చూడకుండా, ఆ వ్యక్తి ఎవరూ ఏమిటీ అని చూడకుండా ఓట్లు వేసి గెలిపించారు. మిమ్ములను గెలిపించిన ప్రజలు। మీమీద నమ్మకం, విశ్వాసం పెట్టుకున్నారు. మేము ఎన్నికయితే రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తాము, సంక్షేమ కార్యక్రమాలు చేస్తాము, అభివృద్ధి కార్యక్రమాలు ఆపము అని ఏదయితే మీరు ఉపన్యాసాలు చెప్పారో ప్రజలు వాటిని నమ్మారు. మేము ఇప్పుడు ప్రతిపక్షంలో వున్నాము. మీరు ఎన్నికలలో ఏవయితే వాగ్దానాలు చేశారో వాటిని

నిలబెట్టుకుంటే మాకు కూడ మాట్లాడే పని ఉండదు. మీరు ఏదయితే చెప్పారో అది చేయ కుండా ఉంటె, ఇక్కడ చూస్తే మేము 26 మందిమే ఉన్నాము అనుకుంటే – రాజకీయం అప్ అండ్ డౌన్ ఉంటుంది. కాని మేము ఏది చెబితే అది చేశాము. మీరు ఆ విధంగా ఒకటి చెప్పి ఒకటిచేస్తే వచ్చే ఎలక్షన్ల నాటికి మీరు 26 మంది కూడా ఎలక్ట్టకారని నేను చెబుతున్నాను.

(శ్రీ మసాల ఈరన్న మధ్యలోలేచి మాట్లాడసాగారు)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– చాలావరకు ఒరిజినల్‌గా వచ్చిన తెలుగుదేశం వాళ్లకు కోపాలు ఉండవు. మధ్యలో కన్వర్ట్ అయి వచ్చినవాళ్లకు కోపాలు ఉంటాయి. మేము 26 మందిమే వున్నాము. ఎలక్షన్లు కాగానే కొంతమంది అన్నారు. వాళ్లల్లో మాట్లాడే వాళ్లు లేరు అని. నిజమే. మాకు మాట్లాడరాదు. మాటలు కాదు పనులు చేయండి అని నేను చెబుతున్నాను. ఈ రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని పన్నులు వేసి ప్రజలను వేధించే పద్ధతి మంచిది కాదు. 180 కోట్ల రూపాయలు దీనికి కావాలని చెప్పి సర్‌ఛార్జి ప్రజలపైన రుద్దుతున్నారు. దీనివలన ఈ రెండు రూపాయలకు కిలో బియ్యం తీసుకునే పేద ప్రజల మీద కూడా టాక్స్ పడుతుంది. సేరుకు రెండు రూపాయలకు కిలో బియ్యంగానే ఇన్‌డైరెక్ట్‌గా వాళ్లమీద ఎంతభారం పడుతుందో చూడాలి. అందువలన దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌లు వెంటనే విత్‌డ్రా చేయాలని, మీద్వారా ముఖ్యమంత్రిగారిని మరియు సేల్స్‌టాక్స్ మినిస్టరుగారిని కోరుతున్నాను. ఇక తెల్ల కార్డుల విషయానికి వస్తే 99 లక్షలు వున్నాయి. వాటిని తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తోంది. నేను కూడా సివిల్ సప్లయిస్ మంత్రిగా వున్నప్పుడు బోగస్ కార్డులను పట్టుకోవడం జరిగింది. అయితే ఆ ప్రాంతాలలో ఎలిజిబిలిటీ వున్న వారికి ఇవ్వడం జరిగింది. ఈరోజు కొత్త ఎం.ఎల్.ఏ.లు వచ్చారు. వచ్చి నెలే అయింది. ఇంకా ఎవరయినా వారి నియోజకవర్గాలలో తెల్లకార్డులు ఇప్పించారో లేదో తెలియదు. ఇప్పించమని కోరుతున్నాను. పేద ప్రజలు చాలా మంది వున్నారు. ఈ 99 లక్షల కార్డులు కాకుండా ఇంకో 20 లక్షల కుటుంబాలు వున్నాయి. కాబట్టి రేషన్‌కార్డులు లేనివారికి ఇప్పించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, సంపూర్ణ మద్యనిషేధం గురించి చెప్పడం జరిగింది ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు, ముఖ్యమంత్రి కాకముందే నేను ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రమాణస్వీకారం చేసిన అర్ధగంటలోనే సంపూర్ణ మద్యనిషేధం విధిస్తానని చెప్పారు. సంపూర్ణ మద్యనిషేధం బాగానే వుంది. 1983 నుండి 1989 వరకు ఎక్సయిజ్ మీద ఎంత రాబడి ఉంది; 1983లో ఎంత ఉంది, 1989లో ఎంత ఉంది అని ఆలోచించాలి. 1982లో 200 కోట్ల రూపాయల ఆబ్కారీ రాబడి ఉంది. 1989 లో 600 కోట్ల రూపాయల మేరకు పెరిగింది. ఎట్లా పెరిగింది? ఎక్కడబడితే అక్కడ సారా దుకాణాలు పెట్టి దానికి కొత్తపేరు వారుణీవాహిని అని దానికి రంగుపూస్తే వారుణీవాహిని అంటే కొత్త బ్రాందీనో, విస్కీనో అని ప్రజలు త్రాగడం మొదలుపెట్టారు. మా ప్రభుత్వం వచ్చినే తరువాత మహిళలు ఉద్యమిస్తే మేము ఒక కమిటీని వేసి సారా నిషేధించడం జరిగింది. తరువాత ఐ.ఎం.ఎఫ్.ఎల్. సంపూర్ణ

మద్యనిషేధం తేవాలని చెప్పిన తరువాత జనవరి 1 నుండి తెస్తామని మేము చెప్పినా ప్రజలు నమ్మలేదు. అర్ధగంటలో అమలుచేస్తామని రామారావుగారు చెప్పిన మాట నమ్మారు.

(అంతరాయం)

వాస్తవాలు చెబితే లేచి నిలబడతారు, ఏమిటి? సంపూర్ణ మద్యనిషేధం చేస్తామనిరామారావుగారు చెబితే నమ్మారు. రామారావుగారి గురించి వాళ్లకు తెలియదు. ఎలక్షన్ ముందు మాట్లాడే మాట ఒకటి. ఎలక్షన్ తరువాత చేసేది ఒకటి. ఎలక్షన్ ముందు రెండు రూపాయలకు కిలో బియ్యం పధకం గురించి ప్రజలపైన ఎటువంటి పన్నులు వేయను అన్నారు. ఎలక్షన్ తరువాత బియ్యంతో పాటు టాక్స్ కూడా వేశారు. సంపూర్ణ మద్యనిషేధం తెస్తామన్నారు. గాంధీ మహాత్ముడు కల్లు మానండోయ్ అని చెప్పారు. కాని ఈ ప్రభుత్వంలో వున్న ముఖ్య మంత్రి కల్లు త్రాగండోయ్ అని చెబుతున్నారు. కల్లు నిషేధించడంలేదు. మాకు గీత కార్మికులు నిరుద్యోగులు కావాలని లేదు. వారికి ఉపాధికల్పించాలి. గవర్నరుగారి స్పీచ్‌లో కూడా సంపూర్ణ మద్యనిషేధం అని లేదు. మద్యనిషేధం అని మాత్రమే ఉంది. ఈ మద్య నిషేధం వలన వైన్‌షాపులలో గాని, బార్‌లలో గాని, హోటల్స్‌లోగాని పనిచేసే లక్షలాది మంది కార్మికులు నిరుద్యోగులయ్యారు. వారి కుటుంబాలు రోడ్డున పడటం జరిగింది. నేరు వారితో మనవిచేసేది ఏమిటంటే వారు ఏ పాపం చేయ లేదు. బార్లు నడుస్తున్నాయని ఉద్యోగాలలో చేరారు. వారు నిరుద్యోగులు అయ్యారంటే, వారికి ఉపాధికల్పించే బాధ్యత మీరు తీసుకోవాలి. రేపు వారు ఆకలిచావులకు గురయ్యే ప్రమాదం కూడా ఉంది. మద్యనిషేధం గురించి మా పార్టీ తరఫున, మా తరఫున మద్దతు తెలియజేస్తున్నాము. పర్మిట్ డ్రా అని గవర్నరుగారు తమ ఉపన్యాసంలో చెప్పారు. మద్యనిషేధం గురించి, ఆ ఆర్డినెన్సు గురించి ఆ మంత్రిగారికే బాగా తెలియాలి. ఎందు కంటే దేవేందర్ గౌడ్‌గారు మంచివారని చూచి రామారావుగారు మంత్రి పదవి ఇచ్చారు. ఎందుకంటే, వారికి అనుభవం ఉంది. వారు కాంట్రాక్టరు. మరి దీనిని ఏ విధంగా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఏ విధంగా.....

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- జనార్దన్‌రెడ్డిగారూ, మీరు తప్పుగా మాట్లాడుతున్నారు. మీరు ఎలాంటి కాంట్రాక్టు గురించి మాట్లాడవద్దు, ఉంటే చూపించండి. గౌరవంగా మాట్లాడండి. గౌరవంగా మాట్లాడితే బాగుంటుంది. మీ సజెషన్ ఏమిటో కన్‌స్ట్రక్టివ్‌గా చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వారు లేదంటున్నారు. లేకపోతే మంచిదే. ఇప్పుడు ఎవరూ కాంట్రాక్టర్లు లేరు కదా?

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- మాలో ఎవరూ కాంట్రాక్టర్లు లేరు. మీలోనే కాంట్రాక్టర్లు ఉన్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ మద్యనిషేధం ఎవరి కోసం తీసుకొచ్చినట్లు? ఒకవైపు పర్మిట్ రాదు పొమ్మంటున్నారు, మరొకవైపు డబ్బుగలవారికి పర్మిట్లు ఇస్తామంటున్నారు. ఆరోగ్యపరంగా త్రాగడం అవసరమని సివిల్ సర్జన్‌లు సర్టిఫై చేసినట్లయితే, వారికి పర్మిట్‌లు ఇస్తామంటున్నారు. ఫైవ్ స్టార్, త్రీ స్టార్ హోటల్స్ వారిని పర్మిట్ చేస్తారట బయట రాష్ట్రాలనుంచి మన రాష్ట్రానికి వచ్చే వారికి మద్యం సేవించడానికి అవకాశం కల్పిస్తారట. డబ్బులు ఉన్న వారు 5,000 రూపాయలు కట్టి, కన్‌సల్టెన్సీ ఫీజు చెల్లించి డాక్టరు వద్ద సర్టిఫికేట్ పొంది వారు త్రాగగలరు. అదే పేద కుటుంబాలకు చెందిన వారు, డాక్టరుకు కన్‌సల్టేషన్ ఫీజు చెల్లించే స్థితి లేని వారు, పర్మిట్ లేకుండా త్రాగే అవకాశం లేనపుడు వారి గతి ఏమి కావాలి? మీరు మద్యనిషేధం చేసేవారే అయితే, పర్మిట్ సిస్టమ్ పెట్టకుండా, బయట నుంచి వచ్చేవారికి, ఫైవ్ స్టార్, త్రీ స్టార్ హోటల్స్‌కు అనుమతిని ఇవ్వకుండా ఉండండి. మీకు చిత్తశుద్ధి ఉంటే, రాష్ట్రంలో మద్యనిషేధం సరిగా అమలు జరపాలని ఉంటే, మద్యం వాసన రాకుండా, సారా వాసన రాకుండా చేయండని మనవి చేస్తున్నాను. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఆ విధంగా చేస్తే, మేము తప్పకుండా మీరు చేసే కార్యక్రమం మంచిదేనని అంగీకరిస్తాము. అలా కాకుండా మీరు ఏదో విధంగా చేయాలనే ఉద్దేశ్యంతో, కొంతమందిని సంతోష పెట్టాలనే ఉద్దేశ్యంతో, ఫైవ్ స్టార్ హోటల్స్‌కు, త్రీ స్టార్ హోటల్స్‌కు పర్మిట్‌లు ఇస్తే పేదల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో గమనించమని మనవిచేస్తున్నాను.

మొన్నటి ఎన్నికలకు ముందు ప్రధాన మంత్రిగారు ప్రైవేటైజేషన్ చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటైజేషన్ చేస్తోందని వారు ఎన్నో మాటలు అన్న సంగతి మనం మరచిపోకూడదు. నేను మనవిచేసేదేమిటంటే, మన రాష్ట్రానికి సంబంధించిన నాయకులు ఈ రోజు దేశానికి ప్రధాన మంత్రి అయ్యారు. వారు ప్రధాన మంత్రి కాకముందు దేశ ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో ఒకసారి మనమంతా ఆలోచించుకోవాలి. 1989లో వి.పి సింగ్‌గారు ప్రధాన మంత్రి అయినపుడు, మన ఎన్.టి. రామారావుగారు నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉండగ, చంద్రశేఖర్‌గారు ప్రధాన మంత్రి అయినపుడు కొన్ని టన్నుల కొద్దీ బంగారం బయట దేశాలకు కుదువపెట్టడం జరిగింది. దేశ ఆర్థిక పరిస్థితి అధోగతి అయింది. అటు వంటి సమయంలో మన ప్రియతమ నాయకుడు శ్రీ పి.వి. నరసింహారావుగారు 'ఎకనామిక్ రిఫార్మ్స్' క్రొత్తగా తీసుకువస్తే, వారంతా ఆయన చేసేది తప్పు, దేశాన్ని కుదువ పెట్టేస్తున్నాడు అని, వారు తీసుకున్న ఆర్థిక కార్యక్రమాలు బాగోలేవని, అన్నీ ప్రైవేటైజ్ చేస్తున్నారని చెప్పిన వ్యక్తులు ఈనాడు ఏమి చేస్తున్నారని నేను మీద్వారా ప్రశ్నిస్తున్నాను.

మొన్న వాణిజ్య పన్నుల శాఖా మంత్రి అశోక్ గజపతిరాజుగారు 15వ తారీఖున ఢిల్లీకి వెళ్లినపుడు అక్కడ వారు చెప్పిన మాటలు నేను మీకు చదివి వినిపిస్తాను.

"We are one with the Union Government in promoting large scale private investment in the State both for development of infrastructure and industrial growth."

ఇది Federation of Indian Chamber of Commerce and Industry. వారు సెమినార్ ఏర్పాటుచేసినపుడు మాట్లాడిన సంగతి. ఆ విధంగా వారు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాల గురించి చెప్పడం జరిగింది. ఈ రోజు గవర్నరుగారు తమ ప్రసంగంలో ప్రైవేటైజేషన్ గురించి మాట్లాడడం జరిగింది. ఇంతకుముందు చంద్రశేఖర్‌గారు మట్లాడుతూ, సరస్వతిని అమ్మకోటమని చెప్పడం జరిగింది. గవర్నరుగారి ఉపన్యాసంలో 14 సంవత్సరాల వయసు వరకు విద్యాభ్యాసం చేయించే బాధ్యత తీసుకుంటాము అని, కాలేజి ఎడ్యుకేషన్‌ను ప్రైవేటైజేషన్ చేస్తామని చెప్పడం జరిగింది.

ఎడ్యుకేషన్‌ను ప్రైవేటైజేషన్ చేస్తామంటున్నారు, రోడ్లను ప్రైవేటైజేషన్ చేస్తామంటున్నారు, ఎలక్ట్రిసిటీని ప్రైవేటైజేషన్ చేస్తామంటున్నారు. ఎలక్ట్రిసిటీ విషయానికి వస్తే మేము కృష్ణపట్నం థర్మల్ పవర్ స్టేషన్‌ను వేరే వారికి ఇవ్వడం జరిగింది. మేము చేసింది తప్పని చెప్పము. మరి అన్నీ ప్రైవేటైజేషన్ చేస్తే, రోడ్లు కూడా ప్రైవేటైజ్ చేస్తే, కిలో రూ. 2.00 కు బియ్యం కొనేవారు ఆ రోడ్ల మీద నడవరా? ప్రైవేటు రోడ్లు వేసిన వారు కిలో రూ. 2/- బియ్యం కొనే పేద ప్రజల మీద ఆ పన్ను వసూలు చేయరా అని అడుగుతున్నాను. ఇవి అన్నీ ప్రైవేటైజ్ చేస్తే వారికి ఇబ్బంది ఉంటుందా? లేదా అని అడుగుతున్నాను. రెండు రూపాయలకే కిలో బియ్యం కార్యక్రమం అమలుచేస్తున్నారు. వేరే అభివృద్ధి కార్యక్రమాలు లేవా అని మీద్వారా వారిని అడుగుతున్నాను.

ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో, జి.వి.కె. ఇండస్ట్రీస్ వారికి కృష్ణ పట్నం థర్మల్ పవర్ స్టేషన్ ఇవ్వడం జరిగింది. అది 9వ పంచవర్ష ప్రణాళికలో ఉండేది. అప్పుడు ఉన్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిగారు 8వ ప్రణాళికలోకి దానిని తీసుకువచ్చారు. ఆ తరువాత కృష్ణ పట్నం థర్మల్ పవర్ స్టేషన్‌ను జి.వి.కె. ఇండస్ట్రీస్ వారికి మా ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఇచ్చిన తరువాత గౌరవ సభ్యులు కోర్టుకు వెళ్లడం జరిగింది. బాగా లంచాలు తీసుకుని వారికి ఈ కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది, ఇది మంచిది కాదు, లెటర్ ఆఫ్ ఇండెంట్ క్యాన్సిల్ చేయమని కోర్టుకు వివరించడం జరిగింది. కోర్టువారు అందులో ఏదీ పొరపాటు లేదని చెప్పడం జరిగింది. ఆ విధంగా కోర్టు జడ్జిమెంటు వచ్చినప్పటికీ, ఎన్నికల ముందు జి.వి.కె. ఇండస్ట్రీస్ వారికి ఇవ్వబడిన లెటర్ ఆఫ్ ఇండెంట్ రద్దు చేస్తారని ఎన్.టి. రామారావుగారు చెప్పడం జరిగింది. ఎన్నికల తరువాత లెటర్ ఆఫ్ ఇంటెంట్ రద్దు చేస్తానని పునరుద్ఘాటించి, ఆ రెండవ రోజే ఎన్.టి. రామారావుగారు దానిని మేము రద్దు చేయడం లేదు, ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేస్తామని, దీనితోపాటు వేరే థర్మల్ పవర్ స్టేషన్లు, గ్యాస్ పవర్ స్టేషన్లు అన్నీ రెవ్యూ చేస్తామని చెప్పడం జరిగింది.

మేము ముడుపులు తీసుకుని పర్మిషన్లు ఇచ్చామని వారు అన్నారు. హైకోర్టు జడ్జిమెంట్‌లో మా తప్పేమీ లేదని స్పష్టంగా ఉన్నప్పటికీ వారు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌లు రద్దుచేస్తామని అన్నారు. రద్దు చేస్తామని చెప్పిన తరువాత రోజే రద్దు చేయడం లేదని

అన్నారు. ముందు రద్దు చేస్తామనిచెప్పి, ఆ తరువాత రద్దు చేయడం లేదని పేర్కొనడం వెనుక ఎవరికి ఏ ముడుపులు ముట్టాయో తెలియజేయాలని మనవిచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులనుంచి అంతరాయం)

ఒక రోజు రద్దు చేస్తామని చెప్పారు. ఒక రోజు రద్దు చేయడంలేదని చెప్పారు. ఒక రోజు ఎక్స్‌పర్ట్ కమిటీ వేస్తున్నామని చెప్పారు. ఇవి అన్నీ ముడుపులు అందాయనా ఊసర వెల్లిలా రంగులు మారుస్తున్నారని మీద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- త్వరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రులకు చెప్పండి మాట్లాడవద్దని.

మిస్టర్ స్పీకర్:- తొందరగా కంక్లూడ్ చేయండి, 10 నిముషాలు ఉంది సమయం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ ప్రైవేటైజేషన్ చేసేదానిలో తప్పులేదని మేము చేశాము. దేశానికిగానీ, రాష్ట్రానికిగానీ విద్యుచ్ఛక్తి చాలా అవసరం. ఈరోజు రాష్ట్రాభివృద్ధి జరగాలంటే విద్యుచ్ఛక్తి చాలా ముఖ్యము. అది ఆలోచించే శ్రీ పి.వి. నరసింహా రావుగారు ఈ కార్యక్రమం తీసుకున్నందుకు మేము ఆ విధంగా చేయడం జరిగింది కృష్ణ పట్టణం మేము చేపట్టాము, అది సరయినదని హైకోర్టు చెప్పడం జరిగింది. కానీ ఇప్పుడు ఈ రోజు ఒక మాట చెబుతున్నారు, రేపు ఒక మాట మారుస్తున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి గురించి మాట్లాడదలచుకున్నాను. ఈ రోజు క్రిమినల్స్ గురించి గవర్నర్‌గారు చెప్పడం జరిగింది. పేపర్లలోకూడా తమరు చదివారు. మర్డర్ల కేసులతో సంబంధం ఉన్నవారికి మంత్రుల పదవులు ఇవ్వడం జరిగిందని చెబుతున్నాను. వారు ఇష్టం వచ్చినట్లు పెట్టుకోవచ్చు కానీ అటువంటి వ్యక్తులు, బెయిలు మీద వచ్చినవారు మంత్రులుగా ఉన్నట్లయితే రేపు బెయిలు క్యాన్సిల్ అయితే ఏమిటని మనవిచేస్తున్నాను. ఈనాడు హోమ్ మినిస్టర్ నక్సలైట్ల విషయం చెబుతూ, ఎన్‌కౌంటర్లమీద ఎంక్వయిరీ పెడ్తామని అంటున్నారు. అసలు పెడ్తారా, పెట్టరా? ఒక్కోసారి నక్సలైట్ల మీద నిషేధం తీసేస్తామని అంటున్నారు, నిషేధిస్తారా, లేదా? వీరి పాలసీ ఏమిటో ప్రజలకు తెలియజేయమని కోరుతున్నాను. రోజుకోమాట అంటూ ప్రజలను ఇబ్బందిపెడ్తూ అందరినీ ఇబ్బందికి గురి చేస్తున్నారని మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు పేద ప్రజలకు ముఖ్యంగా రిక్షా కార్మికులకు 1,40,000 మందికి ఒక జత బట్టలు ఇవ్వడం జరిగింది. కార్మికుల గురించి లేబర్ వెల్ఫేర్ ఫండ్ అని 1987లో గత తెలుగుదేశ ప్రభుత్వం చట్టం చేయడం జరిగింది. కానీ ఆ చట్టం పేరుకు మాత్రమే చేయడం జరిగింది. వారు చేసింది ఏమీ లేదని తమ దృష్టికి తెస్తున్నాను. ఆ చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం కార్మికుడు రెండు రూపాయలు తన జీతంలోంచి ఇవ్వడం, యాజమాన్యం తరఫున ఐదు రూపాయలు ఇవ్వడం – మొత్తం ఏడు రూపాయలు కలిపి లేబర్ వెల్ఫేర్ బోర్డ్‌కి పంపాలని నిర్ణయించడం

జరిగింది. ఆ చట్టం ప్రకారం మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగారిని కలిసి కార్మికులు రెండు రూపాయలు, యాజమాన్యం ఐదు రూపాయలు ఇవ్వడం జరుగుతోంది కాబట్టి మీరు ఏమి ఇస్తారని అడిగితే నా దగ్గర ఏమీ లేదు ఏమీ ఇవ్వమని ఆయన అన్నారు. అప్పుడు మేమంతా అక్కడ నుండి బయటకు వెళ్ళడం జరిగింది. తర్వాత మేము అధికారంలోకి వచ్చేప్పటికీ ఆ ఫండ్ మొత్తం సుమారు రూ. 30,00,000/- లు ఉండినది. అప్పుడు శ్రీ జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. నేను కార్మిక శాఖామంత్రిగా ఉన్నప్పుడు వారి వద్దకు వెళ్ళి కార్మికులకి మార్జిన్ మనీ ఇవ్వాలన్నప్పుడు 10,00,000 మంది కార్మికులకు రూ. 20,00,000/- లు ఇవ్వడం జరిగింది. కార్మికుల గురించి గెస్టు హౌస్‌లు, ఆఫీసులు కట్టడం జరిగింది. వారి పిల్లలకు - ఇంజనీరింగ్ చదివేవారికి, డాక్టర్ కోర్స్ చదివే వారికీ, ఐ.టి.ఐ.లలో చదివేవారికీ, పాలిటెక్నిక్ కోర్సు చదివేవారికి ఎస్.ఎస్.సి. చదివేవారికి స్కాలర్‌షిప్స్ ఇవ్వడం జరిగిందని చెబుతున్నాను. ఏ కార్మికుడు చనిపోయినా ఆ లేబర్ వెల్ఫేర్ ఫండ్ తరఫున రూ. 5,000/- లు ఇవ్వడం జరిగింది. మేము యాజమాన్యంతో కలిసి ఆ కుటుంబానికి అంటే యాక్సిడెంట్‌లో పోయిన వారికి రూ. 1,00,000/- ఇవ్వడము, వారి కుటుంబంలోని వారికి ఒక ఉద్యోగం ఇవ్వడం జరిగింది. ఈ మధ్య విజయభాస్కరరెడ్డిగారు 'మే డే' రోజున రూ. 20,00,000/- లు ఇస్తున్నాము, ఇంకో రూ. 20,00,000/- లు ఇస్తున్నామని మొత్తం రూ. 40,00,000/- ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం లేబర్ వెల్ఫేర్ బోర్డులో నాలుగు కోట్ల రూపాయలు ఉన్నాయని మనవిచేస్తున్నాను. కార్మికుల గురించి ఇటువంటి కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. అసంఘటిత కార్మికులు ఉన్నారు. చేనేత, బీడీ, వ్యవసాయ కార్మికులు ఉన్నారు. వీరి కనీస వేతనాలు సవరించడం జరిగింది. వీరికి కరువుభత్యం ఇప్పించడం జరుగుతోంది. వారికి అదే విధంగా ఇప్పించడని కోరుతున్నాను. బీడీ కార్మికులకి మేము పదివేల ఇండ్లు కట్టించడం జరిగింది. అప్పుడు నేను హౌసింగ్ మినిస్టర్‌గా ఉన్నాను. హడ్కో వారి ద్వారా మాకు ప్రథమ బహుమతికూడా రావడం జరిగింది. ఆ ఘనత మాకే దక్కిందని మనవిచేస్తున్నాను. వీరు 7 సంవత్సరాలలో 9,000 ఇండ్లు కట్టారని అంటున్నారు, మేము 5 సంవత్సరాల కాలంలో సుమారు 9,000 ఇండ్లు కట్టామని తమ దృష్టికి తెస్తున్నాను. కాబట్టి గృహ నిర్మాణ కార్యక్రమాలుగానీ, అభివృద్ధి కార్యక్రమాలు గానీ ఏవైనాగానీ మేము ఎన్నికలముందు ఏ మాటలు మాట్లాడామో అవి చేయడం జరిగింది. కానీ ఈ రోజు వారు మాట్లాడే మాటలు చూస్తూ ఉంటే పర్మిట్ అనీ, లైసెన్సింగ్ అనీ ఏమో చెబుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌కి కలెక్టర్ టెండర్స్ పిలిస్తే, కొందరు టెండర్లు వేయడానికి వెళితే వారికి కత్తులు చూపించి బెదిరించి....

(అంతరాయం)

నేను చెప్పినదానిలో తప్పు ఉంటే క్షమాపణ అడుగుతాను, కావాలంటే మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ నుండి రిపోర్టు తెప్పించండి, లేకపోతే వారు ఏమి చేస్తారో అడగండి. మా గొంతులు నొక్కేయాలని వారు ప్రయత్నిస్తున్నారు. మేము ఊరుకునేది లేదని మనవి

చేస్తున్నాను. మేము 26 మందే ఉన్నామని వారు అనుకోవచ్చు. కౌరవులకు పంచపాండవులు ఐదుగురే చాలు, అలాగే వారికి మేము ఉన్నాము అని తమ దృష్టికి తెస్తున్నాను.

(అంతరాయం)

కావాలంటే మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ నుండి రిపోర్టు తెప్పించుకోండి. అయితే కలెక్టర్‌గారు ఆ టెండర్స్ క్యాన్సిల్‌చేసి ఎవరి అడ్రసులయితే ఉన్నాయోవారిని కలెక్టర్‌గారికే పంపమన్నారు. నిన్న సివిల్ సప్లయిస్ ఆఫీస్ దగ్గర చక్కెర ట్రాన్స్‌పోర్టేషన్ గురించి హైదరాబాదు సిటీ నుండి మహబూబ్‌నగర్ వెళ్లేందుకు టెండర్స్ పిలిస్తే టెండర్స్‌కి వెళ్లిన వ్యక్తిని కిడ్నాప్ చేయడం జరిగింది. కావాలంటే పంజగుట్ట పోలీస్ స్టేషన్ నుండి రిపోర్టు తెప్పించుకోండి, ఈ ఒక్క నెలలోనే తెలుగుదేశ ప్రభుత్వం వచ్చిన తర్వాత విచ్చలవిడిగా ఇన్ని
2.00 సంఘటనలు జరిగాయి. అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమంటే ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామా
మ. రావు స్త్రీలకు రక్షణ కల్పిస్తామని అంటున్నారు. అర్ధరాత్రి వేళ సెకండ్ షో చూసి ఇంటికి భద్రంగా నడిచి వెళ్లిన రోజే అసలైన రామరాజ్యం వస్తుందని, తెలుగు దేశం ప్రభుత్వం వస్తేనే అలా సాధ్యమౌతుందని చెప్పారు. ప్రజలు నమ్మారు. కానీ శ్రీమతి ప్రతిభా భారతి యొక్క గన్‌మాన్ ఒక అమ్మాయిని రేప్ చేశారు అని పేపర్‌లో వచ్చింది.

Mr. Speaker:- Action was immediately taken by the Government.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- కానీ నేను మనవిచేసేది ఏమంటే మీకు ఒక మెమొరాండం పంపిస్తాను. శ్రీ చంద్రయ్య అనే వ్యక్తి నెల్లూరు జిల్లాలో కొంతమంది చేస్తున్న స్మగ్లింగ్ కార్యకలాపాలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే – గత కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆయన భార్య నెల్లూరు జిల్లా ఎస్.పి. గారికి ఒక మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఆ కాపీ తమరికి ఇవ్వాలని చెప్పారు. నేను తమకందజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- పంపించండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- అయితే అతనిని అస్సాసినేట్ చేయడం జరిగింది. స్మగ్లింగ్ జరిగే ప్రదేశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం వారికి బహుమానాలు గతంలో ఇస్తున్నారు. కానీ ప్రస్తుతం అలాంటి వారికి రక్షణ లేకుండా పోయింది. అప్పుడు నీవు ఇలా చేశావని అతనిని చంపివేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఆ మెమొరాండం మీకు పంపిస్తున్నాను, చర్యలు తీసుకోండి వారిని అరెస్టు చేయలేదు ఇప్పుడు శివారెడ్డిగారి విషయం చెప్పారు. వారి హత్య జరగడం బాధాకరమైన విషయం. కానీ, మా సోదరుడు శ్రీ మోహన్‌రంగా తనకు రక్షణ లేదని విజయవాడ నడిబొడ్డున మహాత్మాగాంధీ చెప్పిన పద్ధతిలో నిరాహారదీక్ష చేస్తూ ఉంటే తెల్లవారు జామున అతనిని ఖూనీ, మర్డర్ చేసిన సంగతి సోదరులు మరచిపోతున్నారని, జ్ఞాపకం చేసుకోవాలని మనవిచేస్తున్నాను. ఎవరు ఏమి చేసినా హత్యా రాజకీయాలను ఖండించాలని కోరుతున్నాను. దానిని మేము ప్రోత్సహించడం

లేదని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఈ మధ్య గవర్నర్‌గారు అన్నారు - ఈ ఎలక్షన్స్‌లో స్త్రైలెన్స్ రివొల్యూషన్ వచ్చింది అన్నారు. ఈ ఎలక్షన్స్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరుగకుండా, ఒక్క రక్తం బొట్టు కూడా చిందించకుండా, రక్తపాతము జరుగకుండా సాక్షిగా జరిపించిన ఘనత మాదేనని చెపుతున్నాను. ఈ రోజు లోకల్ బాడీస్ ఎన్నికలు వస్తున్నాయి అంటే కలెక్టర్ ఆఫీస్ వద్ద నిలబడి వేరే పార్టీ వారిని రానీయకుండా, ఎన్‌రోల్ మెంట్ చేయనీయకుండా వచ్చే ఎలక్షనులు మేము నడిపించుతామని భయభ్రాంతులు చేస్తూ ఉంటే ఎట్లా ప్రజాస్వామ్యాన్ని రక్షించగల్గుతారని అడుగుతున్నాను. ఎవరు ఏమి చేసినా మేము వెనుకాడడం, మా ప్రాణాలు అయినా అర్పించి అటువంటివి ఎదుర్కొంటాము కానీ, మీ ద్వారా చెప్పేది ఏమంటే తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు పేద ప్రజలకు, మధ్య తరగతి వర్గాలకు, ప్రభుత్వ ఉద్యోగులకు, ఇండస్ట్రియలిస్టులను మభ్యపెట్టి ఈ 219 సీట్లను సంపాదించుకొన్నది. కానీ, ఈ ఎన్నికల తరువాత తీసుకొన్న కార్యక్రమాలను చూస్తూ ఉంటే అది అంతా బలం కాదూ కేవలం వాపులాగే కనిపిస్తున్నది. ఇప్పటికైనా తెలుగు దేశం ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను తీర్చి ప్రజల పైన టాక్సులు వేయకుండా కిలో బియ్యం రెండు రూపాయలకు ఇవ్వండి. బస్ ఛార్జీలను పెంచకుండా విద్యుత్ ఛార్జీలను పెంచకుండా ఇతరత్రా ఛార్జీలను వేయకుండా ఉంటే మీకు మేము సహకరిస్తాము. కాదు పెంచుతూనే ఉంటామంటే అడుగడుగునా ప్రతిఘటిస్తామని మీ ద్వారా హెచ్చరిస్తున్నాను.

Mr. Speaker:- I have to make an announcement.

## ప్రకటన

### శాసనసభలో మజ్లిస్ ఇత్తెహాద్-ఉల్-ముస్లిమీన్ పార్టీ నేత నియామకం గురించి

I am to announce to the House that I have received a letter from Sri Sultan Salauddin Owaisi, President, Majlis Ittehad-ul-Muslemeen that Sri Asaduddin Owaisi, M.L.A., will function as the Leader of the Majlis Ittehad-ul-Muslemeen Legislature Party.

Now, the House is adjourned to meet again at 8.30. a.m. tomorrow.

(The House then adjourned at 2.05 p.m. to meet again at 8.30 a.m. on wednesday, the 18th of January, 1995)

## అనుబంధము-I

## ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ కృష్ణ కాంత్ ప్రసంగము

**సభాపతి మహోశయా,**

**గౌరవనీయ శాసనసభా సభ్యులారా!**

శుభాకాంక్షలు, పదవ శాసనసభకు ఎన్నికైనందుకు మీకు నా హృదయపూర్వక అభినందనలు. ఇటీవలి ఎన్నికలు అనేక విధాలుగా మన రాష్ట్ర చరిత్రలో ఒక మహత్తర సంఘటనకు రూపు ఇచ్చాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమ మనోగతాన్ని వ్యక్తపరిచారు. వారు తమ అభిప్రాయలను దృఢంగాను, స్పష్టంగాను వ్యక్తపరిచారు. ఈ తీర్పు ద్వారా 1983-89 మధ్యకాలంలో ప్రభుత్వం అనుసరించిన విధానాలపట్ల ప్రజలు తమ ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటించడమే కాక ఇప్పటివరకు అమలులోవున్న విధానాలపట్ల తమ తిరస్కృతిని నిర్ద్వందంగా వెలిబుచ్చారు. ఇంత అత్యధిక ప్రమాణంలో మార్పును కోరుతూ వ్యక్తపరిచిన ప్రజాభీష్టం ఒక శాంతియుత విప్లవం. అది ప్రజల స్థితిగతులను మెరుగుపరచేందుకు, స్వచ్ఛమైన పాలనను అందిం చేందుకు, అవినీతిని నిర్మూలించేందుకు, ప్రజా జీవనంలో దోపిడీని పూర్తిగా అరికట్టేందుకు సత్వరమే తగిన చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకతను ఉటంకిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్పును కోరే ఈ సవాలును వినమ్రతతో స్వీకరిస్తూ ధర్మబద్ధమైన మానవ సమసమాజ నిర్మాణానికి చిత్తశుద్ధితో పాటుపడతామని ప్రతిజ్ఞ చేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రజలు దాదాపు ఏకగ్రీవంగా కోరిన మార్పు, ఈ ప్రభుత్వంపై వారుంచిన దృఢవిశ్వాసం, ప్రజాసేవలు అందించడంలో ప్రభుత్వ బాధ్యతను పునరుద్ఘాటిస్తూ సమిష్టి కృషికి పిలుపునిచ్చింది. మన రాష్ట్ర ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు దేశవ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడ ఒక ప్రధాన చర్చనీయాంశమై, నా ప్రభుత్వం అందుకున్న ఈ ప్రజాభీష్టం యొక్క అంతర్భావానికి అర్థం వెతుక్కొనేటట్లు చేసింది. ఆర్థిక సర్దుబాటు ప్రక్రియలో తరచుగా, ఈ భారంలో అసమానమైన భాగం పేదలపై పడుతుందనే విషయం ప్రపంచానుభవం. గడచిన మూడు సంవత్సరాలలో, మన స్వంత అనుభవం కూడా ఇదే నిజమని మరోసారి దృఢపరిచింది. ఇది శోచనీయం. పరివర్తనా ప్రక్రియలో పేదల భద్రతకు రూపొందించిన "సురక్షిత వలయం" అనే కార్యక్రమానికి విస్తృత ప్రచారం ఇవ్వడం జరిగింది. అయితే, సమస్యలతో పోల్చిచూస్తే ఇది అతి తక్కువ అని నిరూపితమయింది. ఇది చాలా దురదృష్టకరం అనే నేపధ్యంలో రాష్ట్ర ప్రజలు ఇటీవలి ఎన్నికలలో తమ తీర్పునిచ్చారు.

నా ప్రభుత్వం, ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించడాన్ని విశ్వసిస్తుంది. అలాగే, రాష్ట్ర పాత్రను స్పష్టంగా పునర్నిర్వచించడం కూడ అవసరమని విశ్వసిస్తున్నది. ప్రభుత్వం, శాంతి భద్రతల నిర్వహణ, వ్యవసాయ ఉత్పాదకతను అధికం చేయడంతోపాటు

సహజవనరుల అభివృద్ధి, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ, పేదల సంక్షేమంతోపాటు ముఖ్యమైన పరిపాలనా వ్యవహారాలలో అత్యంత శ్రద్ధవహించాలి. వ్యక్తిగత ప్రేరణ, పెట్టుబడులతో చేపట్టే కార్యకలాపాలను చాలామటుకు ప్రైవేటురంగానికి వదిలిపెట్టాలి. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా గత నాలుగు దశాబ్దాలుగా పాతుకుపోయిన లైసెన్సు – పర్మిట్–కోటా రాజ్‌ను కూల్చివేయాలి.

దేశంలో ప్రస్తుతం అమలుజరుపుతున్న సంస్కరణ ప్రక్రియ అసంపూర్తిగాను, కొన్ని విషయాలలో లోపభూయిష్టమైనదిగాను ఉన్నది. ఈ ఆర్థిక సంస్కరణలు, వ్యవసాయరంగాన్ని పూర్తిగా ఉపేక్షించడమే కాకుండా దేశంలో అత్యధిక ప్రమాణంలో ఉన్న అసంఘటిత కార్మికులు, రైతులు, గ్రామీణ నిరుపేదలను బహిష్కరించాయి. సంస్కరణల పేరుతో వ్యూహాకల్పనను ప్రోత్సహించడం జరిగింది. ఎటువంటి సంపద ఉత్పాదనగాని, వస్తువుల సరఫరా లేద నాణ్యతలోగాని, అందించే సేవలలో ఎదుగుదల గాని కనపరచకుండ కొంతమంది దురాశపరులు అధిక లాభాలు ఆర్జించారు. ఆర్థిక సంస్కరణల విషయంలో అటువంటి తాత్కాలికమైన పక్షపాతవైఖరి మన దేశభవిష్యత్తుకు ప్రమాదకరమని నా ప్రభుత్వం విశ్వసిస్తున్నది. ప్రజాస్వామ్యంలో, ఆర్థిక సంస్కరణ అనేది యావత్ ప్రజలకు వర్తించేదిగా ఉండాలి. ఈ ప్రక్రియ నుండి పేదలు, అసంఘటితులైనవారిని ఉపేక్షించజాలం.

నా ప్రభుత్వం యదార్థమైన, సంపూర్ణమైన ఆర్థిక సంస్కరణలను అనుసరిస్తుంది. కేవలం సంఘటిత వర్గంలోని కొద్దిమంది ధనవంతులకే కాకుండా జనాభా అంతటికి సంభావ్య ఉత్పాదకతను అందజేయలన్నదే మా లక్ష్యం. ఈ లక్ష్య సాధనలో లైసెన్సు రాజ్‌కు అధికార నిరంకుశత్వ అభివృద్ధినిరోధకానికి కళ్ళెంవేసి, వ్యక్తిగత ప్రమేయాలను నియంత్రించి, అస్తవ్యస్త నియంత్రణను రూపుమాపే విధానాలను మేము అనుకరిస్తాం. మన ప్రజలు వర్థిల్లడానికి, మన పరిశ్రమలు ఉన్నత స్థితిలో ఉండేందుకు, మన సరుకులు ప్రపంచ వ్యాప్తంగా పోటీ పడేందుకు, వారిలో సామర్థ్యాన్ని పెంపొందించేందుకు గాను విధానాలను సడలించి ప్రజలకు స్వేచ్ఛనిస్తుంది. మేము సామర్థ్యాన్ని, పోటీతత్వాన్ని ప్రోత్సహిస్తాం. అన్ని నిర్ణయాలను పక్షపాత వైఖరిలేకుండ స్వేచ్ఛా వాతావరణంలో తీసుకోవడం జరుగుతుంది. ఆర్థిక సమర్థ్య లక్ష్యాన్ని సాధించేందుకుగాను నా ప్రభుత్వం స్వచ్ఛందంగాను, నిష్కళంకంగాను నిరంతరాయంగాను సమర్థతతో, పోటీతత్వరతకు కట్టుబడి పని చేస్తుంది. రాష్ట్రంలో పరిశ్రమకు మౌలికసదుపాయాలకు ప్రయివేటు పెట్టుబడిని మేము ఆహ్వానిస్తున్నాం. పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు మేము సర్వవిధాల మద్దతునిస్తాం. ఔత్సాహిక వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతో లావాదేవీలు నిజాయితీగా, స్వేచ్ఛగా, స్థిరంగా, పూర్తిగా ప్రజోపయోగమైనవిగా ఉంటాయి. రాష్ట్ర ప్రధాన ప్రయోజనాలు, మన బాలల భవిష్యత్తును అన్ని వేళలా మెరుగుపరచి పరిరక్షించడం జరుగుతుంది. వినియోగదారులు వారు వెచ్చించే పైకానికి తగినట్టుగా శ్రేష్ఠమైన విలువను పొందుతారు.

సరళీకృత విధానాలు, సంస్కరణలు ప్రజా ప్రయోజనాల కోసమేనన్న విషయాన్ని మనం మరువరాదు. అందుచేత, ఆ ఫలం మన సమాజంలోని అన్ని వర్గాలవారికి ముఖ్యంగా ఉపేక్షించిన అట్టడుగు వర్గాలవారికి అందాలి. మరోలా చెప్పాలంటే, ఈ సంస్కరణలు కొద్దిమంది ప్రయోజనం కోసమే ప్రారంభమై పరిసమాప్తి కాకూడదు. అవి ప్రస్తుతం అధిపత్యంలో వున్న ఏదో ఒక వర్గానికి పరిమితం కాకుండా, సాధారణ ప్రజలకు, ఉపేక్షిత, అట్టడుగు వర్గాలవారికి అందుబాటులో వుండి వారిలో క్రియాత్మక మార్పు తీసుకురావాలి. ప్రజలను దారిద్ర్యం, వ్యాధులు, వంచన అనే సంకెళ్లనుండి విడుదలచేయడానికి అవి సాధనాలుగా ఉపకరించాలి.

రాష్ట్రంలో మద్యనిషేధాన్ని పూర్తిగా పాటిస్తూ మన జాతిపిత 125వ జన్మదిన వేడులకను ఆంధ్రప్రదేశ్ ప్రజలు జరుపుకుంటారు.

"మద్యపానం సాంఘిక దుష్కృత్యం. వాడుకగా మద్యం సేవించే అలవాటు ఒక రుగ్మత. మద్యానికి బానిస" కావడం వల్ల "త్రాగుబోతు" మాత్రమే దుర్దశతోను, ఇబ్బందులతోనూ బాధపడడమే కాకుండా కుటుంబం యావత్తూ కష్టాల పాలవుతుందన్న విషయం మనందరకు విదితమే. ఈ రుగ్మతను రూపుమాపి సమగ్రంగా మద్యనిషేధాన్ని అమలుపరుస్తామనే తమ ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. ప్రమాణస్వీకారం చేసిన కొద్ది నిమిషాలలోనే రాష్ట్రమంతటా పూర్తి మద్య నిషేదాన్ని ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రిగారు అవసరమయిన చర్యలు ప్రారంభించారు.

మద్యపాన నిషేద విధానం అమలుతో ప్రభుత్వం సంవత్సరానికి దాదాపు 1,200 కోట్ల రూపాయలుగా అంచనావేసినా ఆదాయాన్ని కోల్పోతున్నది. ప్రజల ఆరోగ్య, సౌభాగ్యాలకు ముప్పువాటిల్లజేసే మద్యపానాన్ని నిషేధించడం వంటి విషయాలకు ఆదాయ ప్రతిఫల విచారణలకు సంబంధం వుండరాదని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. ఈ మద్యపాన నిషేధ విధానాన్ని విజయవంతంగా అమలుపరచడంలో ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తుంది. ఎటువంటి జాప్యానికి తావివ్వదు.

మత్తు పానీయాలను నిషేధించాలనే నిర్ణయం ఒక ప్రాథమిక చర్య మాత్రమేనని కేవలం కొత్త శాసనాలను జారీచేయడంతో దాని బాధ్యత ముగియదని ప్రభుత్వం గుర్తిస్తున్నది. సముచిత పరిపాలనా యంత్రాంగాన్ని, అమలు సిబ్బందిని సర్వసన్నద్ధం చేయడమవుతున్నది. దొంగసారా వ్యాపారం చేస్తున్న వారిని శిక్షించేందుకు మద్యపాన నిషేధం శాసనాలలో తీవ్రమైన శిక్షా నిబంధనలుండాలి. శాంతి, భద్రతల సమస్యకన్నా మత్తు పానీయాల సేవనాన్ని మరింత తీవ్రమైన విషయంగా పరిగణించాలి. వీటికి బానిసలైన వారికి పునరావాసం కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను ప్రోత్సహించడం జరుగుతుంది.

మద్యపాన నిషేధాన్ని విజయవంతంగా అమలుపరచే కార్యభారం జటిలమైనదని, అడ్డంకులు అనేకం వున్నాయని ప్రభుత్వానికి తెలుసు. ఈ బృహత్తర కార్యభారాన్ని

నెరవేర్చేందుకు నా ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ఆత్మస్థైర్యం ఉన్నప్పటికీ కొండంతగా కనుపింపే ఈ సమస్యను పరిష్కరించడానికి రాష్ట్రంలోని ప్రతి పౌరుడి సహాయ, సహకారాలు అవసరమవుతాయి. సారాయి ఉద్యమం అంటే ప్రజా ఉద్యమం. ప్రజలందరి చొరవ, మద్దతు తనకు లభించినప్పుడు మాత్రమే తన మద్యపాన నిషేధ విధానం విజయవంతం కాగలదని ప్రభుత్వం గుర్తిస్తున్నది. మద్యపాన నిషేధ ఉద్యమంలో ముందు నిలిచిన ధీరోదాత్తులందరికి ముఖ్యంగా వీరోచితంగా పోరాడిన మహిళలకు మా అభివందనం. ఈ మద్యపాన నిషేధ విధానాన్ని విజయవంతమొనరించేందుకు మరొక్కమారు చొరవ తీసుకోవలసిందిగా వారిని ఆహ్వానిస్తున్నాము. మద్యపాన నిషేధ పథకం నిర్వహణ తీరును పర్యవేక్షించడానికి, పథకాన్ని కట్టుదిట్టంగా అమలుపరచడంలో ప్రభుత్వానికి సహాయం అందజేయడానికి వీలుగా వివిధ స్థాయిలలో మహిళలకు తగినంత ప్రాతినిధ్యం కల్పిస్తూ పౌర సంఘాలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

ప్రభుత్వం అమలుపరచే రెండు రూపాయల కిలో బియ్యం పథకం కొన్నివర్గాలు పేర్కొన్నట్లుగా జనాకర్షణ పథకం కాదు. ప్రజల స్థితిగతులను మెరుగుపరచడం, సాంఘిక న్యాయం పెంపొందించడం అనే రెండు లక్ష్యాలతో ఇది ప్రభుత్వ మౌలిక విధానంలోనే ఒక అంతర్భాగంగా వుంది. అభివృద్ధిలో రెండు దశలు వున్నాయి. ఒకటి వస్తు సంపద, ఆర్థిక వనరుల అభివృద్ధి. రెండు మానవ వనరుల అభివృద్ధి. ఈ రెండూ చేయిచేయి కలిపి ముందుకు సాగినపుడు మాత్రమే ఆరోగ్యప్రదమైన అభివృద్ధి సాధ్యపడుతుంది. స్వాతంత్ర్యం వచ్చిన అర్థశతాబ్దం తరువాత కూడా మనదేశంలోని లక్షలాదిమంది ప్రజలు తీవ్రమైన పేదరికంతో, క్షేమితో జీవనం కొనసాగిస్తున్నారు. ఆర్థిక అభివృద్ధి ప్రజల అవసరాలను పరిరక్షిస్తుందనే సిద్ధాంతాన్ని ఇప్పటివరకు వచ్చిన ప్రభుత్వాలు విశ్వసించాయి. కాని ఇది నిజం కాలేదు. పేదలు నిరంతరం పేదలుగానే వున్నారు. వారి కష్టనష్టాలు తొలగిపోయే సమయం కనుచూపుమేరలో కన్పించడంలేదు. అందువల్ల ప్రజల జీవన విలువలను, వారి కష్టాలను ఉపేక్షిస్తూ వారి ప్రాథమిక అవసరాలను తీర్చటానికి మరొక అర్థశతాబ్దం పాటు ఆర్థిక అభివృద్ధికొరకు మనం ఎదురు చూడకూడదని, చూడలేమని మనకు స్పష్టమవు తున్నది. ఆశావహమైన ఆర్థిక అభివృద్ధికొరకు ఎదురుచూస్తూ ఎంతో విలువైన ప్రజల జీవితాలను బలిపెట్టజాలము.

ఈ కారణంవల్లనే రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక అవసరాలను సమకూర్చటానికి ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆర్థిక అభివృద్ధి సాధించేవరకు నిరంతరం నిరీక్షించకుండా వెంటనే ప్రజలకు అత్యధిక సబ్సిడీకి బియ్యం సరఫరా చేసే పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇది చాలా ఖర్చుతో కూడిన పథకం అయినప్పటికి అత్యవసరమైనది. ప్రజలకు అంకితమైనట్టి, వారి శ్రేయస్సు కోరే ఏ ప్రభుత్వం కూడా జనాభాలో ఎక్కువమంది ప్రజలు దైన్యస్థితిలో జీవితాలను కొనసాగిస్తున్న విషయాన్ని పట్టించుకోకుండా వుండజాలదు. ఖర్చు ఎంత అయినప్పటికి, వాస్తవంగా సహాయం అవసరమైన పేద ప్రజలకు అవసరమైన జీవనాధారాన్ని సమకూర్చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

మానవ సామర్థ్యం అభివృద్ధి చెందటానికి, మన ప్రజల ఆయు: ప్రమాణం పెరగటానికి అవసరమైన అంశాలలో రెండు రూపాయల కిలో బియ్యం పథకం ఒక అత్యవసరమైన అంశంగా సమ్మిళితమై వుంది. ఆకలితో వున్నాలు వుండే మనిషి దేశ అభివృద్ధికి తన శక్తిని వినియోగించ కలుగుతాడనే విషయాన్ని మనం ఊహించలేము. దీర్ఘకాలిక సామాజిక లక్ష్యాలు లేదా దీర్ఘకాలిక అభివృద్ధి పేరుతో ఆకలిని అలాగే వుంచడం నైతికంగా సమంజసం కాదు. సామాజికపరంగా ఆచరణ సాధ్యం కాదు.

సంపూర్ణ అక్షరాస్యత, బాల కార్మికుల విముక్తి, ప్రజలందరికి టీకాలు వేయడం, చిన్న కుటుంబం అనే అంశాలను ఒకదానితో ఒకటి సమన్వయపరచి, పేదప్రజల మద్దతుతో ఈ ముఖ్యమైన సామాజిక లక్ష్యాలను సాధించటమే నా ప్రభుత్వ లక్ష్యం. పేదరికం, ఆకలి నిరంతరం వుండకూడదు. పేద, అట్టడుగు వర్గాల ప్రజలు తమ జీవితాలలో ఎదుర్కొనే ప్రబలమైన అడ్డంకులను అధిగమించి గౌరవప్రదమైన జీవితం గడపటానికి, ప్రాథమిక అవసరాలనుండి విముక్తి పొందటానికి అవసరమైన స్థితిగతులను మనం కల్పించాలి.

స్వాతంత్ర్యం వచ్చిన 47 సంవత్సరాల తరువాత కూడా, లక్షలాది మంది మనతోటి పౌరులు ఇంకా కనీస అవసరాలు తీరక ఉపేక్షకు గురై అనాగరిక పరిస్థితులలో జీవిస్తున్నారు. సమాజంలోని పేద అణగారిన ప్రజలకు ముఖ్యంగా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతులు, వృత్తిపనివారు, అల్పసంఖ్యాకులు, మహిళలకు ప్రాథమిక అవసరాలను సాధ్యమైనంత ఎక్కువగా అందుబాటులోకి తీసుకురావడానికి నా ప్రభుత్వం కట్టుబడివుంది నా ప్రభుత్వం పేదలకు మునుపెన్నడూలేనంత భారీస్థాయిలో గృహనిర్మాణం చేపట్టింది ఇది ఒక ప్రతిష్ఠాత్మక విజయం. మానవతా విలువలను సముద్ధరించడానికి, వెట్టిచాకిరీ నుండి విముక్తి కలుగజేయడంకోసం గృహనిర్మాణం, సబ్సిడీ వస్త్రాల పంపిణీ, తదితర సంక్షేమ కార్యక్రమాలను మేము అమలుపరుస్తాం.

అభివృద్ధికి విద్య, ఆరోగ్యం, ముందుగా తీర్చవలసిన అవసరతలనే విషయం ప్రభుత్వానికి పూర్తిగా తెలుసు. అందువల్ల విద్యను పటిష్టపరచి, వ్యాప్తి చేయటానికి, సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలపై ప్రత్యేక శ్రద్ధవహించి అన్ని స్థాయిలలో ఆరోగ్య రక్షణను పెంపొందించటానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నది.

విద్యకు సంబంధించి, ప్రభుత్వ ఆర్థిక పరిమితులకులోబడి, ఈ సారి పాఠశాల విద్యపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించడమయింది ఈ విధానం క్రింద 6 నుండి 14 సంవత్సరాల వయస్సు కలిగిన వారందరికి సార్వజనిక ప్రాథమిక విద్యను సమకూర్చే లక్ష్యాన్ని సాధించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగింది. పాఠశాలల నుండి మధ్యలో విద్య మానివేస్తున్న పిల్లల సంఖ్యను తొలగించలేకపోయినప్పటికీ, తగ్గించటానికి గాను ఉపేక్షకు గురి అయిన వర్గాల ప్రజలకు చెందిన విద్యార్థులకు అదనపు ప్రోత్సాహకాలను ప్రభుత్వం సమకూరుస్తుంది. అణగారిన వర్గాలకు చెందిన వారికి కొత్త నైవాసిక

పాఠశాలలు ప్రారంభించటం జరుగుతుంది. ప్రస్తుతం వున్న వాటిని పటిష్టపరచటం జరుగుతుంది. ప్రభుత్వం పాఠశాలలకు ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను విస్తరిస్తుంది. దృశ్య, శ్రవణ సాధనాల సహాయంతోను, ఉపాధ్యాయులకు నిర్బంధపునశ్చరణ కోర్సులను అందించడం ద్వారాను పాఠశాలల బోధనను మరింత సమర్ధవంతంగా అందివ్వడం జరుగుతుంది. సార్వత్రిక పాఠశాల విద్యతోపాటు అనియత విద్యను పటిష్టపరచి మరింత విస్తరించడం జరుగుతుంది. పాఠశాలలో శారీరక వ్యాయామ శిక్షణ ఇవ్వడంతోపాటు యోగాసనాల బోధనను ప్రోత్సహించేందుకు కృషిచేయడమవుతుంది.

విద్యయొక్క తృతీయ స్థాయిలో అంటే ఇంటర్మీడియటు స్థాయిలో విద్యను బోధించడం కోసం సామాజిక ప్రయత్నాలను ప్రోత్సహించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. ఈ సంస్థలలో విద్యార్థుల, వారి తల్లిదండ్రుల పాత్ర ప్రముఖంగా వుంటుంది. అందువల్ల వాటి నిర్వహణలో వారికి ప్రముఖ పాత్ర కల్పించాలని భావించడమయింది.

మాధ్యమిక, ఇంటర్మీడియటు స్థాయిలలో వృత్తిపరమైన విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుంది. పురాతనమైన వాడుక పాఠ్యక్రమాల స్థానే సామాజిక ఔచిత్యంగల ఉపాధికల్పిత వృత్తి విద్యాంశాలను ప్రోత్సహించడం జరుగుతుంది. పెక్కు సంఖ్యలో వృత్తి విద్యా కేంద్రాలు, పారిశ్రామిక, సాంకేతిక పాఠశాలలను స్థాపించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇరుగుపొరుగున గల పరిశ్రమలతో అతిసన్నిహిత సంబంధం వుండే విధంగా పారిశ్రామిక పాఠశాలలను స్థాపించేందుకు చర్యలు తీసుకోవడమవుతుంది.

నా ప్రభుత్వం మన కళాశాలలలోను, విశ్వవిద్యాలయాలలోను, ప్రాశస్త్య, ఔచిత్యాలకు ప్రాధాన్యతనిస్తూ నాణ్యతాయుతమైన బోధన, పరిశోధనలు అభివృద్ధి పరిచేందుకు కృషిసల్పుతుంది. మన నైతిక సంప్రదాయాలు, జాతీయతను ప్రస్ఫుటం చేసే విలువలపై విద్యను పటిష్టపర్చడం జరుగుతుంది. ప్రాథమిక విద్యను పటిష్టపర్చేందుకు గాను విద్యకు రాష్ట్ర ఆర్థిక వనరులలో భారీవాటా మొత్తాన్ని అందు నిమిత్తం మళ్ళించవలసిన నిర్బంధ ఆవశ్యకత దృష్ట్యా, 10వ తరగతి తరువాత ఉన్నత విద్య అభివృద్ధికి మద్దతునిచ్చి, పోషించేందుకు ప్రైవేటీకరణ చొరవను అధికంగా ప్రోత్సహించి, వారికి ప్రమేయం కల్పించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. అందుచేత ప్రభుత్వం ఉన్నత విద్యలో చూపుతున్న తన ప్రధాన పాత్రను క్రమేపి ఉపసంహరించుకొంటుంది. ఈ లక్ష్యసాధన కోసం ప్రభుత్వం హైదరాబాదులో వృత్తిపరమైన కోర్సుల అధ్యయనాల కోసం ఒక సంస్థను స్థాపించేందుకు చర్యలు తీసుకొంటున్నది. ఈ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ కనీస మద్దతుతో ఉన్నత విద్యాభ్యాసానికి సంబంధించినట్టి ఇతర స్వయం పోషక సంస్థలను స్థాపించడంలో ఒక ఆదర్శ సంస్థగా పనిచేస్తుంది.

ఆరోగ్యరంగంలో చేయవలసిన కృషి చాలా వున్నది. మన అనారోగ్యాలు, మరణాల రేట్లు, శిశుమరణాలు, జననాల రేట్లు, రోగాల వ్యాప్తి నిస్సందేహంగా ఎక్కువ స్థాయిలో

వున్నాయి· నివారించవదగిన అంటువ్యాధుల కారణంగా చెప్పలేనంత మంది పిల్లలు, పెద్ద వాళ్ళు అకాల మృత్యువాత పడుతున్నారు· గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణ వ్యవస్థను మరింత పటిష్టపరచవలసి వున్నది· గ్రామీణ ఆరోగ్య ఉద్యోగ వ్యవస్థను పునరుత్తేజపర్చడం ద్వారా మన రోగనిరోధక సామర్థ్యాలను మెరుగుపర్చాలి·

ప్రతి ఎన్నికల అనంతరం ప్రజలు పరిపాలనలో నాణ్యత, అందించే సేవలలో మెరుగుదల నూతనత్వం కోసం ఆశతో ఎదురుచూస్తుంటారు· వారు తమ అవసరాలపట్ల పరిపాలన వ్యవస్థ నమ్రతతో, చిత్తశుద్ధితో, ప్రసన్నతో, ప్రతిస్పందించాలని కోరుకొంటారు· వారు తమ పిల్లలు ఉన్నత పౌరులుగా పెరిగేందుకు వీలుకల్పించి వారిలో నిబిడీకృత శక్తిని వెలికి తీసేందుకు దోహదకారిగా వుండే యోగ్యమైన విద్యాభ్యాసాన్ని కోరుకుంటారు· తమ బాధలను తగ్గించి, వ్యాధులను నివారించి, ఇబ్బందులను తగ్గించేటటువంటి ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణ సేవలను అపేక్షిస్తారు· ఈ ఆశలను తీర్చడంలో పరిపాలన విఫలమైతే అది వారిలో నిరాశకు, ఆగ్రహానికి దారితీస్తుంది· చివరకు మన ప్రజాస్వామిక విధానానికే ముప్పువాటిల్లుతుంది·

ప్రతి సంవత్సరం ఈ సేవలనందించడానికి రాష్ట్రం కొన్ని వందల కోట్ల రూపయలను ఖర్చుచేస్తున్నది· అయినప్పటికీ, అనేక కారణాలవల్ల ఈ సేవలు పరిమితంగానే అందుబాటులో వుంటున్నాయి· ప్రజలు తాము చెల్లిస్తున్న పన్నుకు గాను మేలైన మూల్యం పొందడం లేదు· ఈ విఫలతకు ప్రధాన కారణం ప్రజలకు సత్వరమే లెక్క చెప్పవలసిన సహేతుకమైన పంపిణీ విధానాన్ని రూపొందించలేక పోవడం, ఆత్మ సంస్కార లోపం అని నా ప్రభుత్వం విశ్వసిస్తున్నది· ఇప్పటి ఆవశ్యకత కేవలం పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడం కాదు· ప్రస్తుత పెట్టుబడుల స్థాయిని మరింత ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచే విధంగానూ, ప్రయోజనకరంగానూ చేయడం అత్యంత ముఖ్యమైన కర్తవ్యం · ప్రధానంగా నాన్–క్యాష్ ఉత్పాదకాల ద్వారా ప్రభుత్వ సేవల నాణ్యత, వర్తింపు సమర్థవంతంగా మెరుగు పరచుకోవచ్చు· ఇది ఈ ప్రభుత్వ సేవల పాత్రను పునర్ నిర్ధారణ చేసుకోవడం, సంస్థలను అభివృద్ధిపరచడం ద్వారా సాధ్యపడగలదు·

పాఠశాల విద్యా ప్రమాణంలో తల్లిదండ్రులకు ప్రధానమైన ప్రమేయం వున్నది· అయితే, స్థానిక పాఠశాల పనితీరుపై ఈనాడు వారు చెప్పగలిగేది అతిస్వల్పం· కేంద్రీకృత వ్యవస్థలో పరిపాలనాత్మక నిర్ణయాలన్ని ఉపాధ్యాయుల బదిలీలు, జీతాల చెల్లింపు, ఇంక్రిమెంట్ల మంజూరులకు పరిమితం చేయబడ్డాయి· పిల్లల సంక్షేమం లేక స్థానిక సమాజ ప్రమేయం పూర్తిగా ఉపేక్షించడం జరిగింది· అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నడపడంలో స్థానిక సమాజానికి ఏ విధమైన ప్రమేయం వుండడం లేదు· జవాబుదారీ విధానాన్ని సంస్థాగతం చేయడం ద్వారా ఏవిధమైన అధిక ఆర్థిక ఉత్పాదకతలు లేకుండానే అందిస్తున్న సేవల నాణ్యతను మెరుగుపరచవచ్చని నా ప్రభుత్వం విశ్వసిస్తున్నది· మనం స్థానిక సమాజంపై విశ్వా సముంచాలి· తమ సంస్థలను రోజువారి ప్రతిపదికపై

నడపడానికి యాజమాన్యాలను వ్యవస్థీకరించాలి. ప్రజలకు తమ నిర్ణయాలను, వ్యక్తీకరించే స్వేచ్ఛ కల్పించినపుడు, వారు తప్పక నూతన రీతులను కల్పించి అవసరమైనపుడు నిర్దిష్టమైన మార్పులను తీసుకొని రాగలరు. రాష్ట్ర సంస్థలను పునర్నిర్మించి, సేవలందించడానికి వాటిని బహిరంగంగా జవాబుదారీ విధానంలో ఆత్మసంస్కారంతో చేయడానికి నా ప్రభుత్వం కృతనిశ్చయముతో వున్నది.

మన నదీ విధానాలలో లభ్యమవుతున్న విస్తార పారుదల సామర్థ్యాన్ని మళ్లించుకో డానికి రాష్ట్రం ఎంతో విలువైన సమయాన్ని పోగొట్టుకొంది. ప్రజల ప్రయోజనార్థం వీటిని సముచితంగ ఉపయోగించుకోవడానికి మనకు న్యాయబద్ధమైన హక్కువుంది. ఈ శతాబ్దం ముగిసేలోగా ఈ మిగులు జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే దృఢ సంకల్పం నా ప్రభుత్వానికి వున్నది. ఇంతటి బృహత్తరమైన కార్యక్రమానికి వనరులను సమకూర్చుకొనడం సులభసాధ్యం కాదని మనకు తెలుసు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, మన గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికిగాను ఈ ప్రాజెక్టులను పూర్తిచేయ డానికి అదనపు బడ్జెటు వనరులను పెంచగలిగే నూతన విధానాలను మనం కల్పించాలి. అతి క్లిష్టమైనప్పటికి ఈ బృహత్తర కార్యాన్ని సాధించడానికి అవసరమైన అన్ని మార్గాలను అన్వేషించడానికి నా ప్రభుత్వం సర్వదా కృషిచేస్తోంది.

పేదరికం, వెట్టిచాకిరి బంధకాల నుండి లక్షలాది నిరుపేద గ్రామీణ ప్రజలను విడిపించడానికి గను భూసంరక్షణ, అటవీసాగు, చిన్నతరహా నీటిపారుదల సామర్థ్య వినియోగం, మేలైన వ్యవసాయ విధానాలతోపటు సమర్థవంతమైన వ్యవసాయ అభివృద్ధి చాలా సంక్లిష్టమైనవి. మార్కెటింగుతోపాటు పంటల అనంతర సాంకేతిక విజ్ఞానాన్ని, సదుపాయాలను అభివృద్ధిపరచడం ద్వారా ఉత్పత్తి విలువలను పెంచి గ్రామాలలో ఉత్పాదక ఉపాధిని కల్పించడానికి వ్యవసాయ ఉత్పాదనను మెరుగుపర్చడానికి నా ప్రభుత్వం నిబద్ధమై వున్నది. వ్యవసాయ ఉత్పత్తిని అధికం చేసే మా ప్యాకేజిలో ఒక భాగంగా, ఒక హార్స్, పవర్ సామర్థ్యానికి కేవలం రూ. 50/- ల సబ్సిడీ వ్యయంతో క్షేత్ర రంగానికి నా ప్రభుత్వం నిర్ణీత విద్యుచ్ఛక్తి సరఫరాను కల్పిస్తుంది.

విద్యుచ్ఛక్తి, రోడ్డు రవాణా, జలాలమళ్లింపు వంటి కీలకమైన మౌలికరంగాలకు నా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నది. ఈ రంగాలన్నింటిలో ప్రయివేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది. తద్వారా సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో ఎక్కువ అభివృద్ధి సాధించడానికి సాధ్యపడుతుంది.

తమ పరిపాలనలో ప్రాథమిక స్థాయిలో ప్రజలు భాగస్వాములైనపుడే మన ప్రజాస్వామ్యం యథార్థమైనదిగాను పరిపూర్ణమైనదిగాను వుండగలదు. ప్రజల ఓటుకు, వారి సంక్షేమానికి మధ్య స్పష్టమైన సంబంధం కలిగి వున్నట్టి వ్యవస్థలో మాత్రమే

స్వయం పాలనను సాధించవచ్చును. పరిపాలన సమర్థవంతమైనదిగా వుండటానికి ఆత్మ సంస్కారంతో కూడినదై, బాధ్యత వహించేదిగా వుండాలి. ప్రజాస్వామిక పరిపాలనలో ప్రధాన అంశమైనట్టి నాయకత్వాన్ని అధికార వికేంద్రీకరణ ప్రజాస్వామిక సంస్థల ద్వారా చిన్న సమాజాలలో మాత్రమే రూపొందించి, పోషించి, అభివృద్ధి చేయగలం. అందుచేత నా ప్రభుత్వం స్థానిక స్వయం పరిపాలనకు, ప్రజలకు అధికారం అప్పగించేందుకు నిస్సందేహంగా కట్టుబడివున్నది.

నా ప్రభుత్వం గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో పంచాయతీలకు, మునిసిపాలిటీలకు, మనిసిపలు కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించడానికి ఇప్పటికే చర్య ప్రారంభించింది. ప్రభుత్వం, తొలిసారిగా 1987లో స్థానిక సంస్థల ఎన్నికలలో ఉపేక్షకు గురైన వివిధ వర్గాల వారికి రిజర్వేషన్లను విజయవంతంగా అమలుపరిచింది. దృఢమైన ఈ రాజకీయ చర్యకు సంబంధించిన ఈ విధానానికి ఇప్పుడు మరింత ప్రేరణ నివ్వడం జరిగింది. ఈ సంస్థలకు అధికారమిచ్చి, సమర్థవంతమైన స్వయంపాలక సాధనాలుగా తీర్చిదిద్దాలని భావిస్తున్నాం. నా ప్రభుత్వం సహకార సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు కూడా చర్యను ప్రారంభించింది. ఈ సంస్థలకు నామినేషను సంప్రదాయాన్ని వదిలిపెట్టి, చైతన్యవంతమైన ఆత్మవిశ్వాసం గల, స్వచ్ఛంద సంస్థలుగా మార్చాలని తలుస్తున్నాం. ఈ ప్రజా సంస్థలను కేంద్రీకృత నియంత్రణ కబంధ హస్తాలనుండి విముక్తి గావించి వాటికి స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించాలని, తద్వారా అవి ప్రజా స్వామ్యానికి, స్వయం పాలనకు పాఠశాలలుగా వెలుగొంది ఆర్థికపరమైన సంపదకు, మానవాళి అభివృద్ధికి కారకాలుగా వుండేటట్లు తీర్చిదిద్దాలన్నది మా ఉద్దేశం.

ఉత్తమ పరిపాలనకు ప్రథమంగా ఆవశ్యకమయినవి శాంతి, సామరస్యం, పౌర భద్రత, అందరికి సమాన న్యాయం. శాంతి, క్రమబద్ధమైన సమాజం అనే పటిష్టమైన పునాదులపై మాత్రమే అభివృద్ధిని, సుఖసంతోషాలను సాధించుకో గలుగుతాము. కొన్ని వందలు, వేల సంవత్సరాల నుండి వివిధ సంస్కృతులు, భిన్న ప్రజలతో శాంతియుతంగా విలసిల్లుతున్న జాతి మనది ఈ భిన్నవర్గాల ప్రజలు ఒకే చరిత్రలో సమ్మిళితమయి ఆశలను, ఆకాంక్షలను పంచుకున్నారు దురదృష్టవశాత్తు ఇటీవల కాలంలో మతపరమైన, వర్గపరమైన గుర్తింపుకొరకు వైషమ్యాలు దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రజ్వరిల్లి కొన్ని సందర్భాల్లో హింసాయుతంగా మారయి. 1983–1989 మధ్యగల 7 సంవత్సరాల కాలంలో మతసామరస్యాన్ని చెక్కుచెదరకుండా కాపాడిన ఘనత నా ప్రభుత్వానికి వుంది. పౌరభద్రత, చట్టం ముందు అందరూ సమానము, ప్రజలందరికి సమాన అవకాశాలు కల్పించడం అనేవి మా విధానంలోని ముఖ్యాంశాలు. గతంలో మేము కొనసాగించిన విధానాలనే కొనసాగించి మతసామరస్యాన్ని కాపాడి, ప్రజలందరికి సమాన అవకాశాలను కల్పిస్తాము.

రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ముఖ్యంగా రాయలసీమలో ముఠా తగాదాలు దశాబ్దాలుగా మనలను పీడిస్తున్నాయి. ఇటీవల సంవత్సరాలలో ఈ సమస్య ప్రమాదకరంగా పరిణమించింది. కులం, వర్గం, నేరాలు, రాజకీయ ప్రోత్సాహం, న్యాయ లేదా అన్యాయమైన

పద్ధతుల ద్వారా ఆర్థిక అధికారాన్ని కేంద్రీకరించడం, తరచుగా ప్రభుత్వ అధికారాన్ని దుర్వినియోగపరచడం వంటి వివిధ అంశాలు ఈ ప్రాంతంలో జటిలమైన సమస్యలను సృష్టించాయి. ఈ ప్రాంతంలోని భయోత్పాత పరిస్థితులను తుదముట్టించాలని నా ప్రభుత్వం కంకణం కట్టుకున్నది. రాయలసీమ జిల్లాలలో శాంతి, భద్రతను, పౌర భద్రతను నెలకొల్పడానికి మేము ఇప్పటికే చర్యలు చేపట్టాము. పోలీసు నేరాలను, రాజకీయ నేర ప్రవృత్తిని మేము ఉపేక్షించం. హింస, నేరాలపట్ల పరిపాలనా యంత్రాంగం సాధ్యమైనంత కఠిన చర్యలను తీసుకుంటుంది. ఈ ముఠా దౌర్జన్యాన్ని, బలప్రయోగంతో రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవడాన్ని నిర్దాక్షిణ్యంగా నిరోధించవలసి వుంటుంది. ఆ విధంగా చేయనట్లయితే అది మిగిలిన రాష్ట్రం అంతటిని కబళించి వేసే ప్రమాదం ఉంది. వైషమ్యాలకు నిలయమైన ఈ ప్రాంతంలో శాంతిని, భద్రతను, స్థిరత్వాన్ని నెలకొల్పే కష్టతరమైన చర్యను నిర్వర్తించేందుకు నా ప్రభుత్వానికి ప్రజల తీర్పు, అధికారం వుంది.

రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ప్రబలంగా వున్న వామపక్ష తీవ్రవాద సమస్యను పరిష్కరించడానికి నా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుంది. చతుర్ముఖ వ్యూహంతో దానిని పరిష్కరించాలని నా ప్రభుత్వం భావిస్తున్నది. అనేక ప్రాంతాల్లో భూయాజమాన్యపు హక్కు వివాదాలకు మూలకారణంగా వుంది. దానిని అమలులో వున్న చట్టాల ప్రకారం ధర్మ బద్ధంగా, పటిష్టంగ, సత్వరమే పరిష్కరించటం జరుగుతుంది. హింసావాదాన్ని విడనాడి, జీవన స్రవంతిలో మిళితమైన తీవ్రవాదుల పట్ల సానుభూతితో వ్యవహరించి వారిని అర్థం చేసుకుని వారు హుందాగా, భయభ్రాంతులు లేకుండా పౌర జీవనం కొనసాగించేందుకు వీలుగా వారికి అన్ని విధాల మద్దతును, పునరావాసాన్ని కల్పించడం జరుగుతుంది. శాశ్వత మైన మానవ హక్కులను కాపాడేందుకు, ఖైదీలు, విచారణలో ఉన్న వారిని మానవతా దృక్పథంతో చూచేందుకు నా ప్రభుత్వం సాధ్యమైన అన్ని చర్యలు చేపడుతుంది. పుట్టుక లేదా హోదాలతో ప్రమేయం లేకుండా పౌరభద్రతను కల్పించేటపుడు మన రాజ్యాంగం, చట్టాల పరిధిలో చట్టబద్ధంగా, సమానంగా అందరిని పరిగణించటం జరుగుతుంది. ఈ ధర్మబద్ధమైన మానవతా విధానం ఫలితాలను ఇస్తుందని నా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుంది. రాజకీయ లేదా సిద్ధాంతపరమైన విభేదాలతో నిమిత్తం లేకుండా మనం అందరం కలసికట్టుగా శాంతి, న్యాయ, సామరస్యపూర్వకమైన సమాజాన్ని నెలకొల్పడానికి కృషిచేయాలి.

ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చేందుకు నా ప్రభుత్వం ప్రారంభించే కార్యక్రమాలకు ఎంతో వ్యయం అవుతుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భయానక స్థితిలో ఉండడం విచారకరం. ప్రస్తుత ప్రభుత్వానికి అధిక ఆర్థిక లోటు వారసత్వంగా సంక్ర మించింది. అయినప్పటికి నిరుత్సాహపడనవసరం లేదు. ప్రజల మద్దతుతో, గౌరవ సభ్యుల దృఢ సంకల్పం, అంకిత భావంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని వెళ్ళకలుగుతాము. ఆర్థిక పురోభివృద్ధిని, ప్రజల పురోభివృద్ధిని ముఖ్యంగా పేద, బడుగువర్గాల ప్రజల పురోభివృద్ధిని మనం సాధించకలుగుతాము.

మా కృషితోను, ప్రజా సహకారంతోను ప్రభుత్వం తన విధానాలను అమలుపర్చడానికి పేదలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి విస్తృతమైన వనరులను సమీకరించడానికి పాటుపడుతుంది. అయితే, పేద ప్రజలపై ఏ విధమైన అదనపు భారాన్ని మోపకుండా సాధ్యమైన సరస విధానంలో ఈ వనరులను సమీకరించగలం. ఏ విధమైన అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయాలను సమీకరించడానికి గాను, అన్ని లొసుగులను పూరించి పన్ను వసూళ్లను క్రమబద్ధీకరించడం నా ప్రభుత్వ ప్రధాన విధానం. ఇందుకుగాను, మేము వాణిజ్య, పారిశ్రామిక ప్రతినిధులతోను, అలాగే వినియోగదారుల వర్గాలతోను సంప్రదింపులు జరుపుతాం. పన్ను విధింపు విధానం ఏవిధమైన అవినీతికి, లొసుగులకు, ఆదాయ అవరోధాలకు, బాధింపులకు తావివ్వకుండా సూక్ష్మమైనదిగా సరళమైనదిగా నిష్కపటమైనదిగానూ వుంటుంది. నా ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోను ఎవరి ద్వారాను ఏ విధమైన అవినీతిని సహించదు. అవినీతిని నిరోధించడానికి అవినీతిపరులను శిక్షించడానికి కఠినచర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

భారతీయ సమాజం ఎంత వైవిధ్యం కలిగినదో మీకు తెలుసు. అందులో ఆంధ్ర ప్రదేశ్‌కు ఉన్న స్థానమేమిటో వేరే చెప్పనవసరం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలుగ మన హక్కులను పరిరక్షించుకొనడంలో మనమే సాటి. అయితే, ఈ దిశలో మన దేశ ఐక్యతను, సమగ్రతను పెంపొందించడానికి మనం నిరంతరం పాటుపడాలి. మనం మొదటి భారతీయులం. 5000 సంవత్సరాల సుదీర్ఘమైన అవిచ్ఛిన్నమైన చరిత్ర, నాగరికత మనలను సంఘటిత రాజ్యంగా అట్టి సంస్కృతిలో తీర్చిదిద్దాయి. మన నిరూపమానమైన గుర్తింపును పరిరక్షించుకోవడానికి పాటుపడుతునే మన ఐక్యతాబంధాలను పటిష్టపరచుకోవడానికి సర్వవిధాలా పాటుపడదాం.

ఆధునిక చరిత్రలో అగ్రగణ్యత పొందిన భారతీయుడు, మానవతావాదులలో విశిష్ట కీర్తిగాంచిన వీరుడు మహాత్మాగాంధీ. ఆయన మనకు మానవతా తత్వాన్ని ప్రబోధించి వైవిద్యం గల అనేక వర్గాలుగా వున్న అసమాన ప్రజలకు ఒక జాతిని ఒక దేశాన్ని నిర్మించారు. ఆయన ఆదర్శాలు యావత్తు భారతజాతిని ప్రభావితమొనర్చాయి. అవి మానవాళికి అన్ని కాలాల్లోను వర్ధిస్తాయి. ఆ ఆదర్శాలకు నా ప్రభుత్వం సవినయంగా అంకితమవుతుంది.

సామాజిక పుట్టు పూర్వోత్తరాలు, రాజకీయ అభిరుచులు, ఆర్థిక స్థితిగతులు, సైద్ధాంతిక ప్రేరణలతో సంబంధం లేకుండా స్వేచాయుతమైనట్టి మానవతా విలువలు వికసించేందుకు వీలుకల్పించే ప్రశాంతమైన, సఫలీకృతమైన మానవతా భారతావనిని నిర్మించ డంలో చేతులు కలుపవలసిందిగా నా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను కోరుతున్నది.

గౌరవ సభ్యులారా! ఈ సమావేశంలో నేను రూపొందించిన విధానాలు, ఆశయాలకు మద్దతుగా శాసనాలు చేయడం కోసం మీ సమక్షంలోకి తీసుకురానున్నట్టి పెక్కు ప్రతిపాద నలతో సహా నా ప్రభుత్వానికి సంబంధించిన సత్వర కార్యనిర్వాహక విధానాలను

పరిశీలించనున్నారు. అతి పవిత్రమైన సవాళ్లతో కూడుకొన్నట్టి కార్యభారం మీముందున్నది. మీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సేవలో పరిపూర్ణమైన విశేష ఫలితాలను సాధించడంలో భగవత్కృప వుండాలని కోరుతున్నాను. మీకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

జైహింద్

Mr. Speaker and Hon'ble Members of Andhra Pradesh Legislative Assembly:

Greetings and my hearty felicitations on your election to the Tenth Legislative Assembly! In many ways the recent elections constitute a land mark event in the history of our State.

The people of Andhra Pradesh have spoken. They have spoken loud and clear. This verdict is at once a resounding expression of faith in the policies pursued by the Government between 1983 and 1989, and an outright rejection of the way things are. The massive mandate for change is a silent revolution that demands urgent steps for betterment of human condition, for providing clean Government and for banishing corruption and exploitation from all walks of life. The Government of Andhra Pradesh accepts this challenge for change with all humility and pledges its sincere resolve to endeavour to create a just equitable and humane society.

The near unanimous mandate for change and the utmost trust reposed in this Government by the peole of Andhra Pradesh calls for concerted effort to redefine the role of Government in the service of people. The people's verdict in out State has triggered off a vigorous debate across the country and even internationally on the 'meaning' of the mandate received by my Government. Global experience shows that in the process of economic adjustment, often a disproportionate share of the burden falls on the poor. Our own experience over the past three years has once again, and sadly so, confirmed this to be true. What is worse, the much talked about 'safety net' programme to protect the poor during the process of transition has proved to be thoroughly inadequate compared to the dimensions of the problem. It is in this context that the people of this State delivered a verdict in the recent election.

My Government believes in encouraging private investment and sharply redefining the role of State. Government must pay utmost attention to the vital tasks of governance including maintenance of law and order, natural resources development,

primary education, health care and welfare of the poor. Those activities that can be taken up with individual initiative and investment must be left largely to the private sector. The licence - permit - quota Raj erected over the past four decades must be dismantled in public interest.

The reform process now underway in the country is incomcomplete and in some respects faulty. The economic reform has completely bypassed agricultural sector and excluded the unorganised workers, farmers and rural poor who constitute an overwhelming majority in the country. In the name of reform, speculation was encouraged. Greedy people made huge profits without generating wealth or improving supply or quality of goods and services. My Government believes that such a tentative and partisan approach to economic reforms is dangerous for the future of our country. In a democracy, economic reforms must include the whole population. The poor and the unorganised cannot be excluded from this process.

My Government will pursue true and wholesome economic reform. Our objective is to release the productive potential of the whole population - not merely a few rich persons in the organised sector. We will pursue policies to put an end to licence Raj, bureaucratic obscurantism and crippling controls that fetter individual initiative and inhibit motivation to achieve. My Government will free the system and the people for promoting the very best in them, to make our citizens prosper, our industries to flourish and to render our goods globally competitive. We will encourage competence and competitiveness. All decisions will be taken in an open environment free from prejudice. In order to achieve the goal of economic efficiency, my Government is committed to transparency, fairness, continuity, efficiency and competitiveness. We welcome private investment in industry and infrastructure in the State. We will do everything possible to support the entrepreneurs who come forward to invest. Our dealings with entrepreneurs and industrialists will be fair, open, consistent and totally in public interest. The State's vital interests and the future of our children will be promoted and protected at all times and the consumers will get the best value for their money.

Let us not forget that liberalisation and the reforms are in public interest and therefore their fruits should reach and benefit all sections of our society, especially the deprived and the downtrodden. In other words, the reforms should not begin and end for the benefit of a few. They should not perpetuate the existing hegemonies; rather they should touch the lives of common folks, the depressed and the downtrodden, and make a positive difference to them. They should serve as instruments for freeing people from the shackles of poverty, disease and deprivation.

అనుబంధము-I : ఆంధ్రప్రదేశ్ గవర్నరు 17 జనవరి, 1995 

శ్రీ కృష్ణ కాంత్ ప్రసంగము.

The people of Andhra Pradesh celebrate the 125th birth anniversary of the Father of our Nation by totally prohibiting the consumption of alcohol in the State.

"Drinking" is a social evil. Compulsive consumption of alcohol is a desease. All of us are aware that alcohol addiction brings about lasting misery and suffering not only to the "drunk" but to the entire family as well. The Government is determined to eradicate this disease and keep its poll promise of comprehensive prohibition. Within minutes of swearing in, the Chief Minister has initiated the necessary steps to introduce total prohibition in the State.

With the implementation of its prohibition policy, the Government stands to lose a significant amount of revenue estimated to be around 1,200 crore rupees per year. The Government is of the view that revenue considerations are irrelevant to such matters as prohibition where the health and well being of the people are at stake. The Government will spare no effort and brook no delay in successfully implementing its prohibition policy.

The Government recognizes that the decision to ban alcoholic drinks is just a beginning and that its responsibility does not cease with the passing of the new laws. Appropriate administrative machinery and enforcement staff are being put in place. The prohibition laws will have severe penal provisions to punish those engaged in illicit liquor trade. Consumption of alcohol would be regarded as more than a lwa and order problem, and special programmes to rehabilitate addicts will be enrouraged.

My Government is aware that the task of implementing prhibition successfully is daunting, and the hurdles are many. While my Government has the will to do and the soul to dare, the sheer magnitude of the problem requires the helping hand of every citizen of the State. The movement against liquor was a prople's movement. The Government recognizes that its prohibition policy will succeed only if it has the involvement and support of the people. We salute all those especially the courageous women, who stood in the forefront of the prohibition movement and invite them to involve themselves again in making the prohibition policy a success. The Government plans to establish citizen's committees with adequate representation women at various levels to monitor the working of the prohibition scheme and to guide and help the Government in effectively implementing it.

The two rupee a Kg. rice scheme of the Andhra Pradesh Government is not a populist scheme as it is sometimes branded in some quarters. Rather, it is an integral part of the fundamental philosophy of the Government with its twin objectives of improving the human condition and promoting social justice. Development has two aspects - development of

material and economic resources and the development of human resources. Healthy development is possible only when these two aspects go hand in hand. Nearly half a century after independence, hundreds of millions of people in our country are still living under the severe grip of poverty and deprivation. Successive Governments put their trust in the theory that economic growth would take care of people's needs, but this has not happened. The poor continue to be poor. There does not appear to be an end in sight for their misery. Therefore, it is clear to us that we cannot and should not wait for another hald a century of economic growth to satisfy people's basic needs, ignoring in the meanwhile the cost of human life and people's suffering. Human life is too precious to sacrifice, waiting for hoped-for economic growth.

It is for this reason the State Government has launched the scheme to provide basic necessities such as rice at a highly subsidised price to the poor people fortwith without indefinitely waiting for economic growth to take place. This is an expensive scheme but a very necessary one. No Government with any sense of concern and commitment to its people can turn a blind eye to the continuing misery of a large portion of the population. The Government is determined to provide the necessary sustenance to the truly needy and poor, whatever be the cost.

The two-rupee-a-Kg. rice scheme is an essential ingredient in the recipe for improving human capabilities and lengthening life expectancy of our people. A hungry and starving human being can hardly be expected to be capable of contributing to national development. It is neither morally sound, nor socially feasible to perpetuate hunger in the name of larger social goals or long term development.

The objective of my Government is to promote vital social goals of universal literacy, elimination of child labour, Universal Immunisation, and small family norm through establishing a viable linkage between these goals and support to the poor. Poverty and hunger must noe be perpetuated, and we must create conditions for the poor and oppressed to overcome the formidable obstacles in their path to a life of dignity and freedom from basic wants.

More than 47 years after independence, millions of our fellow citizens still live in primitive conditions of neglect and want. My Government is deeply committed to providing affordable access to basic amenities to the poor and the deprived in society, especially the Schedule Castes, the Scheduled Tribes, Backward Classes, Artisans, Minorities and Women. My Government has an enviable record of housing for the poor on an unprecedented scale. We will implement housing, subsidized cloth distribution and other welfare programmes aimed at promoting human dignity and elimination of drudgery.

The Government is fully aware that education and health are necessary preconditions for development. Therefore, the Government places a major emphasis on strengthening and spreading education and promoting health care at all levels with a special focus on the deprived and oppressed sections of our society.

In the field of education, because of the financial constraints on the Government, the primary thrust at this time will be on school education with the objective of achieving universal primary education to all those between the ages of 6 to 14 years. The Government will provide added incentives to students from the disadvantaged sections to reduce if not eliminate the alarming rate of dropouts in our schools. New residential schools for the deprived sections will be established and the existing ones strengthened. The Government will extend health care programmes to schools. Instruction in schools would be made more effective with the aid of audio-visuals any by offering compulsory refresher courses to teachers. Non-formal education including open school education will be strengthened and further extended. Efforts will be made to encourage teaching of yogic exercises in schools along with physical training.

The Government proposes to encourage community efforts for imparting education at tertiary level, i.e., the intermediate level. It is the students and their parents who have the greatest stake in these institutions. Therefore, it is felt that they should have a say in their governance.

A special emphasis will be given to vocationalisation of education at the secondary and intermediate levels. In the place of the outmoded routine courses, socially relevant and employment oriented vocational courses will be enrouraged. Steps will be taken to establish in greater numbers vocational centres and industrial and technical schools in close association with neighbourhood industries.

The Government will endeavour to promote quality teaching and research in our colleges and universities with emphasis on excellence and relevance. Value based education that reflects our ethos and national identity will be stressed. In view of the compelling need to marshall a major share of State's resources to strengthen primary education, the Government proposes to increasingly encourage and involve private initiative and support for promoting and sustaining higher education beyond the 10th standard. Therefore, the Government would gradually withdraw from being a major player in higher education. Toward this end the Government is taking steps to establish an Institute for Professional Studies at Hyderabad which would serve as a model for establishing other such self-financing institutions of higher learning with minimal State support.

In the area of health, a great deal remains to be done. Our morbidity and mortality rates, infant mortality, birth rate and disease prevalence are all unacceptably high. Untold number of children and adults are entering untimely graves on account of preventable communicable diseases. The primary health care system in rural areas must be strengthened vastly. Our preventive health capabilities must be improved by revitalising village health workers system.

After every election, the people expectantly hope for a change in the quality of administration and improvement in the services. They want the administration to respond to their urges with humiliy, integrity and alacrity. They want their children to have access to decent schooling which helps liberate their innate potential enabling them to grow into worthy citizens. They long for primary health care services that will minimise their suffering, prevent disease and reduce pain. The administration's failure to match these expectations leads to frustration and anger, and will eventually endanger our democratic process.

Every year, hundreds of crores of rupees are spent by the State in providing these services. However, for a variety of reasons, the reach of these services is limited and the people do not get good value for the tax payers' money. My Government believes that the primary cause for this failure is our inability to build a delivery system that is at once accountable to the people and self-correcting. What is needed is not merely more investment. Even more important is making the present levels of investment productive and useful. The quality and coverage of Government services can be improved significantly through essentially non-cash inputs by redefining its role and improving institutions.

Today, the parents in the community, who have a vital stake in the quality of school education, have little say in running the local school. In a centralised structure, all administrative decisions are reduced to transfer of teachers, payment of salaries and granting increments. The wellbeing of the child or the stakes of the local community are totally ignored. Similarly, in running a Primary Health Centre, the local community has little say. My Government believes that by institutionalising a system of accountability, the quality of services can be improved vastly without any substantial financial inputs. We have to trust the local community, and organise the stakeholders to run their institutions on a day-to-day basis. Once people have a decisive voice, they will surely innovate and bring about corrections when needed. My Government is determined to redesign state institutions and delivery of services and make them open, accountable and self-correcting.

The State has lost precious time in tapping the vast irrigation potential available in our river systems over which we have a legal right for exploitation for the benefit of our people. My Government is keen that before the turn of the century, the surplus waters are productively utilised. We are conscious that mobilisation of resources for a programme of this magnitude is not easy. We have to devise novel methods of raising extra-budgetary resources to complete these projects to improve the economy of the State and the living standards of our rural people. It shall be my Government's endeavour to explore all avenues of achieving this daunting but vital task.

Sustainable agricultural development, including soil conservation, farm forestry, exploitation of minor irrigation potential and improved farm practices are all critical for liberating millions of rural poor from the clutches of poverty and drudgery. My Government is deeply committed to improve the agricultural productivity, adding value to the produce through promotion of post harvest technology and facilities including marketing, and generating productive employment in villages. As part of our package to boost agricultural production, my Government will provide assured supply of power to the farm sector at a subsidised cost of only Rs. 50 per Horse Power capacity.

The key infrastructural sectors of Electricity, Road Transportation, and Water Navigation will be matters of high priority in my Government. In all these sectors private participation will be encouraged so that maximum development is possible in the shortest possible period.

Our democracy will be real and full only when people participate in their governance at the grass-roots level. Self-governance can be realised only in a system in which there is a clear nexus between a citizen's vote and his welfare. Governance, to be effective, must be self-correcting and accountable. Leadership, which is a vital ingredient of democratic governance, can only be created, nurtured and developed in small communities through decentralised democratic institutions. My Government is therefore, unequivocally committed to local self-governance and empowerment of people.

My Government has already initiated action to conduct elections to Panchayats at village, Mandal and District levels and to Municipalities and Municipal Corporations. My Government successfully implemented reservations to various disadvantaged sections in local body polls in 1987 for the first time. This policy of affirmative political action is given further impetus now. We intend to empower these institutions and make them into effective instruments of self-Government. My Government has also initiated action to conduct elections to cooperatives. We wish to dispense with the nomination culture,

and convert them into vibrant, self-reliant, free institutions. We intend to liberate these people's institutions from the clutches of centralised control and create an enabling environment in which they will flourish as schools for democracy and self-governance and instruments of economic prosperity and human development.

Peace and harmony, and public order and rule of law are essential pre-conditions for good governance. Prosperity and happiness can only be built on the secure foundations of a peaceful, orderly society. We are a nation of diverse cultures and identities co-existing peacefully for centuries and millenni. These identities are bonded in common history and shared hopes and aspirations. Sadly, in recent years communal and group identities are finding exclusive, and sometimes violent, expression in many pockets of the country. My Government has a glorious record of maintaining communal harmony over the 7 years period between 1983 and 1989. Rule of law, equality before law and equal treatment of all groups have been the corner stones of our policy. We will continue to build on our past record and ensure communal harmony and equality of all citizens.

Factional violence in parts of the State, particularly Rayalaseema, has been a problem plaguing us for decades. In recent years, it acquired dangerous dimensions. The complex interplay of several factors including caste, faction, crime, political patronage and concentration of economic power through means fair or foul, often abusing State power, played havoc with this region. My Government is determined to put an end to this reign of terror. We have already initiated steps to bring peace, order and rule of law to the Rayalaseema districts. We will not tolerate politicisation of crime and criminalisation of politics. Administration will take the sternest possible action against violence and crime. This factious violence and acquisition of political power through force will have to be ruthlessly checked. Otherwise there is every danger that it will engulf the rest of the State. My Government has tne mandate and the political will to accomplish this difficult task of bringing peace, order and stability of this strife-torn region.

Resolution of the problem of Left Wing extremism prevailing in certain pockets of the State is a matter of high priority for my Government. My Government wishes to resolve this issue through a four-pronged strategy. Ownership of land, which has been the root cause of conflict in many areas, will be fairly, firmly and expeditiously dealt with under the various laws of the lnd. The extremists who renounce violence and rejoin the mainstream of society will be treated with sympathy and understanding and provided all means of support and rehabilitation enabling them to live with dignity, free from fear and oppression. My Government will do everything to protect the inalienable human rights, and ensure humane treatment of

prisoners and undertrials. While eenforcing the rule of law regardless of privileges of birth or position, all citizens will be treated fairly and equitably within the framework of our Constitution and laws. My Government is confident that this fair and humane policy will yield dividends and all of us, irrespective of political affiliation or ideoligical persuasion, will strive together for building a peaceful, just and harmonious society.

The programmes launched by my Government to redeem its pledges to the people cost money. Regrettably the State's finances are in a perilous state. The present Government has inherited a heavy burden of negative balances in our exchequer. There is, however, no need for despair. With the people's support and the determination and dedication of the Hon'ble Members, we can and we will lead the state forward and bring economic prosperity and well-being of all our citizens, especially the poor and the underprivileged.

With your involvement and the cooperation of the people, the Government will endeavour to mobilise vast resources to implement its policies and fulfil its commitments to the poor. However, these resources will be mobilised in a painless manner without imposing any additional burden on the poor. The principal policy is to plug all loopholes and streamline tax collection so that revenues are mobilised without any additional burden. We will consult with representatives of trade and industry as well as consumer groups. Our tax policy will be simple, uncompilicated and straightforward without any schope for corruption, loopholes, leakages and harassment. My Government will not tolerate corruption of any kind, any where and by any one. Stringent action will be taken to prevent corruption and to punish those guilty of corruption.

My Government is deeply conscious of the plurality of Indian siociety and the place of Andhra Pradesh in our larger Union. We will stand second to none in protecting our rights as people of Andhra Pradesh. But while doing so, it shall be our ceaseless endeavour to uphold the unity and integrity of our great union. We are Indians first and foremost. 5,000 years of long and unbroken history and civilisation welded us into a unified nation and culture. We will do everything to strengthen the bonds of unity, even as we strive to preserve our unique identity.

Mahatma Gandhi, the greatest Indian of modern history and one of the great heroes of all mankind, gave us the philosophy of pragmatic humanism and built a nation out of many disparate individuals and groups. My Government humbly dedicates itself to his ideals which inspired a whole generation of Indians and have timeless relevance for all Mankind.

My Government appeals to all sections of people irrespective of their social origins, political proclivities, economic

status and ideological persuasions to join hands in building a peaceful, prosperous, humane India in which freedom and human dignity will flourish.

Hon'ble Members,

During this Session, you will be considering urgent business of my Government including several proposals for legislation which may be brought before you in furtherance of the policies and objectives I outlined. You have a sacred and challenging task ahead of you. I wish you good-speed, a very happy new year full of significant achievements in the service of the people of Andhra Pradesh.

JAI HIND

పేజీ.నెం.


3. ఉప సభాపతి ఎన్నిక. .. 92

4. సభా సమక్షములో ఉంచిన పత్రములు. .. 107

5. ప్రభుత్వ బిల్లులు: .. 109

1. 1995 ఆంధ్రప్రదేశ్ సహకార స్పిన్నింగు మిల్లుల (క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు.

– (ప్రతిపాదించబడినది)

2. 1995 ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ బిల్లు

– (ప్రతిపాదించబడినది)

3. 1995 ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) బిల్లు

– (ప్రతిపాదించబడినది)

4. 1995 ఆంధ్రప్రదేశ్ కళాశాల సర్వీసు కమీషను (సవరణ) బిల్లు

– (ప్రతిపాదించబడినది)

6. సభా సమక్షంలో పెట్టిన పత్రము: గవర్నరు ప్రసంగ పాఠము. అనుబంధము–I

7. ప్రకటన:

గవర్నరు ప్రసంగమునకు ధన్యవాదములు తెలుపు తీర్మానమునకు సవరణలు. యిచ్చుటకు నిర్దేశించిన సమయము.

8. సభా కార్యక్రమము. 111

9. గవర్నరు ప్రసంగమునకు ధన్యవాదములు తెలిపే ప్రతిపాదనపై చర్చ. 117

– (మొదటిరోజు)

పేజీ.నెం.

ప్రకటన: .. 169

శాసనసభలో మజ్లిస్ ఇత్తేహాద్-ఉల్-ముస్లిమీన్
పార్టీనేత నియామకం గురించి.

పేజీ నెం.

ప్రకటన: 169

శాసనసభలో మజ్లిస్ ఇత్తెహాద్-ఉల్-ముస్లిమీన్
పార్టీనేత నియామకం గురించి.